


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

మంగళవారం 27 జనవరి 2026

పేజీలు - 08


## పోలీసు పెరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా
# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్:** కడప నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్, జాతీయ పతాకావిష్కరణ చేసి జెండా వందనం గావించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు కుటుంబ సభ్యులకు జిల్లా ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 1950 జనవరి 26వ తేదీ నుండి రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుండి ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకుంటున్నమన్నారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య, వంటి ఎందరో దేశభక్తుల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలు ఘనంగా చేసుకుంటున్నామని తెలిపారు. రాజ్యాంగ విలువలను, ఆశయాలను, భావాలను, పౌరులు అందరూ అనుసరిస్తూ, ప్రజాసేవకు దేశ, రాష్ట్ర, జిల్లా, ప్రగతికి మన వంతు బాధ్యతగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన మన దేశానికి ప్రపంచంలోనే అత్యున్నత రాజ్యాంగం లెక్కించబడిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అనుసరించాలని తెలిపారు. కడప జిల్లాకు ఘనమైన, చారిత్రకమైన, సాంస్కృతమైన పేరుదగ్గ జిల్లా అని ఇక్కడ కులమతాలకు అతీతంగా రాగద్వేషాలకు ప్రజలందరూ దూరంగా ఉంటూ ముందుకెళ్లడం శుభపరిణామం అన్నారు. దేశ స్వాతంత్ర సాధనలో జిల్లాకు చెందిన ఎందరో మహానుభావులు తమ వంతు కృషిచేసి భరతమాత రుణాన్ని తీర్చుకున్నారని అన్నారు.వారి త్యాగాలను గుర్తించి ఈ గణతంత్ర దినోత్సవం నాడు వారిని స్మరిస్తూ వారి కుటుంబ సభ్యులను సన్మానించుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునరు విభజన ..మిగతా 2పేజీలో

## ప్రజలందరికీ
# భోగాంజనేయ స్వామి ఆశీస్సులు

- అట్టహాసంగా భోగాంజనేయ ఆలయం నందు బండలాగు పోటీలు
- ప్రారంభించిన టిడిపి ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు
- ఘన స్వాగతం పలికిన నిర్వాహకులు




నందలూరు, మేజర్‌న్యూస్: నందలూరు మండలంలోని కొంపనీపురం శ్రీ భోగాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం బండలాగుడు పోటీలను రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు ప్రారంభించారు. సోమవారం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమం కు రాజంపేట నియోజక వర్గ తెలుగు దేశం పార్టీ ఇంఛార్జి చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఇందులో వివిధ జిల్లాల నుండి 11 జట్ల వృషభాలు వచ్చాయి.ముందుగా గ్రామానికి విచ్చేసిన చమర్తినీ నిర్వాహకులు,టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికి మేళా తాళాలతో ఊరేగింపుగా స్వామి వారి దర్శనానికి తీసుకెళ్లారు.అటు తర్వాత బండలాగుడు పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా జగన్ మోహన్ రాజు



మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన ఈ భోగా ఆంజనేయ స్వామి ఆలయ చరిత్ర కలిగినది అని, కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా ప్రతీతి ఉంది అన్నారు. ప్రతి సంవత్సరంలో రథసప్తమి రోజు నుండి మూడు రోజులపాటు అత్యంత ఘనంగా బ్రహ్మోత్సవాలు నిర్వహించడం అనవాయితీగా వస్తుందనీ, ఈ ఉత్సవాల ..మిగతా 2పేజీలో

## రోడ్డు ప్రమాదంలో ఏడేళ్ల
# చిన్నారి మృతి



గాలివీడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఎగువగొట్టివీడు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన శైలజ (7) అనే చిన్నారి మృతి చెందింది.గ్రామస్తుల కథనం మేరకు గాలివీడులో మెడికల్ దుకాణం నిర్వహిస్తున్న సంజోథ్ అలీఖాన్ సోమవారం ఉదయం తన కుటుంబ సభ్యులతో కలిసి రాయచోటికి కారులో బయలుదేరి వెళ్లారు. ..మిగతా 2పేజీలో

## ప్రియురాయులను చంపి ఆత్మహత్య
# చేసుకున్న ప్రియుడు



వార్త 6వ పేజీలో

పెద్దతిప్పసముద్రం మేజర్‌న్యూస్:

## జాతీయ జెండాకు
# అవమానం

### చిరిగిన జెండాను ఎగరవేసిన అధికారులు




**పులివెందుల, మేజర్‌న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయంలోనూ జాతీయ జెండాను ఎగరవేశారు. సోమవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా పులివెందుల పట్టణంలోని మినీ సెక్రటేరియట్ భవనాల ముందు జాతీయ జెండాను అధికా రులు ఎగరవేశారు. ఏడాదికి ఒకసారి వచ్చే గణతంత్ర వేడుకల్లో కూడా అధికారులు..మిగతా 2పేజీలో

# చెన్నూరులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చెన్నూరు, మేజర్‌న్యూస్ :** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని చెన్నూరు మండలంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సరస్వతి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తులు,నిస్వార్థ స్వాతంత్ర సమరయోధుల కృషి, పట్టుదల,సమైక్యత ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని తెలిపారు.అనంతరం 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి రావడంతో స్వాతంత్ర్య భారతదేశం సర్వసత్తాక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిందన్నారు.ఆ ఘట్టానికి గుర్తుగా ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. అలాగే ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ కిరణ్ మోహన్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. చెన్నూరు పోలీస్ స్టేషన్‌లో సీఐ కృష్ణా రెడ్డి సిబ్బందితో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు.మండలంలోని పంచాయతీ కార్యాలయాలు, సచివాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు,అలాగే పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చెన్నూరు పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కళ్యాణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో కార్యాలయ సిబ్బంది,ఎంపిటిసిలు జాతీయ పతాకానికి వందనం చేశారు.ఈ వేడుకల్లో డిప్యూటీ తహసీల్దార్ వెంకట రమణ,మండల సర్వేయర్ ఖాజా హుస్సేన్,అర్ఐ నాగసుబ్బారెడ్డి, ఎంపీపీ సురేష్ బాబు, ఎంఈఓలు గంగిరెడ్డి, సునీత,టీడీపీ కన్వీనర్ విజయ భాస్కర్ రెడ్డి,ఏఎస్ఐ శంకర్ నాయక్, ఏఈలు, విఆర్‌ఓలు, పోలీస్ సిబ్బంది,విఆర్‌ఏలు, పంచాయతీ కార్యదర్శులు,వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జండా వందనం చేస్తున్న చెర్లోపల్లి సర్పంచ్ ఎస్.పి.జి.ఆర్.



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పెండ్లిమర్రి మండలం, చెర్లోపల్లె పంచాయతీ, పగడాలపల్లి ఎలిమెంటరీ స్కూల్లో విద్యార్థులు ఉపాధ్యాయుల మధ్య జెండా వందనం చేసి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎస్పీ గంగిరెడ్డి మాట్లాడు తూ, బ్రిటిష్ వారి దాస్య శృంఖలాల నుండి పూర్తి సర్వసత్తాక గణతంత్ర దినోత్సవంగా ఏర్పడిన ఈరోజు మనకందరికీ సంతోషదాయకమైన, గర్వకారణమైన విషయం అని మన ఈ సంతోషానికి స్వేచ్ఛకు ఎందరో మహా నాయకులు త్యాగాలకు పాల్పడితేనే మనం ఈ స్వేచ్ఛ వాయువుని పీల్చుకుంటు న్నామని, ఇలాంటి త్యాగధనులను స్మరించుకోవడం మన కర్తవ్యం అని విద్యా ర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఏడేళ్ల చిన్నారి మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో ఎగువగొట్టివీడు వద్దకు రాగానే ప్రధాన రహదారిపై రోడ్డు దాటుతున్న శైలజను కారు ఢీకొనడంతో చిన్నారి తీవ్ర రక్తస్రావంతో కుప్పకూలిపోయింది.వెంటనే చిన్నారి తండ్రి తమటమ్ రామకృష్ణ రెడ్డి తన సొంత వాహనంలో శైలజను రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే చిన్నారి మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతురాలు తండ్రి రామకృష్ణ రెడ్డి దంపతులకు ఐదుగురు సంతానం కాగా,శైలజ మూడవ కుమార్తె. ముక్కుపచ్చలారని చిన్నారి రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి..

# ఎస్పీ క్యాంపు కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)



**కడప క్రైమ్, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ జాతీయ పతాక ఆవిష్కరణ చేసి, జెండా వందనం గావించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ మన రాజ్యాంగం చూపించిన మార్గంలో నడుచుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరం మన వంతు బాధ్యత నిర్వర్తించాలన్నారు. దేశం గొప్పగా ఉండాలంటే ముందుగా పౌరులు బాధ్యతగా ఉండాలని దేశాన్ని ప్రేమించడం మాటల్లో కాదు, మన పనుల్లో మన నడవడికల్లో కనపించాలన్నారు. అనంతరం పోలీసు సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్. సుధాకర్, ఎస్బి ఇన్స్పెక్టర్‌లు యు.సదాశివయ్య,, ఈదురు బాషా, ఎస్.ఐలు, క్యాంప్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# జాతీయ జెండాకు అవమానం

(మొదటి పేజీ తరువాయి)

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ జెండాను ఎగరవేయడం జరిగింది. సాధారణంగా సంవత్సరానికి ఒకసారి జాతీయ జెండాను కొత్తది తీసుకొని ఎగరవేయడం ఆనవాయితీ లేకపోతే పాత జాతీయ జెండాను శుభ్రం చేసి ఎగరవేయడం లాంటివి చేస్తారు. కానీ పులివెందుల పట్టణంలోని మినీ సెక్రటేరియట్ భవనాల ముందు సంబంధిత అధికారులు చిరిగిపోయిన జెండాను ఎగరవేశారు. జాతీయ జెండా కూడా మొత్తం మాసిపోయి ఉన్నట్లు ఉంది దీన్ని బట్టి చూస్తే అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థమవుతుంది. జాతీయ జెండాకే గౌరవం ఇవ్వని అధికారులు వారి విధులు ఎంత అగౌరవంగా నిర్వహిస్తారో అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ప్రజలందరికీ బోగాంజనేయ స్వామి ఆశీస్సులు

(మొదటి పేజీ తరువాయి)



నందు మండల ప్రజలే కాకుండా పలు జిల్లాల నుంచి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారన్నారు. మూడు రోజులు జరిగే ఈ ఉత్సవాల నందు మండలంలో ఒక పండుగ వాతావరణం తలపిస్తుందనీ,కులమతాలకు అతీతంగా, పార్టీ భేదాలు లేకుండా అందరూ కలిసికట్టుగా నిర్వహించుకునే ఈ వేడుకలను ఎంతో అట్టహాసంగా నిర్వహిస్తున్న నిర్వహణదారులకు అభినందనలు తెలియజేస్తున్నామని ఆయన తెలియజేశారు. భారీ బందోబస్తు నడుమ వృషబాల బండలాగుడు పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. అలాగే గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీనాయకులు, ఆలయకమిటీసభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



# పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)






తర్వాత 40 మండలాలతో రాష్ట్రంలోనే అతి పెద్ద జిల్లాగా అవతరించిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా జిల్లా సమగ్ర అభివృద్ధికి జిల్లా యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కడప జిల్లాలో ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను 100 శాతం అమలు చేసి ప్రజలకు సమర్థవంతంగా అందించేందుకు అహర్నిశలు చిత్తశుద్ధితో కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ శ్రీధర్ తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కడప జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ఈగల్ బృందం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

మైదుకూరు, ప్రొద్దుటూరు, ప్రధాన కూడలలో, రద్దీ ప్రాంతాలలో నేర నియంత్రణకు నిఘా వ్యవస్థను పటిష్టం చేస్తూ కమాండ్ కంట్రోల్ రూమ్ లో ఆధునికరించి ప్రజలకు సేవలు అందిస్తున్నామని ఎస్పి అన్నారు. అనంతరం శాఖల వారిగా శకటాలను తిలకించి వాటికి బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రజలు, అన్ని శాఖల అధికారులు, స్వాతంత్ర సమరయోధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## కలకడ మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



కలకడ మేజర్ న్యూస్ : నేడు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలకడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాను ప్రసాద్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా అధికారులు, సిబ్బందితో కలసి ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరించి జండా వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను స్మరిస్తూ నవభారత నిర్మాణంలో భాగ స్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తించబడి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన చారిత్రాత్మక శుభవేళ, ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణి, ఏపీవో సుజాత, కలకడ ఎంపీటీసీ ముబారక్,మండల పరిషత్ సిబ్బంది భాష,సాయి, గణేష్,అలాగే ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వేడుకగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



రాజంపేట మేజర్ న్యూస్: రాజంపేట మండలం పి.యం.శ్రీ ఎస్.జె.ఎస్.ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.భారతి ఆధ్వర్యంలో సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వేడుకగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు.దేశ నాయకుల చిత్ర పటాలకు నివాళులు అర్పించారు.ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులకు మెమెంటోలతో పాటు పారిశు ధ్య కార్మికులకు,క్లాస్ లీడర్ల మెడల్స్, వివిధ రకాల పోటీల్లో గెలుపొందిన బాల బాలికలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా బాల బాలికలలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మొలక ఓబులేసు,పుత్త జనార్ధన్, రాజయ్య, పారా శ్రీరాములు, ఎస్వీ.రామరాజు,శివ ప్రసాద్ గౌడ్,ఎస్.ప్రభాకర్ రావు,విజయ భాస్కర్, అనిల్,సువర్ణ సుందరి,అమరావతి,మధుర వాణి,ప్రణవి,దార్ల శ్రీనివాసులు ఆచారి, ప్రశాంత్,సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు




బి.కొత్తకోట,మేజర్ న్యూస్: పట్టణంలోని నారాయణ పాఠశాలలో భారత దేశ 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణ విద్యాసంస్థల డిజిఎం శ్రీ కొండలరావు హాజరై జాతీయ పతాకన్నా ఆవిష్కరించారు. గౌరవ అతిథిగా ఏజీఎం శ్రీ ఫణి కుమార్ ఈ సందర్భంగా పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ దేశభక్తిని, దేశ సమగ్రతను, భారత రాజ్యాంగం విలువలో దేశభక్తి క్రమశిక్షణను విద్యార్థులు తమ జీవితాల్లో పాటించాలని సూచించారు విద్యార్థుల ప్రదర్శించిన దేశభక్తి గీతాలు,సాంస్కృతి కార్యక్రమాలు అందరి ఆకట్టుకొన్నాయి. పాఠశాల ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు త్యాగాలను గుర్తిస్తూ దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర కీలకమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోధన బోధ నేతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## భారతదేశ పాలనకు పురుడు పోసిన గణతంత్ర దినం



నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ : భారతదేశ పాలనకు పురుడుపోసిన రోజు గణతంత్ర దినోత్సవమని టిడిపి సీనియర్ నాయకులు ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు.సోమవారం నిమ్మనపల్లి మండలం,రాచవేటివారిపల్లె ప్రాథమిక పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ భారతదేశానికి ఆగష్ట్ 15,1947 స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.అనంతరం దాదాపు 3 సంవత్సరాలపాటు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలో సుదీర్ఘమైన రాజ్యాంగాన్ని రూపొందించిన అనంతరం 1950 జనవరి 26 సంపూర్ణత లభించి సర్వసత్తాక,సార్వభౌమ, గణ తంత్ర దేశంగా ఆవిర్భవించిందన్నారు. అప్పటినుండి ప్రతి ఏడాది జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామన్నారు.భారత రాజ్యాంగం సర్వోన్నతమైందన్నారు. ఇందులో కార్యనిర్వహణ శాఖ,శాసనశాఖ, న్యాయశాఖలకు కొన్నిఅధికారాలను ఇవ్వడం జరిగిందన్నారు.రాజ్యాంగం మనకు ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వర్తించి దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.అదేవిధంగా స్వాతంత్ర సమరయోధుల ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు.ఇందులో భాగంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో విశ్రాంత ఆర్మీ ఉద్యోగి విజయ శేఖర్ రెడ్డిని ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధు,నరసింహారెడ్డి,రవి,ఉదయ్ కుమార్,చక్రపాణి రెడ్డి,మనోహర్ రెడ్డి,విజయ శేఖర్ రెడ్డి,మల్లికార్జున,సెక్రటరీ రజిత,విఆర్ఓ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవం మరియు ఎథ్నిక్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాలను కళాశాల హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ (హెచ్ అండ్ ఎస్) విభాగం గణతంత్ర దినోత్సవాన్ని,ఈసీఈ విభాగం ఎథ్నిక్ డేను సమన్వయంతో నిర్వహించాయి.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి,ప్రిన్సిపాల్ పి.రాయుడు జాతీయ ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ప్రోత్సహించారు.భారత రాజ్యాంగ విలువలు,సంప్రదాయాల పరిరక్షణ,సాంస్కృతిక వైవిధ్య ప్రాధాన్యతపై వారు తమ సందేశాలను అందించారు.ఎథ్నిక్ డే వేడుకల్లో భాగంగా కర్రబిల్ల,హాప్ గేమ్,స్కిప్పింగ్,గాలిపటాలు ఎగురవేయడం వంటి సంప్రదాయ ఆటలతోపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఎంతో ఉత్సాహపరిచాయి.ఈ కార్యక్రమాలు భారతీయ సాంప్రదాయాల గొప్పతనాన్ని ప్రతిబింబించాయి.ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి అండ్ కరస్పాండెంట్ ఆర్.రామ్మోహన్ రెడ్డి,కళాశాల అధ్యక్షుడు ఎం.నాగమల్లా రెడ్డి వివిధ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ వేడుకల్లో హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి టి.అమరనాథ రెడ్డి,ఈసీఈ విభాగాధిపతి వరప్రసాద్,కళాశాల డీన్లు,వివిధ విభాగాల హెచ్?ఓడీలు,అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అట్టహాసంగా గండికోట సాంస్కృతిక మహోత్సవం




మదనపల్లె,మేజర్ న్యూస్ : కడప సి.పి.బ్రౌన్ శాస్త్రి సమావేశ మందిరం వేదికగా ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక సృజనాత్మక సమితి సౌజన్యంతో గండికోట శతాధిక కవి సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.కోడూరు సుమనశ్రీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జయరాం రెడ్డి,వైస్ ఛాన్సులర్,డాక్టర్ గోపీనాథ్,రంగాచార్యులు హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా రచయితల సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ నైనారి మునిగోపాలకృష్ణ శతాధిక కవిసమ్మేళనానికి హాజరయ్యారు.ఈ కవి సమ్మేళనంలో డాక్టరు మునిగోపాలకృష్ణ గండికోట విశిష్టత,గండికోట గొప్పగాథ,విజయనగర వీరుల వాసం అనే కవితను వినిపించారు.ఇంతటి మహోన్నత కార్యక్రమంలో పాల్గొనడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాని హర్షం వ్యక్తం చేశారు.ఇందులో భాగంగా డాక్టర్ ఎన్.మునిగోపాల కృష్ణను ప్రశంసా పత్రము,జ్ఞాపిక,శాలువాతో వైస్ ఛాన్సెలర్ జయరాం రెడ్డి,డాక్టర్ గోపినాథ్ ఘనంగా సన్మానించారు.ఈ కవితలను గండికోట సాంస్కృతిక మహోత్సవం పుస్తకంలో ప్రచురిస్తామని చెప్పారు.మంచి జ్ఞాపకాలలో సి.సి బ్రౌన్ శాస్త్రి సమావేశ మందిరం నుండి మదనపల్లెకు చేరుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

## విశ్వ మేధా పాఠశాలలో వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



సుండుపల్లె మేజర్ న్యూస్ : సుందుపల్లి మండల కేంద్రంలోని విశ్వ మేధా యు.పీ. స్కూల్?లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శివ విద్యార్థులను ఉద్దేశించి దేశభక్తి భావనలను ప్రేరేపించేలా ప్రసంగించారు. అనంతరం నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. తదనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి ఉత్సాహంగా పాల్గొని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

## పిటీయంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు



పెద్ద తిప్ప సముద్రం మేజర్ న్యూస్ : మండల కేంద్రం పీటీయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.పిటియం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో కలిసి జండా ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా గ్రామ సచివాలయం. ఎమ్మార్వో కార్యాలయం. ఎంపీడీవో కార్యాలయం. పోలీస్ స్టేషన్ తోపాటు వివిధ పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమారి మాట్లాడుతూ విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్:** ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముందుగా జాతీయ జెండా ఆవిష్కరణ చేసి, దేశభక్తి గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ కే. అంకయ్య కుమార్ మాట్లాడుతూ, అనేక మంది మహానుభావుల త్యాగఫలితంగా మనకు స్వాతంత్రం సిద్ధించిందని, వారి స్ఫూర్తితో భారత రాజ్యాంగాన్ని రూపొందించి 1950 జనవరి 26న గణతంత్ర దేశంగా అవతరించామని తెలిపారు. దేశంలో విభిన్న జాతులు, వర్గాలు, మతాలు ఉన్నప్పటికీ అందరిని ఏకం చేసే పండగ గణతంత్ర దినోత్సవమని ఆయన పేర్కొన్నారు. రైతులకు విస్తరణ సేవలను సకాలంలో చేరవేసి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అంకితభావంతో పనిచేసి కృషి విజ్ఞాన కేంద్రానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ ఎన్. కృష్ణప్రియ మాట్లాడుతూ, ఆనాటి మహనీయుల నిస్వార్థ త్యాగాల వల్లనే మనకు స్వాతంత్రం లభించిందని, మన కర్తవ్యాలను నిజాయితీగా నిర్వర్తించడమే దేశానికి మనం ఇచ్చే గొప్ప బహుమతి అని అన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. కృష్ణప్రియ సొంత జన్మదినాన్ని పురస్కరించుకుని సిబ్బందికి నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ ప్రశాంతి, డాక్టర్ పి. మహేష్ బాబు, డాక్టర్ కే. సాయి మహేశ్వరి, డాక్టర్ ఎస్. మానస, డాక్టర్ ఐ. సురేష్ కుమార్ రెడ్డితో పాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వెల్లటూరు సచివాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** మండలంలోని వెల్లటూరు గ్రామ సచివాలయంలో 77వ భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని సర్పంచ్ నాగార్జున రెడ్డి పంచాయతీ సెక్రెటరీ నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేయడం జరిగింది అలాగే మనకు స్వతంత్ర స్వేచ్ఛవాయువుల్ని ప్రసాదించిన నాయకులకు పుష్పాంజలి ఘటించడం విశేషం... ఈ కార్యక్రమంలో వెల్లటూరు మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, నాయకులు పోతు సాంబశివారెడ్డి, గురివిరెడ్డి సుబ్బరాయుడు, పరమేశు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు..

## పులివెందుల జేఎన్టీయూ కళాశాలలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు




**పులివెందుల, మేజర్‌న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.విష్ణువర్ధన్ మరియు వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. శేష మహేశ్వరమ్మ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** పట్టణంలో ఉన్న గాంధీ మహాత్ముడు, పొట్టి శ్రీరాములు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు 77వ గణతంత్ర దినోత్సవము వేడుకల సందర్భంగా జమ్మలమడుగు రోటరీ క్లబ్ తరఫున రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి మరియు సెక్రెటరీ ఈ సంజీవ రాయుడు మరియు రోటరీ పెద్దలు, సభ్యులు డాక్టర్ యమ్.యల్. నారాయణరెడ్డి, జోనల్ సెక్రటరీ కుండా భాస్కర్, పార్థసారథి కలసి విగ్రహాలకు పూల మాలలు వేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ యావత్తు భారతదేశం మొత్తం కుల మతాలకు అతీతంగా,ప్రాంతాలకు అతీతంగా, అందరూ కలసి సమైక్యంగా జరుపుకునే జాతీయ జెండా పండుగ అన్నారు.భారత దేశంలో ఉన్న ప్రతి పౌరుడు మత సామరస్యాలకు అతీతంగా , సంతోషంగా జరుపుకునే పండుగ అన్నారు. స్వాతంత్ర సమరయోధుల సేవలను స్మరించుకొని వారే ఆశయాలకు అనుగుణంగా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి




**మైదుకూరు, మేజర్‌న్యూస్:** సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిదని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అన్నారు.మైదుకూరు నియోజవకవర్గాని కి చెందిన 57 బాధిత కుటుంబాలకు సీఎం సహాయక నిధి కింద 37,56,658 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రొద్దుటూరు క్యాంప్ ఆఫీస్ నందు ఎమ్మెల్యే అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎం రిలీఫ్? ఫండ్? నిధులు అందిస్తున్నారన్నారు.చెక్కులు అందుకున్న వారు మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు పట్టణం రాయల కూడలిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఎగురవేసి వందనం చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. ఎమ్మెల్యే మాట్లాడుతూ మైదుకూరు కూడలిలో జండా వందనం చేసి పండుగ లా జరుపుకోవడం సంతోషంగా ఉంది. మైదుకూరు కూడలిలో 101 అడుగుల జాతీయ పతాక జెండా ఎంతో ఆకర్షణగా ఉంది. స్వాతంత్రం ఆగస్టు 15న వచ్చినప్పటికీ జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున పూర్తి స్వాతంత్రం లభించింది.గణతంత్రం అంటే కేవలం ఒక రోజు జరుపుకునే పండుగ కాదు, ప్రతి భారతీయుడు రాజ్యాంగ విలువలను తన జీవితంలో పాటించాలనే సంకల్పం. స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సోదరభావం అనే మూల స్తంభాలపై నిలిచిన ఈ దేశాన్ని మన కర్తవ్యంతో, నిజాయితీతో, ఐక్యతతో మరింత బలంగా తీర్చిదిద్దుదాం. అదే మన గణతంత్రానికి ఇచ్చే నిజమైన గౌరవం అని తెలియజేశారు.

## పులివెందుల టీడీపీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

### మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన టీబీపీ హెచ్‌ఎల్‌సీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



పులివెందుల, మేజర్‌న్యూస్: దేశ రాజ్యాంగ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కాపాడాలని, బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందడమే నిజమైన గణతంత్రమని తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ బోర్డు చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పులివెందుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి కూటమి నాయకులు మాట్లాడుతూ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ విరాజిల్లడానికి మన రాజ్యాంగమే మూలస్తంభమని కొనియాడారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాజ్యాంగ బద్ధంగా, పారదర్శకమైన పాలనను అందిస్తోందని తెలిపారు. ఈ వేడుకల్లో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. జాతీయ గీతాలాపన అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ మిఠాయిలు పంపిణీ చేశారు.

## ప్రొద్దుటూరులో ఫారెస్ట్ డివిజన్ ఏర్పాటు చేయాలి

### భాధ్యత నాది మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**ప్రొద్దుటూరు టౌన్ మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరులోనే అటవీ శాఖ డివిజన్ ఏర్పాటుకు సహకారం అందించాలని ప్రొద్దుటూరు యూనియన్ నాయకులు, సభ్యులు సుమారు 20 మంది మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ ఎటువంటి పరిస్థితులు ఎదురైన ప్రొద్దుటూరు లో ఫారెస్ట్ డివిజన్ ఏర్పాటు చేస్తామని ఇది నా భాధ్యత అని తొందరలోనే ముఖ్యమంత్రి నీ కలుస్తామని హామీ ఇచ్చారు. వెంటనే డిప్యూటీ సీఎం కి, పిసిసిఎఫ్ కి లెటర్ రాసి రేపు వారికి అందచేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. సుమారు 30 నిముషాలు సమయం మా కొరకు కేటాయించి డివిజన్ ఏర్పాటుకు నాది అని చెప్పిన ఎమ్మెల్యేకి యూనియన్ తరపున మరియు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## వైసీపీ కార్యాలయంలో జెండా వందనం చేసిన పట్టణ అధ్యక్షుడు



మైదుకూరు, మేజర్‌న్యూస్: మైదుకూరు పట్టణం కడప రోడ్డులోని వైసీపీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా వందనం చేసిన వైసీపీ పట్టణ అధ్యక్షుడు లింగన్న. వైఎస్సార్ ఆశయ సాధనకు జగన్ కృషి చేస్తున్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం. ప్రతిపక్షంగా ప్రజల కోసం వైఎస్సార్సీపీ పోరాటం చేస్తుంది. పేద ప్రజల శ్రేయస్సు కోసం పని చేయాలన్నది పార్టీ అధినేతమాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి నిర్ణయం. ఆ మేరకు కేడర్ పని చేయాలని లింగన్న పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మూలె భరత్ కుమార్ రెడ్డి, కిరణ్మయి, నాయబ్ రసూల్, ఖాదర్, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
మంగళవారం
27 జనవరి 2026

# జాతీయ జెండా ను ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ బి.రమాదేవి



బి.కొత్తకోట, మేజర్ న్యూస్: 77వ భారత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఉదయం బి.కొత్తకోట మునిసిపల్ కమీషనర్ శ్రీమతి రమాదేవి పతాకావిష్కరణ చేసి, జాతీయ జెండాకు వందనం తదనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది మునిసిపల్ కార్మికులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు.

# ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు




రాజంపేట మేజర్ న్యూస్: నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో త్రివర్ణ ప్రతాకాన్ని సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో మాల్యాద్రి ఎగరవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం లభించినప్పటికీ బ్రిటిష్ చట్టాలను రూపుమాపి మన రాజ్యాంగం పూర్తిస్థాయిలో స్వేచ్ఛ 1950 జనవరి 26న ప్రారంభమైందని అప్పటినుండి ప్రతి ఏడాది జనవరి 26న రిపబ్లిక్ డే వేడుకలను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పంచాయతీ సిబ్బంది కార్మికులు వార్డు సభ్యులు వరలక్ష్మి. ప్రసాద్. గంధం గంగాధర్ శంకర నాగేంద్ర ఎముక దుర్గయ్య మారే శివకుమార్ కూటమి నాయకులు కానకుర్తి వెంకటయ్య బెస్తా సుబ్రమణ్యం తుమ్మాది శివకుమార్ మెహర్ ఖాన్ విశ్రాంత లోకో పైలట్ కమల్ భాష నీటి సంఘం మాజీ అధ్యక్షులు ముమ్మడి వేణుగోపాల్ రెడ్డి బిజెపి మురళి చామంతి పెంచలయ్య శివ నరసింహులు వల్లి శివ సుధీర్ రవి సుధాకర్ రెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్డీవో కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పీలేరు మేజర్ న్యూస్ : 77 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నూతన ఆర్డీవో కార్యాలయం కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ మన జాతులు వేరైనా, భాషలు వేరైనా,కులాలు వేరైనా మనమంతా ఒకటే భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభ దినంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతీ ఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని ఆయన తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివకుమార్, ఆర్ ఐ మురుగయ్య, వీఆర్వోలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ముందుకు సాగుదాం



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో ముందుకు సాగుదామని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి పిలుపునిచ్చారు.సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ చలపతి ముందుగా త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి జెండా వందనం స్వీకరించారు.అదేవిధంగా స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయులు త్యాగఫలితం కారణంగా భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని,వారి త్యాగాలను మనం ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. అతిపెద్ద రాజ్యాంగం రూపొందించిన తర్వాత 1950 జనవరి 26 నుండి భారతదేశంలో స్వీయపాలన ప్రారంభమైందన్నారు.దీంతో భారతదేశం సర్వసత్తాక, గణతంత్ర, సార్వభౌమాధికార దేశంగా ఆవిర్భవించిందన్నారు.భారత రాజ్యాంగం కేంద్రానికి, రాష్ట్ర ప్రభుత్వాలకి కొన్ని అధికారాలను ఇచ్చిందన్నారు.ముఖ్యంగా పంచాయతీల బలోపేతానికి పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.దేశ అభివృద్ధికి పంచాయతీలే పట్టుకొమ్మలని వెల్లడించారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి భారతదేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు నాగరాజ,గొంగడి కృష్ణమూర్తి,సచివాలయ సిబ్బంది,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవం



పెనగలూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు నియోజవర్గం పెనగలూరు మండల టిడిపి కార్యాలయం నందు పెనగులూరు మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు ఎంజర్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ జెండాకు సెల్యూట్ చేశారు ఈ కార్యక్రమంలో పెనగలూరు మండల టిడిపి అధ్యక్షుడు ఎంజర్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి ఆగష్ట్ 15,1947 సంవత్సరం స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.అనంతరం దాదాపు 3 సంవత్సరాలపాటు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలో సుదీర్ఘమైన రాజ్యాంగాన్ని రూపొందించిన అనంతరం 1950 జనవరి 26 సంపూర్ణత లభించి సర్వసత్తాక,సార్వభౌమ, గణ తంత్ర దేశంగా ఆవిర్భవించిందన్నారు.అప్పటినుండి ప్రతి ఏడాది జనవరి 26వ తేదీని గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటామన్నారు.భారత రాజ్యాంగం సర్వోన్నతమైందన్నారు..రాజ్యాంగం మనకు ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వర్తించి దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.అదేవిధంగా స్వాతంత్ర సమరయోధుల ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద కిష్టయ్య, పతకమూరి నరేష్ బాబు ,రాంప్రసాద్ నాయుడు, డాక్టర్ రామకృష్ణయ్య, బాలనాయుడు, రామకృష్ణ నాయుడు, పుచ్చకాయల సుబ్రహ్మణ్యం, సుబ్బా నరసయ్య, మద్దిరాల మల్లయ్య, ఈరి విజయభాస్కర్, మరియు టీడీపీ పార్టీ కార్యకర్తలు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు దేశ పౌరులు కృషి చేయాలి



పీలేరు మేజర్ న్యూస్: రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు దేశ పౌరులు కృషి చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జ=ఖూ సంస్థ అధ్యక్షురాలు కె. రాజమ్మ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్, జిల్లాల ఎస్సీ/ఎస్టీ విజిలెన్స్ ఉ మానిటరింగ్ కమిటి రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు, APGYSS ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు కిల్లా విజయ్ కుమార్, లు మాట్లాడుతూ 26 జనవరి 1950న అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, లౌకికత వంటి విలువలను దేశానికి అందించిందన్నారు. కానీ నేడు ఈ రాజ్యాంగ హక్కులపై తీవ్రమైన దాడులు జరుగుతున్నాయన్నారు కార్మిక, రైతు, దళిత, ఆదివాసీ, మహిళా వర్గాల హక్కులు కాలరాస్తూ, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా విధానాలు అమలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పాలకులు, ప్రజా రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ వర్గాలకు అప్పగిస్తూ, పేద ప్రజల జీవితాలను మరింత దుర్భరంగా మారుస్తున్నారన్నారు నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతు సంక్షోభం దేశాన్ని కుదిపేస్తున్నాయన్నారు. ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా, రాజ్యాంగ విలువలను రక్షించేందుకు, ప్రజాస్వామ్య హక్కుల కోసం, శ్రమజీవుల ఐక్యతను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రజాసంఘాలు పిలుపునిస్తోందన్నారు ప్రజలే నిజమైన పాలకులు అన్న సత్యాన్ని తిరిగి నిలబెట్టేందుకు సమిష్టి పోరాటాలు అవశ్యమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పల్లం వెంకట రమణ, గ్రామ పంచాయతీ కార్మికుల రాష్ట్ర అధ్యక్షులు ధనాసి వెంకటరామయ్య,జ=ఖూ ప్రధాన కార్యదర్శి కె. గట్టప్ప, మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి మల్లికార్జున,భారతీయ అంబేద్కర్ సేన మండల ప్రధాన కార్యదర్శి గుండ్లూరు రవీంద్ర, మాలమహానాడు మండల సహాయ కార్యదర్శి కొత్తూరు చిరంజీవి,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## - శ్రీ విద్యా వికాస్ విద్యార్థులకు ప్రముఖుల సూచనలు - అట్టహాసంగా కళాశాల వార్షికోత్సవ వేడుకలు



మదనపల్లె,మేజర్ న్యూస్ : విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతో చదివి అత్యుత్తమ మార్కులు సాధించాలని విద్యార్థులకు ప్రముఖులు సూచించారు.ఆదివారం శ్రీదేవి గార్డెన్స్ నందు శ్రీ విద్యా వికాస్ జూనియర్ కళాశాల వార్షికోత్సవ మరియు వీడ్కోలు సమావేశం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ ఇర్రి శివ శంకర్,ప్రముఖ మోటివేషన్ స్పెషలిస్ట్ రామ్మూర్తి,గుర్రంకొండ న్యూలిటిల్ ఫ్లవర్ హైస్కూల్ కరస్పాండెంట్ శీజ,విశ్వం ఇంజనీరింగ్ కళాశాల డీన్ శ్రీనివాసులు రెడ్డి,బాలాజీ క్లినిక్ వైద్యులు డాక్టర్ సతీష్,ప్రముఖ గాయిని కళ్యాణి,లాక్మీ అకాడమీ డైరెక్టర్ సౌజన్య,వెంకటేష్,పుంగనూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ,బ్రిలియంట్ హైస్కూల్ కరస్పాండెంట్ మొరంపల్లి సహదేవ రెడ్డి,బలకవారిపల్లె ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు,కొత్తవారిపల్లి నాగార్జున నాయుడు,రెడ్డెప్ప నాయుడు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ ఎంతో కీలకమని,ఇక్కడ క్రమశిక్షణ,సన్మార్గంతో మెలిగితే ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చున్నారు.అదేవిధంగా అధ్యాపకులు చెప్పే పాఠాలను చక్కగా అవగాహన చేసుకుని తల్లిదండ్రులు,అధ్యాపకుల సూచనలు పాటించి అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అనంతరం ప్రిన్సిపాల్ శివశంకర్ మాట్లాడుతూ తమ కళాశాలలో అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యాబోధన జరుగుతోందన్నారు.తొలి ఏడాదిలోనే తమ కళాశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం గర్వంగా ఉందన్నారు.విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక స్పృహ,దేశభక్తిని పెంపొందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామన్నారు.తల్లిదండ్రుల సహకారంతో భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.తమ ఆహ్వానం మేరకు వార్షికోత్సవ సమావేశానికి హాజరై జయప్రదం చేసిన అతిథులు,విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### వల్లూరు గ్రామ సచివాలయంలో - జాతీయ జెండా ఆవిష్కరణ సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులు రెడ్డి..



వల్లూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గ్రామ సచివాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి అధికారులతో పాటు గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు, ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సుబ్బరాయుడుతో కలిసి సర్పంచ్ తాడిగొట్ల శ్రీనివాసులు రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు కల్పించిందని, దేశ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు, గణతంత్ర దినోత్సవం దేశానికి గర్వకారణమని, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాల్సిన అవసరం ఉందని అన్నారు, గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో కీలకమని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, గుర్రంపాటి విశ్వనాథరెడ్డి, నారాయణరెడ్డి,యుగంధర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు..

## ఉద్యోగులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను అమలు చేయాలి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవాన్ని రాష్ట్ర ఉద్యోగుల సంఘం పట్టణ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇంజా సోమశేఖర రెడ్డి పతాకావిష్కరణ చేసి, రాష్ట్ర ఉద్యోగులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ఉద్యోగులకు కల్పించిన హక్కులను ప్రభుత్వం కాపాడుతూ, ఉద్యోగులపై జరుగుతున్న దాడులను, బెదిరింపులు చేసిన వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సాయికుమార్, జాయింట్ సెక్రటరీ టి.కిరణ్, కార్యవర్గ సభ్యులు పోలు నాగేంద్రా రెడ్డి, సిపియస్ రాష్ట్ర అదనపు కార్యదర్శి జనార్దన్ రెడ్డి, విఆర్ఓ సంఘం రాష్ట్ర కార్యదర్శి గురుమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి, రాజ్యాంగ విలువలతో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : సి.కె.దిన్నె మండల పరిధిలోని కందుల ఓబులరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో దేశభక్తి వాతావరణంలో అత్యంత ఉత్సాహంగా ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ ఎస్. లిఖితా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతానికి గౌరవం తెలిపారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా. సిద్ధేశ్వర రావు మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. భారత రాజ్యాంగం అందించిన విలువలు, పౌరుల హక్కులు మరియు బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతి పౌరుడు రాజ్యాంగ స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మధుసూదన్, మురళి, రమేష్, చంద్రకళ, ప్రసన్న, పీడి వెంకట కృష్ణ తదితరులు, బోధనా సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలు, జాతీయ భావజాలంతో ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# ప్రియురాలిని చంపి ఆత్మహత్య చేసుకున్న ప్రియుడు..

### కర్ణాటక బార్డర్ సరిహద్దుల్లో విషాద సంఘటన చోటు చేసుకుంది..

పెద్ద తిప్ప సముద్రం మేజర్ న్యూస్ : ఆంధ్రవాసులు కర్ణాటకలో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. తంబళ్లపల్లి నియోజకవర్గం పెద్ద తిప్ప సముద్రం కందుకూరు గ్రామపంచాయతీ నిలువు రాతి పల్లికి చెందిన బాబా జాన్ (42) అదే పంచాయతీ కందుకూరు గ్రామానికి చెందిన సల్మా అనే మహిళ ఇద్దరు వివాహతులే కర్ణాటక చేలురు గ్రామంలో ఉండి దాదాపు రెండేళ్లుగా అక్రమ సంబంధం ఉందని ఈ క్రమంలో అప్పుడప్పుడు బాబాజాన్ సల్మాను అప్పుడప్పుడు అనుమానంతో గొడవ చేసేవాడని స్థానికులు తెలిపారు.రోజురోజుకు సల్మా పై అనుమానం పెరగడంతో ఆదివారం సాయంత్రం కర్ణాటక చేలూరు గ్రామంలో గిరికి రెడ్డి పాల్య లో సల్మా వద్దకు బాబాజాన్ వెళ్లి ఆమెతో గొడవపడ్డాడు సల్మా అతనిపై ఆవేశంతో తిరగపడటంతో కత్తితో ఆమె గొంతు కోసి తీవ్రంగా గాయపరిచాడు ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. బాబాజాన్ ఆవేశంలో తన ప్రియురాలిని చంపాననే ఆవేశంలో అతను స్థానిక రంగుట్ల వీధిలో తన ఇంటిలో ఉరి వేసుకొని మరణించాడు విషయం తెలుసుకున్న డి.ఎస్.పి ప్రకాష్. సీఐ శ్రీనివాస్. ఎస్సై హరీష్ సంఘటన స్థలానికి చేరుకొని మృతి చెందిన సల్మా.బాబాజాన్ మృతి దేహాలను పోస్టుమార్టం నిమిత్తం బాగేపల్లికి తరలించి ఇరువర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.





# మాజీ సైనికుల ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ ఆధ్వర్యంలో అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలో సోమవారం జండా వందనం కార్యక్రమం ఘనంగా నిర్వహించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అదేవిధంగా గాంధీ రోడ్ లో గాంధీ విగ్రహానికి మరియు టీబీ రోడ్ లో సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు నేట్ల బాల వీరా రెడ్డి మాట్లాడుతూ సైనికులకు, మాజీ సైనికులకు, వీర వనితలకు, వారి కుటుంబ సభ్యులకు మరియు దేశ ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గణ తంత్రము గణం అంటే ప్రజలు తంత్రము అంటే పాలన ఇదే ప్రజాపాలన వారసత్వ అధికారాలు ఉండవన్నారు. భారత రాష్ట్రపతి తదితరులను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా నిర్ణయిత కాలానికి ప్రజలే ఎన్నుకుంటారన్నారు. జనవరి 26న మన దేశం గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటుందని, ఈ సందర్భంగా దేశ వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటారు ముఖ్యంగా అన్ని ప్రభుత్వ ప్రవేటు విద్యా సంస్థల్లోనూ కార్యాలయాల్లోను ప్రతి వీధిలోను గణతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహిస్తారన్నారు. మనందరికి తెలిసినట్లుగా భారత రాజ్యాంగం 26 జనవరి 1950 నుండి అమల్లోకి వచ్చిందని, అప్పటి నుంచి మన మందరం ఈరోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సీ నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు ఏ పీ పీరయ్య, కార్యదర్శి శంకర్ రెడ్డి, కోశాధికారి కే సాంబ శివారెడ్డి, జాయింట్ సెక్రటరీ జీ రమేశ్ బాబు, అడ్వయజర్ పీ నెల్సన్, వీ ఒ సీ యల్లయ్య మెంబర్స్ డి మొహన్, యు సుబ్బా రెడ్డి, డి దస్తగిరి, యెన్ హుసేన్ వల్లి, యస్ యస్ శివారెడ్డి, యెన్ రామ తులసయ్యా, పీ లక్ష్మీ రంగా, మాజీ సైనికులు, వీర నారీ మణులు పాల్గొన్నారు.

## ఏఈ రామలింగారెడ్డి,సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాలు



చెన్నూరు మేజర్ న్యూస్: విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన చెన్నూరు మండల విద్యుత్ శాఖ ఏఈ రామలింగారెడ్డికి 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్,జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాధ్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేశారు.అలాగే ఏఈ రామలింగారెడ్డితో పాటు చెన్నూరు మండలానికి చెందిన మరో 12 మంది విద్యుత్ శాఖ సిబ్బందికి కూడా వారి సేవలను గుర్తించి అవార్డులు ప్రదానం చేశారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా,అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన,విధి నిర్వహణలో అంకితభావంతో పని చేసినందుకుగాను ఈ పురస్కారాలు లభించాయి.ఈ సందర్భంగా ఏఈ రామలింగారెడ్డి మాట్లాడుతూ తమ సేవలకు ప్రభుత్వం,జిల్లా అధికారులు గుర్తింపు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.ఈ అవార్డులు తమపై మరింత బాధ్యతను పెంచి,భవిష్యత్తులో ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు ప్రోత్సాహంగా నిలుస్తాయన్నారు.తమకు సహకరించిన సిబ్బంది, అధికారులు మరియు చెన్నూరు మండల ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## మన దేశ గౌరవాన్ని మనం పెంచాలి --- బిజెపి పట్టణాధ్యక్షులు నరేంద్ర రావ్



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: మన దేశ గౌరవాన్ని మనం పెంచాలని బిజేపి పట్టణాధ్యక్షులు నరేంద్ర రావ్ పిలుపునిచ్చారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆయన స్థానిక వైఎంఆర్ కాలనీలోని పట్టణ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ ఎందరో వీరుల త్యాగాల ఫలితంగా ప్రస్తుతం మనం అనుభవిస్తున్న ఈ స్వాతంత్రం వారందరి త్యాగ ఫలితం కాబట్టి వారందరినీ మన మనసులో నిలుపుకొని వారు సాధించిన ఈ స్వరాజ్యాన్ని సంఘటితంగా మన దేశ అభివృద్ధి కోసం సమైక్యంగా కులాలకుతీతంగా మనం పోరాడి మన దేశ గౌరవాన్ని మనం పెంచాలని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కోశాధికారి సి వి జయలక్ష్మి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు ఎన్ కుమారి, ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీశ్రీ, జిల్లా కార్యదర్శి కంబగిరి విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు చిత్రాల నాగార్జున, భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోత్కూరు వెంకటరమణ, సుధాకర్ రెడ్డి, శివనాగిరెడ్డి, గంగాధర్ రెడ్డి, ఎస్ ఆర్ చిన్న నాగ మునిరెడ్డి జూటూరు పద్మనాభయ్య మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి, నిరంతర శ్రామికుడు ఎస్సీ కమిషన్ చైర్మన్ కె ఎస్ జవహర్

### - పాలకుంట శ్రీనివాసులు



పీలేరు మేజర్ న్యూస్ : రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ జిల్లాల ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.యస్. జవహర్ గారి పుట్టినరోజును పురస్కరించుకొని నేడు అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని శ్రీ లక్ష్మి వృద్ధాశ్రమం నందు ఆంధ్రప్రదేశ్ జిల్లాల ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు పాలకుంట శ్రీనివాసులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూలి కె.స జవహర్ అన్న ఎస్సీ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్రంలో కేవలం ఎస్సీ సమస్యలే కాకుండా ఎస్టి , ఎస్టి బీసీల సమస్యలను కూడా వారు ప్రత్యేక చొరవ చూపించి వారి అభివృద్ధికి బాటలు వేయడం చాలా ఆనందదాయకమైన విషయమని ఏ సమస్య అయిన వారి దృష్టికి వెళితే వెను వెంటనే స్పందించి సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించె విదంగా చొరవ తీసుకోని అధికారులను ఆదేశించడం సమస్య పరిష్కారం కాకపోతే క్షేత్రస్థాయిలో వారే స్వయంగా సమస్యను పరిశీలించి తక్షణమే బాధితులకు న్యాయం జరిగేలాగా చర్యలు తీసుకోవడం వారికే సాధ్యమన్నారు గతంలో మంత్రిగా పనిచేసిన ఆయనకు ప్రజా సమస్యలను తనదైన శైలిలో పరిష్కరించి రాష్ట్ర ప్రజల మన్ననలు పొందిన ఘనత జవహర్ అన్న కే సాధ్యమని అదేవిధంగా జవహర్ అన్న భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ఎస్సీ/ఎస్టీ, బి.సి.ల అభివృద్ధికి తోడ్పాటు అందించి వారి ఉన్నతికి బాటలు వేయాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు భాస్కర్ ,ఆనంద్, మాలమహా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్, రాష్ట్ర గిరిజన యానాది సేవా సంఘం ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుల కిల్లా విజయకుమార్, భారతీయ అంబేద్కర్ సర్ నాయకులు ఆరుమడకల నాగరాజా, గుండ్లూరు రవీంద్ర, ఎల్లమంద నారాయణ, ఎర్రబల్లి మల్లికార్జున, వంగిమల్ల గురునాథ, ముల్లంగి గురవయ్య, వర్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## యం జె ఆర్ విద్యాసంస్థల్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పీలేరు మేజర్ న్యూస్ : స్థానిక యంజెఆర్ విద్యా సంస్థల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు విద్యాసంస్థల చైర్మన్ శ్రీ యం పి అవినాష్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది ప్రాణత్యాగాల ఫలితంగా మనకు బ్రిటీష్ వారి నుండి స్వాతంత్ర్యం లంభించిందని ముఖ్యంగా రాజ్యాంగాన్ని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో ఏర్పరచుకున్నామని వారి త్యాగాలను దృష్టిలో ఉంచుకుని భారతీయులందరూ సోదర భావంతో మెలగాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె వి యన్ వి. నరసింహ రావు మాట్లాడుతూ మహనీయుల త్యాగాల గురించి కొనియాడుతూ, విద్యార్థులందరూ భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడే వారి త్యాగాలకు సార్ధకత లభిస్తుందని తెలిపారు ఆ దిశగా విద్యార్థులందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు పాల్గొని దేశభక్తి గీతాలను ఎంతో ఉత్సాహంగా ఆలపించారు.

పలువురు విద్యార్థులు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.

కార్యక్రమంలో పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఈవేడుకల్లో వివిధ విభాగ అధిపతులు అధ్యాపక మరియు ఆద్యపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్శిటీలో ఘనంగా గణతంత్ర వేడుకలు

కురబలకోట,మేజర్ న్యూస్ : మదనపల్లె సమీపంలో గల మిట్స్ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా మిట్స్ యూనివర్సిటీ ఫౌండర్ అండ్ ఛాన్సల్లర్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో మహిళల విజయాలు మరియు ప్రతి రంగాలలోను ముందుడి విజయాలు సాధిస్తున్నారని ఆయన అన్నారు.యూనివర్సిటీలోని మహిళా అధ్యాపకులు మరియు విద్యార్థినుల చురుకైన భాగస్వామ్యం ఎంతో ప్రోత్సాహకరమని పేర్కొంటూ 2025 - 26 విద్యా సంవత్సరాన్ని ఉమెన్ ఫస్ట్ సంవత్సరంగా ఆయన అభివర్ణించారు.ప్రతిష్టాత్మకమై న ఎన్?సీసీ,ఎయిర్ వింగ్ తదితర విభాగాల్లో విద్యార్థినిలు ముందడుగు ప్రశంసనీయమని,ప్రతి విభాగంలో కూడా వారి పాత్ర ముఖ్యమని ఆయన అన్నారు.దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు యూనివర్సిటీలో చేరినట్టు,పరిశోధనలు మరియు నూతన ఆవిష్కరణలు చేయుటకు కృషిచేయాలన్నారు. మిట్స్ యూనివర్సిటీని దేశంలోనే అగ్రశ్రేణి విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని అందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని ఆయన అన్నారు.పరిశ్రమలతో అనుసంధానం, నాణ్యమైన ఇంటర్న్షిప్లు కీలకమని,అధ్యాపకులు పాలిటెక్నిక్లు, ఇంటర్మీడియట్ కళాశాలలతో నిరంతర సహకారం పెంచుకుని అవసరమైన



మౌలిక సదుపాయాలు అందించాలని అన్నారు.రక్షణ,ఎలక్ట్రిక్ వాహనాలు,విమానోత్పత్తి,ఎగుమతుల మొదలైన రంగాలలో విద్యార్థులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని,సిలబస్,పరీక్షా విధానం,అవుట్ రీచ్, ఇంటర్న్షిప్లలో మార్పుల ద్వారా విద్యార్థులను భవిష్యత్తుకు సిద్ధం చేయాల్సిన అవసరం మనపై ఉందన్నారు.మన భవిష్యత్తుకు మనం సిద్ధమా అనే ప్రశ్నను ప్రతి ఒక్కరూ ఆలోచించాలని పిలుపునిస్తూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రో ఛాన్సలర్ ద్వారకనాథ్, వైస్ ఛాన్సల్లర్ డాక్టర్ సి యువరాజ్,రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,వైస్ ప్రిన్సిపాల్ సి.కమల్ బాషా, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ దామోదరన్,అధ్యాపకులు, ఎన్.సి.సి,ఎన్.ఎస్.ఎస్, ఎయిర్ వింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కె.వి.పల్లి తాసిల్దార్ నరేంద్ర కుమార్‌కు జిల్లా స్థాయి ప్రశంస




కె.వి పల్లి మేజర్ న్యూస్ : 2026 జనవరి 26న 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లిలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతుల మీదుగా కె.వి.పల్లి తహసీల్దారు నరేంద్ర కుమార్ ఉత్తమ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో, నిబద్ధతతో సేవలందించినందుకు ఈ గౌరవం లభించిందని తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఆయనను అభినందించారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు

### మూడు రంగుల జెండా ఎగురవేసిన టిడిపి మండల అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు



చిట్వేలి మేజర్ న్యూస్ : గణతంత్ర వేడుకలు జరుపుకోవాలని భారతదేశ పౌరులుగా గర్వించాల్సిన విషయమని మహానుభావులను స్మరిస్తూ గణతంత్రాన్ని జరుపుకోవడం జరిగిందని. చిట్వేలి మండల టిడిపి అధ్యక్షులు కాకర్ల నాగార్జున నాయుడు, అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్త బస్టాండ్ లోని టిడిపి కార్యాలయం ఎదుట దేశానికి గర్వకారణమైన మూడు రంగుల జెండాను టిడిపి నాయకులతో కలిసి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనంతయ్య యాదవ్, బాలకృష్ణ యాదవ్, కాకర్ల లారీ సుబ్బరాయుడు, బాలు రామాంజనేయులు నాయుడు, వెంకటేష్, సుధీర్ కుమార్ రెడ్డి, చంద్రమౌళి, గుండాలయ్యా యాదవ్, కమిటీ సభ్యులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 50 ఏళ్ల తర్వాత మిత్రులంతా కలుసుకోవడం శుభసూచకం

### - మిట్స్ వర్సిటీ చాన్సులర్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి హర్షం



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : చిన్న నాటి మిత్రులకు ఎలాంటి సహాయ,సహకారాలు కావాలన్న అందించడానికి సిద్ధంగా ఉన్నామని మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ ఫౌండర్,చాన్సల్లర్ డాక్టర్ ఎన్ విజయ్ భాస్కర్ చౌదరి ప్రకటించారు.సోమవారం స్థానిక పుంగనూరు రోడ్డు నందు హరేరామ ఫంక్షన్ హల్ నందు ఎంపీఎల్ ఫ్రెండ్స్,బీటీ కళాశాల ఫ్రెండ్స్,జడ్పీహెచ్ఎస్ 1974 బ్యాచ్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఎంపిఎల్ ఫ్రెండ్స్ మీట్ ఘనంగా జరుపుకున్నారు.అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లె ఏర్పాటు కావడం,77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రావడంతో 1973-74 సంవత్సరంలో నేటి మిట్స్ వర్సిటీ ఫౌండర్ విజయ భాస్కర్ చౌదరితో కలిసి చదువుకున్న మిత్రులందరు కలుసుకోవడానికి ఎంపీఎల్ ఫ్రెండ్స్ మీట్ ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సమావేశానికి వివిధ దేశాలతో పాటు,పలు రాష్ట్రాల నుంచి పలువురు హాజరయ్యారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీ ఫౌండర్ మరియు చాన్సల్లర్ డాక్టర్ ఎన్ విజయ్ భాస్కర్ చౌదరి,ప్రో ఛాన్సల్లర్ ద్వారకనాథ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారిని చిన్ననాటి స్నేహితులు శాలువా,పుష్ప గుచ్చం,జ్ఞాపికలను అందించి సన్మానించారు.ఈ సందర్భంగా విజయ భాస్కర్ చౌదరి మాట్లాడుతూ 1974 సంవత్సరంలో చదువుకున్న,చిన్ననాటి మిత్రులు 50 సంవత్సరాల తర్వాత కలుసు కోవడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు.అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,బీటీ కళాశాలతోపాటు చిత్తూరు బస్టాండు,వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మిత్రులందరికీ కలుసుకుంటా గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.మిత్రులకు ఎలాంటి సహాయ,సహకారాలు అయినా అందించడానికి సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు.మిత్రులందరికీ కలుసుకోవటానికి వ్యయ ప్రయాసలోర్చి దేశ,విదేశాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి హాజరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.మదనపల్లి మిట్స్ వర్సిటీ నుంచి పీహెచ్డీ లు ప్రదానం చేయడానికి అవకాశం రావడం చరిత్రలో సువర్ణ అధ్యాయమని పేర్కొన్నారు.మిట్స్ వర్సిటీ ప్రో ఛాన్సల్లర్ ద్వారకనాథ్ మాట్లాడుతూ మదనపల్లె జడ్పీ హైస్కూల్,బిటి కాలేజీ చిన్ననాటి స్నేహితులు మదనపల్లిలోనే కలుసుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు.మిత్రులను కలుసుకోవటానికి ఎప్పుడు అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, విజయలక్ష్మి, శివప్రసాద్, హరిప్రసాద్, గిరిధర్, చంద్రశేఖర్, మురళి,బాషా కమాలుల్లాతో పాటు 75 ఏళ్ళ వయస్సులో పలువురు పాల్గొన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మానవతా సంస్థకు మిట్స్ కళాశాల యజమాన్యం రూ.50 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కడప రిమ్స్, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేస్తూ, ప్రతి ఒక్కరూ రాజ్యాంగ విలువల పట్ల అవగాహనతో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విద్యాలయం మొదటి సంవత్సరం పరీక్షల్లో యూనివర్సిటీ టాపర్‌గా నిలిచిన శ్రీ నిత్యనీని డాక్టర్ విజయ భాస్కర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పెంచలయ్య, ప్రిన్సిపల్ డాక్టర్ నాగ శ్రీలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం. నరేష్ కుమార్‌తో పాటు ఇతర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యుత్ లైన్‌మెన్‌కు అవార్డు



**కడప సిటీ, మేజర్‌న్యూస్:** కడప నగర పరిధిలో వెస్ట్ జోన్ లో పనిచేస్తున్న విద్యుత్ లైన్ మెన్ జి. చంద్ర ఓబుల్ రెడ్డికి గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ందుకు విద్యుత్ ఉద్యోగుల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ హరిసేవ్యా నాయక్ చేతులమీదుగా ఉత్తమ అవార్డు అందుకున్నారు భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన సేవలు ఇంకా అందించాలని ఆయన కోరారు.

## స్వయం సమృద్ధ భారత్‌ని తీర్చిదిద్దడమే లక్ష్యం కావాలి

### కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** స్వయం సమృద్ధ భారత్ ని తీర్చిదిద్దడమే మనందరి లక్ష్యం కావాలని స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి అన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎందరో మహనీయుల త్యాగఫలమే సంపూర్ణ స్వాతంత్ర్యం లభించిందని, స్థానిక ఉత్పత్తులు, పరిశ్రమల ప్రోత్సాహం ద్వారా విదేశాలపై ఆధారపడని స్వయం సమృద్ధ భారత దేశాన్ని తయారు చేసుకోవడం ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. దీనికి అనుగుణంగా శ్రమించి, గొప్ప పౌరులుగా తయారు కావాలన్నారు. అనంతరం ఆటల పోటీల్లో, అకాడమిక్ రంగంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి, పోటీ తత్వంకు దోహదపడతాయి

### టిడిపి రాజంపేట నియోజకవర్గం ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు







**నందలూరు, మేజర్‌న్యూస్:** నందలూరు మండలం కుంపిణీపురం గ్రామంలో శ్రీ బోగా ఆంజనేయస్వామి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కు ముఖ్య అతిథులుగా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొన్నారు ఫైనల్ మ్యాచ్‌లో కుంపునిపురం, టంగుటూరు, జట్లు తలపడగా కుంపునిపురం విజయం సాధించారు. సన్నాసిగా టంగుటూరూ జట్టు నిలిచింది. ఈ టోర్నమెంట్ కు మొదటి బహుమతి 20వేల రూపాయలను టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ అందజేశారు రెండో బహుమతి 15000 రూపాయలను గణపతి భాస్కర్ అందజేశారు అనంతరం విజేతలకు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఇరుజట్లకు ట్రోనిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలు వైపు వెళ్లకుండా క్రీడలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కమిటి నిర్వహణ నిర్వాహకులను అభినందించారు . క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని శరీరం దృఢంగా ఏర్పడుతుందని అన్నారు. గెలుపు ఓటములు సమానంగా తీసుకోవాలన్నారు. ప్రభుత్వం క్రీడలకు ప్రత్యేక గుర్తింపు ఇస్తుందని రాష్ట్రంలో క్రీడలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సహిస్తున్నారని




అన్నారు . ఈ టోర్నీలో పాల్గొనేవారు టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్ సింగిల్ విండో అధ్యక్షులు పసుపులేటి ప్రవీణ్ కుమార్, టిడిపి మండల కో క్లస్టర్ ఇంచార్జ్ చుక్క యానాది, బీసీ నాయకులు తాటి సుబ్బరాయుడు, టిడిపి గ్రామ అధ్యక్షులు గణపతి సుధాకర్, ఉపాధ్యక్షురాలు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద తహసీల్దార్ వై. హరినాధ్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం 1950 జనవరి 26న మన భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, అప్పటి నుంచి గణతంత్ర దేశంగా అవతరించినట్లు వెల్లడించారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే మూల సూత్రాలతో దేశాన్ని నడుస్తోందన్నారు. రాజ్యాంగ నిర్మాణానికి ప్రజాస్వామ్యమే పునాది అని, ప్రజల చేత, ప్రజల కోసం, ప్రజల ద్వారా పాలన అందించేందుకు మార్గ నిర్దేశం చేస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాణంలో రచన కమీటీ ఛైర్మన్ గా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ కీలక బాధ్యత వహిస్తూ సంపూర్ణ హక్కులను కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లోకేష్, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షుడు రామాంజనేయులు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రావులపల్లె గ్రామ సచివాలయం ఏహెచ్‌ఏకు మండల స్థాయి గుర్తింపు




**ఖాజీపేట మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా మండల స్థాయి ఉత్తమ పశుసంవర్ధక సహాయకుడు ఏ హెచ్ ఏ గా రావులపల్లె గ్రామ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న మందల శ్రీనివాసులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా ఆయనకు మెమెంటో అందజేశారు. పశుసంవర్ధక రంగంలో మందల శ్రీనివాసులు అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశువుల ఆరోగ్యం పరిరక్షణ, రైతులకు అవసరమైన సలహాలు అందించడం, ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ఆయన చూపిన నిబద్ధత అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహంతో మరింత ఉత్తమ సేవలు అందించి రైతులకు మేలు చేయాలని ఆకాంక్షించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఖాజీపేట, మేజర్‌న్యూస్: భీరం శ్రీధర్ రెడ్డి ఇంటర్నేషనల్ స్కూల్?లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ కరెస్పాండెంట్ సుబ్బారెడ్డి, డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్, ముఖ్య అతిథిగా గ్రూప్-1 అధికారి భీరం శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో భారత రాజ్యాంగ ప్రాముఖ్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలపై వక్తలు వివరించారు. కరెస్పాండెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగం సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం వంటి విలువలను బోధిస్తుందని తెలిపారు. చదువుతో పాటు మంచి విలువలను అలవరచుకుంటేనే విద్యార్థులు రేపటి మంచి పౌరులుగా ఎదుగుతారని, దేశం కోసం, సమాజం కోసం ఉపయోగపడే వ్యక్తులుగా మారాలని ఆకాంక్షించారు. డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం దేశానికి గర్వకారణమైన రోజని పేర్కొన్నారు. ఈ రోజునే భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేటి స్వేచ్ఛ లభించిందని అన్నారు. విద్యార్థులు చదువులో ముందుండటంతో పాటు క్రమశిక్షణ, దేశభక్తి, బాధ్యతాభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. దేశభక్తి మాటల్లో కాకుండా మంచి పనుల ద్వారా చూపించాలని తెలిపారు. ముఖ్య అతిథి భీరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి లక్ష్యాలతో ముందుకు సాగి భారతదేశానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యతాభావం పెంపొందించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమం చివరలో దేశ అభివృద్ధికి కృషి చేయాలని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ వేడుకల్లో ప్రిన్సిపల్ శ్వేత, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగియడంతో స్కూల్ యాజమాన్యం అందరికీ అభినందనలు తెలిపింది.

# ఘనంగా పోలీస్ స్టేషన్లో గణతంత్ర వేడుకలు

## మూడు రంగుల జెండా ఎగురవేసిన ఎస్సై వినోద్ కుమార్



చిట్వేలి మేజర్ న్యూస్ : స్థానికంగా పోలీస్ స్టేషన్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు చిట్వేలి ఎస్ఐ వినోద్ కుమార్, వెల్లడించారు. సిబ్బందితో కలిసి జండా వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితంగా మనకు బ్రిటిష్ వారు నుండి స్వాతంత్రం లభించిందని. ముఖ్యంగా రాజ్యాంగాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో ఏర్పరచుకున్నామని వారి త్యాగాలను దృష్టిలో ఉంచుకొని భారతీయులందరూ సోదర భావంతో మెలగాలని ఆయన ఆకాంక్షించారు. ఐకమత్యాన్ని చాటుతూ దేశం అభివృద్ధి వైపు వెళ్లేలా దేశ పౌరులుగా మన అందరి బాధ్యత అని ఆయన వెల్లడించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం మనకు గర్వకారణం



చిట్వేలి మేజర్ న్యూస్ : 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఓ వేడుకగా నిర్వహించుకోవడం భారతదేశ పౌరులుగా మనందరికీ గర్వకారణం అని చిట్వేలి తాసిల్దార్ స్పందన, డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నిఖిల్, అన్నారు. సోమవారం, తాసిల్దార్ కార్యాలయం వద్ద జెండా వందనం నిర్వహించారు. పోలీసులు ఈ కార్యక్రమానికి పాల్గొని జెండా వందనాన్ని నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ స్పందన మూడు రంగుల జెండాను ఎగురువేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరునికి సమాన హక్కులు మరియు బాధ్యతలు కల్పించిందని తెలియజేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని పేర్కొన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆమె వెల్లడించారు. భారత జాతికి వన్నెతెచ్చిన ప్రాణాలు విడిచి దేశం కోసం పోరాడిన నేతలను స్ఫూర్తిగా తీసుకొని ఐకమత్యంతో ముందుకు వెళదామని ఆమె భారతజాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు వీఆర్వోలు వీఆర్ఏలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ,హౌసింగ్ కార్యాలయాల్లో ఎగరని జండా




గాలివీడు,మేజర్న్యూస్; మండల కేంద్రంలోని వ్యవసాయ,హౌసింగ్ కార్యాలయాలు గణతంత్ర దినోత్సవ వేడుకలకు దూరంగా వున్నాయి.జనవరి 26 న రాజ్యాంగం అమలులోకి వచ్చి భారతదేశం సార్వభౌమ గణతంత్ర రాజ్యాంగా అవతరించింది.దేశ ప్రగతిని, వారసత్వాన్ని భావిభారత పౌరులకు చాటి చెప్పేలా దేశమంతా ఘనంగా గణతంత్ర వేడుకలను నిర్వహిస్తారు.అయితే గాలివీడు మండలంలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవసాయ శాఖ,హౌసింగ్ కార్యాలయాల్లో మాత్రం గణతంత్ర దినోత్సవం రోజు జాతీయ జండా ఎగర వేయకపోవడం సిబ్బంది నిర్లక్ష్యానికి నిదర్శనం.రిపబ్లిక్ డే రోజున కార్యాలయాలకు తాళం వేసి ఉండటంతో తీవ్ర చర్చనీయాంశమైంది.గణతంత్ర వేడుకలను నిర్వహించకపోవడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే జిల్లా అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వ్యవసాయ,హౌసింగ్ కార్యాలయాల సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# విశ్వం సీబీఎస్ఈ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు




కురబలకోట,మేజర్ న్యూస్ : విశ్వం సీబీఎస్ఈ పాఠశాలలో భారతదేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహం మరియు దేశభక్తితో జరుపుకుంది.మార్చ్ పాస్ట్ మరియు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జాతీయ జెండాను ఆవిష్కరించగా, వైస్ ప్రిన్సిపాల్,అకడమిక్ అడ్వైజర్,విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.జాతీయ గీతం ఆలపించడంతో అందరి హృదయాలు గర్వంతో నిండిపోయాయి.ఈ వేడుకల్లో సాంస్కృతిక నృత్యాలు,స్కిట్లు,దేశభక్తి గీతాలు,ఉపన్యాసాలు వంటి అనేక ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి.విద్యార్థులు భారతదేశపు సంపన్న వారసత్వం మరియు వైవిధ్యాన్ని ప్రతిబింబించే ప్రదర్శనలు ఇచ్చారు.జానపద నృత్యాలు,జాతీయ వీరుల స్ఫూర్తిదాయక కథలు మరియు ఏరోబిక్స్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమం ఐక్యత,సమగ్రతను తెలుపుతుంది మరియు భారతీయుడిగా ఉండటంపై గర్వాన్ని ప్రోత్సహించింది.విద్యార్థులు దేశ విలువలను గౌరవిస్తూ,దేశ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.విశ్వం స్కూల్ సీబీఎస్ఈ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలు విద్యార్థుల్లో దేశభక్తి మరియు బాధ్యత భావాన్ని పెంపొందించిన ఒక మరిచిపోలేని సంఘటనగా నిలిచాయి.విశ్వం స్కూల్ విద్యార్థులు బీటీ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి గణతంత్ర దినోత్సవ పోటీల్లో పాల్గొని,మరో ఆరు పాఠశాలలను మించి ఉత్తమ ప్రదర్శన ట్రోఫీని సాధించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ,ఎస్.పి ధీరజ్ కనుబిల్లి,సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి హాజరయ్యారు.60 మంది విద్యార్థుల బృందం విద్యుత్ వేగంతో ఉత్సాహభరిత నృత్య ప్రదర్శన ఇచ్చి,భారత గర్వాన్ని ప్రతిబింబించింది.ప్రిన్సిపాల్ డా.జె.రోజ్లిన్ ప్రియ బహుమతి సాధించినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ,డాన్స్ మాస్టర్ వెంకటేష్ నాయకత్వంలో కృషి చేసిన మొత్తం బృందాన్ని అభినందించారు.చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి బృందాన్ని అభినందిస్తూ ఈ విజయం విద్యార్థుల అంకితభావం,ప్రతిభ మరియు జట్టు సమన్వయాన్ని ప్రతిబింబిస్తోంది.ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి ఒక్కరిపై నాకు గర్వంగా ఉందన్నారు.

# ఎందరో వీరుల త్యాగఫలమే నేటి స్వేచ్ఛకు మూల బలం

### - వాడ వాడల రెపరెపలాడినముువ్వన్నెల జెండా - జెండా ఎగురవేసిన తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి



సంబేపల్లి మేజర్ న్యూస్ : దేశ స్వాతంత్రం కోసం పోరాడి ప్రాణాలర్పించిన ఎందరో వీరుల త్యాగఫలమే నేటి భారతీయుల స్వేచ్ఛకు మూల కారణమని తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి పేర్కొన్నారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సంబేపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ సుబ్రమణ్యం రెడ్డి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. మండలంలోని పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై రవికుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకటసుబ్బారెడ్డి, మోడల్ స్కూల్ వద్ద ప్రిన్సిపాల్ దిలీప్ కుమార్, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుంకర రామకృష్ణ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో,ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రైవేట్ పాఠశాలల్లో వాడవాడలా మువ్వన్నెల జెండాను ఎగరవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడమే మనందరి లక్ష్యం అన్నారు. భారత రాజ్యాంగం ఇతర దేశాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. కులం, మతం,లింగం,భాష అనే వివక్ష లేదని చట్టం ముందు అందరం సమానమేనన్నారు. ఎందరో త్యాగమూర్తుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. రిపబ్లిక్ డే అంటే పండుగ కాదని మన హక్కులు బాధ్యతలు గుర్తుకు చేసే రోజు అని తెలియజేశారు. పాఠశాలల్లో విద్యార్థులచే స్వాతంత్ర సమరయోధుల వేషధారణతో చేసిన కార్యక్రమాలు ఎంతో అలరించాయి. విద్యార్థులకు స్వీట్లు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి,, ఏ ఎస్ ఓ హుస్సేన్ సాబ్,ఆర్ఐ శ్రీనివాసులు విఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాధవరంలో గణతంత్ర వేడుకలు

## స్టేట్ డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు



సిద్ధవటం మేజర్ న్యూస్ : సిద్ధవటం మండలం మాధవరం 1 గ్రామపంచాయతీ వారి ఆహ్వానం మేరకు సచివాలయం 2 నందు జరుగుతున్న 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ నూర్ భాషా/దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు పాల్గొనడం జరిగింది.ముందుగా త్రివర్ణ పతాకాన్ని ఎగుర వేసి జెండా వందనం స్వీకరించారు.అదేవిధంగా స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయులు త్యాగఫలితం కారణంగా భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని,వారి త్యాగాలను మనం ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు.అతిపెద్ద రాజ్యాంగం రూపొందించిన తర్వాత 1950 జనవరి 26 నుండి భారతదేశంలో స్వీయపాలన ప్రారంభమైందన్నారు. దీంతో భారతదేశం సర్వసత్తాక, గణతంత్ర, సార్వభౌమాధికార దేశంగా ఆవిర్భవించిందన్నారు.భారత రాజ్యాంగం కేంద్రానికి,రాష్ట్ర ప్రభుత్వాలకి కొన్ని అధికారాలను ఇచ్చిందన్నారు. ముఖ్యంగా పంచాయతీల బలోపేతానికి పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.దేశ అభివృద్ధికి పంచాయతీలే పట్టుకొమ్మలని వెల్లడించారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి భారతదేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మాధవరం వన్ గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపీటీసీ, వార్డు మెంబర్లు, గ్రామ పంచాయతీ సెక్రటరీ, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు మరియు స్కూలు పిల్లలు, టీచర్స్ అనేకమంది పాల్గొన్నారు.

# దూదేకుల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం



సిద్ధవటం మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా అనంతపురం పట్టణంలోని దూదేకుల భవన్లో టిడిపి సీనియర్ నాయకులు అనంతపురం టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు చమన్ కుమారుడు డాక్టర్ ఉమర్ ముక్తియార్ ఆధ్వర్యంలో రాష్ట్ర నూర్ భాషా/దూదేకుల ఐక్యవేదిక రౌండ్ టేబుల్ సమావేశం కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు మాట్లాడుతూ నూర్ భాషా దూదేకుల సంఘం వారు రాష్ట్రంలో ఎక్కడ ఉన్న ఏకతాటిపైకి వచ్చి ఐకమత్యంగా ఉంటూ వారి సమస్యలను గుర్తించి పరిష్కరించుకోవాలని తీర్మానం చేశారని, కూటమి ప్రభుత్వం వారు నూతనంగా ఏర్పాటు చేసిన నూర్ భాషా దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఎటువంటి కష్టసాధ్యమైన సమస్యనైనా డైరెక్టర్ల ద్వారా గానీ, చైర్మన్ ద్వారా గానీ సులువుగా పరిష్కరించుకోవచ్చునని అయన అన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ గారికి నూర్ భాషా దూదేకుల వివిధ సంఘాల వారు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ తీర్మానించారని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని నూర్ భాషా దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్లు మరియు దూదేకుల వివిధ సంఘాల జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొనడం జరిగింది.

# పురపాలిక కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



మైదుకూరు మేజర్ న్యూస్:మైదుకూరులో పట్టణం పురపాలిక కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమీషనర్ రంగస్వామి జెండా ఎగురవేశారు. మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ సందర్భంగా మాచనూరు చంద్ర మాట్లాడుతూ మహనీయుల త్యాగ ఫలితమే మనకు రిపబ్లిక్ డే అని 76 ఏళ్ల కిందట ఇదే రోజున రాజ్యాంగం అమలులోకి రావడంతో ఇండియా గణతంత్ర దేశంగా ఆవిర్భా విర్భించిందన్నారు. దేశానికి ఆగస్టు 15 స్వాతంత్రం వచ్చినప్పటికీ జనవరి 26 గణతంత్ర రోజున పూర్తి స్వాతంత్రం మనకు లభించింది అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రంగస్వామి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కడప క్రైమ్, మేజర్‌న్యూస్: కడప నగర పాలక సంస్థ నందు సోమవారం 77 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పాలక సంస్థ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించగా మేయర్ పాక సురేష్ కుమార్ జెండా వందనం చేశారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి మేయర్, అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర, జుజు విజయ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ పాక సురేష్ మాట్లాడుతూ మన దేశంలో రెండు ప్రధాన పండుగలు ఘనంగా జరుపుకుంటాము ఒకటి స్వాతంత్ర దినోత్సవ మరియు గణతంత్ర దినోత్సవం.1947 లో మనకు స్వాతంత్రం వచ్చిన తర్వాత ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటున్నాము అన్నారు. మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా బ్రిటిష్ పరిపాలన నుంచి విముక్తి వచ్చింది.1950 జనవరి 26వ తేదీన రాజ్యాంగం అమలై పూర్తి స్వాతంత్ర్యం లభించింది .అందుకే గణతంత్ర దినోత్సవంజరుపుకుంటున్నాము అన్నారు. అనంతరం కమిషనర్ మనోజ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ ఇంత స్వేచ్ఛాయుతంగా జీవిస్తున్నారంటే అనేక మంది నాయకులు పోరాటాలు, ప్రాణ త్యాగాల ఫలితం. మన రాజ్యాంగం ఉంది కాబట్టి ఇంత సుభిక్షంగా ప్రజలందరూ జీవిస్తున్నారు. ఇక్కడున్న ప్రతి ఒక్కరూ అధికారులు సిబ్బంది కార్పొరేటర్లు ప్రజలకు సేవ చేయడానికి వచ్చామన్నది మౌలిక సూత్రంగా పరిగణించాలి.ప్రజలకు వాళ్ల సమస్యలు వచ్చినప్పుడు వాళ్ళ కష్టాలను తీర్చే విధంగా ఉండాలి. ప్రజలు కడుతున్న పన్నులతోనే ఈరోజు మన జీతభత్యాలు తీసుకుంటున్నాము కాబట్టి వాళ్లకు సేవ చేసే భాగ్యం మనకు భగవంతుడు కల్పించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్ , రెవిన్యూ ,శానిటేషన్ తదితర విభాగల అధికారులు , నగర పాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కామన్ మ్యాన్ కార్పొరేట్ పాఠశాలలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**పులివెందుల, మేజర్‌న్యూస్:** భారతదేశం గణతంత్రంగా అవతరించిన మహత్తర దినమైన 77వ గణతంత్ర దినోత్సవాన్ని కామన్ మ్యాన్ కార్పొరేట్ పాఠశాల, సింహాద్రిపురంలో అత్యంత ఘనంగా, దేశభక్తి భావాలతో నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలు విద్యార్థుల్లో దేశాభిమానం, రాజ్యాంగ విలువలు, జాతీయ సమైక్యత పట్ల అవగాహన పెంపొందించేలా సాగాయి. ఈ కార్యక్రమానికి ఆరంభంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సింహాద్రిపురం ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ రవీంద్ర గారు జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. జాతీయ గీతం ఆలాపన సమయంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ నిలబడి మాతృభూమికి నివాళులర్పించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు-బాధ్యతలను గుర్తుచేస్తూ, విద్యార్థులు క్రమశిక్షణతో, దేశానికి సేవ చేసే పౌరులుగా ఎదగాలని ప్రోత్సహించారు. వేడుకల్లో భాగంగా పాఠశాల 9వ తరగతి విద్యార్థులు, తెలుగు మేడం భగీరధమ్మ ఆధ్వర్యంలో దేశభక్తి ప్రధానంగా అద్భుతమైన నృత్య ప్రదర్శనను నిర్వహించారు. ఆ నృత్యం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను, దేశ ఐక్యతను ప్రతిబింబిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. విద్యార్థుల కళా ప్రతిభతో పాటు వారి హృదయాల్లో నిండిన దేశభక్తి భావన ఈ ప్రదర్శనలో స్పష్టంగా కనిపించింది. ఈ సంవత్సరం ప్రత్యేక ఆకర్షణగా తొలిసారిగా ప్రవేశపెట్టిన చాగిరి నవనీతమ్మ మరియు నారాయణరెడ్డి మెరిట్ అవార్డు ను గత విద్యా సంవత్సరంలో పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన తమ్మిశెట్టి భావన మాధురి కి అందజేయడం జరిగింది. ఈ అవార్డును వై. కొత్తపల్లె గ్రామానికి




చెందిన ప్రొఫెసర్ శశికళ గారు, తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేయడం విశేషం. ఈ అవార్డు విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తిని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలనే సంకల్పాన్ని మరింత బలపరుస్తుంది. అదేవిధంగా ఉపాధ్యాయులు హిందీ పండిట్ జయప్రకాశ్ రెడ్డి మరియు విద్యార్థులు గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై ఉపన్యాసాలు ఇస్తూ, భారతదేశం ఒక సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా ఎదిగిన విధానాన్ని వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా "దేశం ముందు – – మనం తర్వాత" అనే భావనను చాటి చెప్పారు. మొత్తంగా ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలు విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయత, బాధ్యతాయుత పౌరసత్వ విలువలను నాటేలా విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఇలాంటి కార్యక్రమాలు విద్యతో పాటు దేశసేవ పట్ల యువతను స్ఫూర్తిదాయకంగా తీర్చిదిద్దుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు.

# ఎన్ఎస్ఎస్ సేవలకు జిల్లా స్థాయి గౌరవం

## డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డికి కలెక్టర్ చేత ప్రశంసా పత్రం

ఖాజీపేట, మేజర్‌న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైదుకూరు వృక్షశాస్త్ర అధ్యాపకుడు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పత్తి వెంకట కృష్ణారెడ్డి, రిపబ్లిక్ డే సందర్భంగా కడప పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా జిల్లా స్థాయి ప్రతిభ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డిని ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి 2025లో యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ అవార్డును పొందడమే కాకుండా, తాజాగా జిల్లా స్థాయి ప్రతిభ అవార్డును కూడా సాధించడం కళాశాలకే కాకుండా మైదుకూరు ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. డాక్టర్ పి.వి. కృష్ణారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైదుకూరులో రెండు రక్తదాన శిబిరాలను నిర్వహించి 60కి పైగా రక్త నమూనాలను బ్లడ్ బ్యాంక్?కు అందించడంతో పాటు స్వయంగా 11 సార్లు రక్తదానం చేశారు.అదేవిధంగా మైసూరు విశ్వవిద్యాలయం నుంచి ఉత్తమ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్?గా గుర్తింపు పొందారు.సర్ సి.వి. రామన్ సైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నవంబర్--డిసెంబర్ నెలల్లో మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు ప్రాంతాల్లో అధ్యాపకులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?పై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. అలాగే ఏపీ కోస్ట్, ఇన్స్పైర్, కౌశల్



వంటి రాష్ట్ర స్థాయి కార్యక్రమాల్లో జ్యూరీ సభ్యుడిగా సేవలందించారు. ఈ సేవలకు గుర్తింపుగా కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి చేతుల మీదుగా పలు సందర్భాల్లో సత్కారాలు అందుకున్నారు. మైసూరులో నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొనడం, ఎన్ఎస్-ఎస్ ప్రత్యేక శిబిరాల ద్వారా దత్తత గ్రామాల అభివృద్ధికి విశేషంగా కృషి చేయడం వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించినందుకు ఈ అవార్డును అందుకున్నారు.

# రాజకీయాలు శాశ్వతం కాదు.. చేసిన మంచి పనులు, అభివృద్ధి శాశ్వతం : ఎమ్మెల్యే పుట్టా






**మైదుకూరు, మేజర్‌న్యూస్:** మైదుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మీడియా సమావేశం నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలు శాశ్వతం కాదు చేసిన మంచి పనులు ,అభివృద్ధి శాశ్వతం. అభివృద్ధికి సహకరిస్తానన్న మాజీ ఎమ్మెల్యే రఘురాంరెడ్డిని అభినందిస్తున్న. ఎంపీ, జడ్పీ నిధులు తీసుకురండి మేము కూడా ప్రభుత్వం ద్వారా తీసుకువస్తున్నాం అభివృద్ధిని అందరం కలిసి చేద్దాం.మైదుకూరుకు డయాలసిస్ కేంద్రం మంజూరు అయింది. దానికి కారణం విలేఖరి ప్రసాద్ డయాలసిస్ కోసం పడ్డ ఇబ్బందులు తెలుసుకొని కృషి చేశాం.మంజూరు అయిందని చెప్పడం సులభమే కానీ మంజూరు చేపించడానికి అనేకమార్లు కార్యాలయాల చుట్టూ అధికారులను కలిసి చేస్తేనే వచ్చింది.90 లక్షల రూపాయల నిధులతో డయాలసిస్ కేంద్రం మంజూరయింది. బ్రహ్మంగారిమఠంలో నవోదయ స్కూల్ త్వరలో మంజూరు అవుతుంది.మైదుకూరుకు త్రాగునీటి సమస్య ఉండకూడదన్న ఉద్దేశంతో అన్ని అనుమతులు వచ్చాయి టెండర్లు కూడా జరిగాయి త్వరలోనే ప్రారంభమవుతాయి.మార్చి 31 వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉన్న ఎన్ఆర్ఈజీఎస్ నిధులు సద్వినియోగం చేసుకోవాలి.గ్రామాల్లో అవసరమైన పనులు చేపట్టండి.తరువాత నిధులను వినియోగించుకునేందుకు అవకాశం ఉండదు.మాజీ ఎమ్మెల్యే చెప్పక మునుపే అధికారులకు మంజూరు చేయమని చెప్పడం జరిగింది.మాజీ ఎమ్మెల్యే అధికారులపై మాట్లాడటం సమంజసం కాదు.ఇంజనీర్ మధు గతంలో వైకాపా ప్రభుత్వంలో కూడా పనిచేశారు ఆయన విధులు చక్కగా నిర్వర్తిస్తారు. అభివృద్ధికి సలహాలు ఇవ్వండి తప్పక పాటిస్తాం. ప్రతిపక్షం సమస్యలను ఎత్తి చెబితే మేము సరిదిద్ది పనులు చేస్తాం. రాజకీయాలు చేస్తాం కానీ అభివృద్ధిని ఆపేది లేదు. బీసీ నాయకునికి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన మైదుకూరు నియోజకవర్గం ప్రజలకు అభివృద్ధి చేయాలన్నదే నా ఆశయం..వైకాపా హయంలో పంచాయతీ నిధులను సైతం మాజీ ముఖ్యమంత్రి దోచుకున్నారు.టిడిపి కూటమి ప్రభుత్వం లో పంచాయతీ నిధులు సర్పంచుల కే అధికారం కల్పించాం.వైకాపా హయాంలో ప్రజలు ఓట్లు వేస్తే గెలిచిన సర్పంచులు కాదు ప్రజలందరికీ తెలుసు. గ్రామాల్లో సర్పంచులు అభివృద్ధి చేస్తే ఆటంకం కలిగించే ప్రసక్తి లేదు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



రాజంపేట మేజర్ న్యూస్: రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ సి.హెచ్.భావన జెండా ఎగురవేసి ఎన్.సి.సి గౌరవ వందనం స్వీకరించి నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మనోజ్ కుమార్ హెగ్డే అధికారు లు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. వేదికపై విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించిన ప్రముఖులకు సబ్ కలెక్టర్ భావన ప్రశంస పత్రాలు, మేమెంటోలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది మున్సిపాలిటీ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితర శాఖల అధికారులు విద్యార్థులు విద్యార్థినిలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ చిత్రకళా ఉపాధ్యాయులకు అవార్డులు ప్రదానం



సిద్ధవటం మేజర్ న్యూస్ : జిల్లాలోని ఆయా ప్రాంతాల్లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష కింద పనిచేస్తున్న పార్ట్ టైమ్ చిత్రకళా ఉపాధ్యాయులు నలుగురు కి ఉత్తమ చిత్రకళా ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్నారు. బద్వేలి చిన్న వెంకటయ్య (బద్వేల్ ) పరదేశి ఓపన్న(యర్రగుంట్ల) జ్వాల ప్రభాకర్ రావు (మైదుకూరు) బోయినపల్లి గురవయ్య(సికె దిన్నె) అనే చిత్రకళా పార్ట్ టైమ్ ఉపాధ్యాయులు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం కడపలోని సమగ్ర శిక్ష కార్యాలయంలో ఏపిసి ప్రేమంత్ కుమార్ చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందుకున్నారు.వీరిని పలువురు పార్ట్ టైమ్ ఉపాధ్యాయులు అభినందించారు.

## పీలేరులో వైభవంగా 77వ గణతంత్ర దినోత్సవం జరిగింది



పీలేరు మేజర్ న్యూస్ : పీలేరు లోని న్యాయస్థానం, తాసిల్దార్ , ఎంపీడీవో, సబ్ రిజిస్టర్, పోలీస్ స్టేషన్ , సబ్ జైల్ , పోస్ట్ ఆఫీస్, పంచాయతీ , మాజీ సైనికుల, విశ్రాంత ఉద్యోగుల, ప్రభుత్వ వైద్యశాల, మార్కెట్ కమిటీ ఉపాధి హామీ, ఐసిడిఎస్, వేలుగు సమైక్య, వ్యవసాయ అధికారి , సబ్ ట్రెజరీ, జాతీయ బ్యాంకులు , ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం ఎలా వచ్చింది, ఎందుకు వచ్చింది, ఎవరి వల్ల వచ్చింది అనే అంశాలను వివరించారు.ల

# స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను కొనసాగిద్దాం

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు ఎస్.రెడ్డీ సాహెబ్ పతాక అవిష్కరణ చేసి,జాతీయ జెండాకు వందనం గావించారు.ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహనీయులు ఎనలేని త్యాగాలు చేశారని,వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని క్రమశిక్షణతో దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆకాంక్షించారు.ప్రపంచంలోనే అత్యుత్తమమైన భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరూ నిబద్ధత కలిగి ఉండాలని పేర్కొన్నారు.రాజ్యాంగం కల్పించిన హక్కులతోపాటు బాధ్యతను కూడా నిర్వర్తించాలని కోరారు.?దేశానికి రక్షణలో సైనికులకు,ఆహారాన్ని ఉత్పత్తి చేసే రైతులకు,దేశ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులైన శాస్త్ర వేత్తలలకు గణతంత్ర దినోత్సవం రోజున వారి సేవలను గుర్తించాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ తరపున దేశ,రాష్ట్ర,మదనపల్లె నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మీనా కుమారి,రాష్ట్ర మైనార్టీ



కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా,కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణారెడ్డి,డాక్టర్ అప్సర్ షరీఫ్,ఆప్ కన్వీనర్ రహీం,జిల్లా ఉపాధ్యక్షులు చెన్నకృష్ణ,శరత్ కుమార్ రెడ్డి,రవీంద్ర, ఈశ్వరమ్మ, మహబూబ్ పీర్,మహమ్మద్ అలీ,ఖాసింవలి,బక్షు,వెంకటరమణ,స్థానిక వార్డు కౌన్సిలర్ వసీం అక్రం,స్థానిక ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీలేరులో ఉత్తమ పురస్కారాలు అందుకున్న అధికారులు







పీలేరు మేజర్ న్యూస్ : 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగాపీలేరులో ఉత్తమ సేవలు అందించిన పీలేరు తాసిల్దార్ శివకుమార్ ఎంపీడీవో శివశంకర్ మండల సర్వేయర్ రెడ్డి శేఖర్ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ నుండి సోమవారం ఉదయం సేవ పురస్కారాలను అందుకున్నారు. ఈ ముగ్గురు అధికారులు బాధ్యతలు చేపట్టినప్పటి నుండి కార్యాలయాలకు వచ్చేవారిని ఇబ్బందులు పెట్టకుండా అప్పటికప్పుడే పనులు చేయించి పరిష్కరిస్తున్నందున వీరిని ప్రభుత్వం గుర్తించి పురస్కారాలను అందజేసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పురస్కారాలతో మాపై బాధ్యత మరింత పెరిగిందని , ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేవారిని పార్టీలకు పని లేకుండా సహకరిస్తామని వారు తెలిపారు.

## సంపతి కోట గ్రామ అధ్యక్షుడిగా మాచి రెడ్డి ఉమా శంకర్ రెడ్డి..

పెద్ద తిప్ప సముద్రం మేజర్ న్యూస్ : పెద్దతిప్ప సముద్రం మండలం సంపతి కోట గ్రామ అధ్యక్షుడిగా వైఎస్ఆర్సిపి యువ నాయకులు మాచిరెడ్డిని తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్ద రెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ఆదేశాలతో ఎంపీపీ జి మహమ్మద్. జడ్పిటిసి ఉంగరాల శివన్న తోపాటు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు కార్యకర్తలు కలిసి సోమవారం గ్రామ కమిటీ సభ్యులుగా మాచిరెడ్డి ఉమా శంకర్ రెడ్డి నియమిస్తూ సంబంధించిన ఉత్తర్వులను వారు. అందజేసినట్లు వైయస్ఆర్సీపీ యువ నాయకులు మాచిరెడ్డి ఉమా శంకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వైయస్ఆర్సీపీ యువ నాయకులు మాచిరెడ్డి ఉమా శంకర్ రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు దిశా నిర్దేశం పార్టీకి ఎల్లప్పుడు అండగా ఉంటానని అదే విధంగా 2029లో ఉచితంగా మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఆయన ఉంటారని ఆయన పేర్కొన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి. తంబలపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి కు మరియు



వైఎస్ఆర్సిపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జి ఎంపిపి జి మహమ్మద్. జడ్పిటిసి ఉంగరాల శివన్న . ఉప సర్పంచ్ మధుకర్ రెడ్డి. ఎంపీటీసీ ఉత్తన్న. మాజీ సర్పంచ్ రవీంద్ర రెడ్డి. అన్న రేపు ఇస్తా వైసిపి నాయకులు సాదిక్ భాషా. ఫుజల్. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రథసప్తమి వేడుకలు



కేవి పల్లి మేజర్ న్యూస్ : జనవరి 25న తిరుమలలో అత్యంత వైభవంగా జరగనున్న 'రథసప్తమి' వేడుకల నేపథ్యంలో భాగంగా సూర్య జయంతిగా ప్రసిద్ధి చెందిన రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని పీలేరు కు చెందిన శ్రీ వారాహీ నృత్యాలయ గురువులు శ్రీమతి నాగలక్ష్మి వ్యాస్ వారు శ్రీ వెంకటేశ్వర స్వామి వేషధారణలో ఆకట్టుకున్నారు. మరియు వారి శిష్య బృందం వివిధ దేవతా మూర్తుల వేషధారణలో ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుమల మాడ వీధుల్లో గరుడ వాహనం ముందు సప్త వాహనాలను తిలకించేందుకు తిరుమలకు తరలిన దాదాపు 3 లక్షల మంది భక్తులు, భక్తజనం ముందు ప్రదర్శించడం నా అదృష్టం ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవిధ వేషధారణ వేసిన సిబ్బంది మరియు భక్తులు పాల్గొన్నారు.

## 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



పీలేరు మేజర్ న్యూస్ : 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఏపీఎస్పీడీసీఎల్, ఆపరేషన్ డివిజన్, పీలేరు నందు గౌరవ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.చంద్రశేఖర్ రెడ్డి చేతుల మీదగా జాతీయ పతాక గౌరవ వందనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మాట్లాడుతూ మన సంస్థలోని విద్యుత్ సిబ్బంది ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి మన డివిజన్ ను అలాగే మన విద్యుత్ సంస్థను అభివృద్ధి పథంలో నిలపాలని కోరారు. అలాగే డివిజన్ స్థాయి ప్రతిభావంతులకు మన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రత్యేక పురస్కారాలు అందించి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అమీర్ భాషా , ఆపరేషన్ ఏఈ ఖాదర్ ఇలాహి , జెఎఓ లాజర్, జెఎఓ రవుఫా , యుడిసి మహమ్మద్ రఫీ మరియు తదితర విద్యుత్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## క్రీడా పరికరాలు వితరణగా అందించిన మాడ రవిశంకర్



పుల్లంపేట మేజర్ న్యూస్: పుల్లంపేట మండలం కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు సుమారు 7000 రూపాయలు విలువ చేసే క్రీడా పరికరాలను ఆ గ్రామానికి చెందిన మాడా రవిశంకర్ వితరణంగా అందించారు. ఈ సంవత్సరం ఈ పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయిలో వివిధ పోటీలలో పాల్గొని రాణించారు అని తెలుసుకుని ఆయన కొత్తపేట స్కూల్ నుండి రాబోయే రోజుల్లో కూడా మరింత మంది విద్యార్థులు క్రీడాకారులుగా తయారు కావాలని ఆయన ఈ యొక్క పరికరాలను అందించారు. ఈ సందర్భంగా హెచ్ఎం అలీ అక్బర్ మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహిస్తూ ఇలా దాతలు ముందుకు వచ్చే పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్న మాడ రవిశంకర్ లాంటి వారికి పాఠశాల తరపున కృతజ్ఞతలు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్, చెంగయ్య, సర్పంచ్ మణికంఠ పిడి సాయిరాం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గాలివీడు ఘనంగా గణతంత్ర వేడుకలు



గాలివీడు,మేజర్ న్యూస్; మండలంలోని పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో 77 వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.స్థానిక రెవెన్యూ,మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ఆయా శాఖ అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.గ్రామ సచివాలయాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు జండా వందనం స్వీకరించగా,ప్రభుత్వ,ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల్లో దేశభక్తిని నింపేలా దేశం కోసం ప్రాణాలర్పించిన అమర వీరుల వేషధారణలతో అలరించారు.ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం కేవలం పండుగ మాత్రమే కాదని,మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం, రాజ్యాంగ విలువలను కాపాడటం,సుసంపన్నమైన మన వైవిధ్యంలో ఐక్యతను సాధించాలనే మన గురుతర బాధ్యతను గుర్తు చేసే పవిత్ర దినంగా భావించాలని గుర్తుచేశారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంశాపత్రం అందుకున్న ఏవో జాబీర్ అహమ్మద్



గాలివీడు,మేజర్ న్యూస్; గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ పరిపాలన అధికారిగా గాలివీడు ఎంపిడిఓ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏవో జాబీర్ అహమ్మద్ సోమవారం ప్రశంసాపత్రం అందుకున్నారు. ఆయన వృత్తి ధర్మంలో భాగంగా అందించిన సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ ఏవో జాబీర్ అహమ్మద్ కు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు,ఉద్యోగులు, రాజకీయ నాయకులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పనిచేసే ప్రజలకు ఉత్తమ సేవలందిస్తానని చెప్పారు.

## ప్రశంసా పత్రాలు అందుకున్న మండల ఉద్యోగులు




సంబేపల్లి జనవరి 26 మేజర్న్యూస్ : అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లిలో మొదటిసారిగా జరుగుతున్న 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సంబేపల్లి మండల ఉద్యోగులు అవార్డుల అందుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రం మదనపల్లిలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సంబేపల్లి మండలంలో పనిచేస్తున్న విద్యుత్ శాఖ ఏఈ రాజేష్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న జగదీష్ , శ్రీనాథ్ రెవిన్యూ శాఖలో మోటకట్ల విలేజ్ సర్వేయర్ గా పనిచేస్తున్న అశోక్ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రవిచంద్ర రాజు, మండల విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న పుష్పలత, మండల పరిషత్ కార్యాలయంలో టైపిస్ట్ గా పనిచేస్తున్న ప్రసాద్, సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్న అంజలి ల సేవలకు గాను కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. వారు మాట్లాడుతూ తాము చేసిన సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందుకోవడం గర్వంగా ఉందన్నారు.

## గ్రామ కమిటీలే వైయస్సార్సీపి పార్టీ బలోపేతానికి ఆయువుపట్టు



కలకడ మేజర్ న్యూస్ : గ్రామ కమిటీలు వైయస్సార్సీపి బలోపేతానికి ఆయువు పట్టని నూతన కమిటీల్లో ఎంపికైన వారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని కలకడ మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ కమలాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రకోటపల్లి, ఎనుగొండపాలెం పంచాయతీల వైఎస్ఆర్సిపి నూతన గ్రామ కమిటీల ఎంపిక కమిటీకి అబ్జర్వర్ గా సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి జల్లా రాజగోపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ కూటమి పాలనలో ప్రజలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ కమిటీ నాయకులు వారికి భరోసా ఇచ్చి వారి సమస్యలు పరిష్కారానికి చొరవ తీసుకోవాలని సూచించారు కష్టపడితే పదవులు అవే వస్తాయి అని తెలియజేశారు కమిటీ అధ్యక్షుల పేర్లు ప్రకటించే సమయంలో చేతులెత్తి మద్దతు తెలిపి సంఘీభావం తెలిపారు. నూతన కమిటీ ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపీ మండల సెక్రెటరీలు నూర్ అహ్మద్, వెంకటరమణారెడ్డి గ్రామ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఏనుగొండపాలెం సర్పంచ్ మంజుల వైయస్ఆర్ సీపీ నాయకులు వెంకటరమణారెడ్డి వెంకట్రెడ్డి శ్రీనివాసులు మణికుమార్ రెడ్డి రామాంజనేయులు కిరణ్ కుమార్, కుమార్ నాయుడు, మోహన్ రాజనాయుడు, రాజేందర్ నాయుడు, ఎస్ ఆర్ నాయుడు పాల్గొన్నారు.

## తాము అవినీతి చేసినట్లు నిరూపిస్తే ప్రమాణానికైనా సిద్ధమే

### - అధికార గర్వంతో మాట్లాడితే మూల్యం చెల్లించుకోక తప్పదు - టిడిపి నాయకులకు వైసిపి కౌన్సిలర్లు సవాల్

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అధికార గర్వంతో విర్రవీగితే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని,మదనపల్లె మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు కేవలం ప్రజాధనాన్ని అభివృద్ధికి ఉపయోగించాలనే ఆలోచనతోనే మున్సిపాలిటీకి చెందిన జనరల్ ఫండును 40 కోట్లు తిరిగి తెప్పించాలని గౌరవంగానే అడగడం జరిగిందని వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు తెలిపారు.సోమవారం స్థానిక రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి మున్సిపల్ కౌన్సిలర్లు,పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లె పట్టణంలో సమస్యల పరిష్కారం కోసం కౌన్సిల్ లో చర్చించి తీర్మానించడం తమ బాధ్యత అని గుర్తుచేశారు.కౌన్సిల్ తీర్మానం చేసిన అభివృద్ధి పనులకు గత 18 నెలల కాలంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా భూమిపూజలు చేసి ప్రారంభోత్సవాలు చేస్తున్న తాను ఎక్కడ ప్రశ్నించిన దాఖలాలు కానీ,అడ్డుపడిన సందర్భం కానీ లేదని గుర్తు చేశారు.మదనపల్లి మున్సిపాలిటీలో పురప్రజలు కట్టిన పన్నులు 40 కోట్ల జనరల్ ఫండ్ కూటమి ప్రభుత్వం వాడు కోవడం జరిగిందని తిరిగి,ఆ నిధులను మున్సిపాలిటీ అభివృద్ధికి తెప్పించాలని కోరిన సమయంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా కౌన్సిల్ సభ్యుల సాక్షిగా తాము 400 కోట్లతో అభివృద్ధి చేయడానికి సిద్ధమని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తూ,ఆరోజు అభివృద్ధికి ఎమ్మెల్యే సహకరిస్తే సన్మానించడానికి సిద్ధమని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు.కాగా ప్రస్తుతం మున్సిపల్ కౌన్సిల్ కాల పరమితి మరో రెండు నెలల్లో ముగియనున్న నేపథ్యంలో ప్రజల గొంతుకు వినిపించి పుర ప్రజల మౌలిక సదుపాయాలు అభివృద్ధి పనులు పూర్తి చేయడం కోసం ప్రభుత్వం వాడుకున్న మున్సిపల్ జనరల్ ఫండ్ నిధులను తిరిగి తెప్పించాలని కౌన్సిల్లో వైస్ చైర్మన్ జింకా చలపతి అడగడం జరిగిందని,అయితే శాసనసభ్యులు షాజహాన్ బాషాను ఎక్కడా అగౌరవపరిచిన పరిస్థితి లేదన్నారు.ఎమ్మెల్యే మున్సిపల్ కౌన్సిల్ నందు ఎక్స్ ఆఫిసియో సభ్యులుగా ప్రవేశించి ఏడాది గడుస్తోందని,ఈ పరిస్థితుల్లో కౌన్సిల్ హాల్,కౌన్సిల్ సభ్యులందరితో కలిసి ఎమ్మెల్యే ఇచ్చిన హామీని నెరవేర్చమని గౌరవంగా అడిగామే కానీ తప్పుపట్టిన పరిస్థితి కాదన్నారు.ఎక్కడైనా అవమానకరంగా మాట్లాడి ఉంటే తాను రాజీనామాకు సిద్ధమని కౌన్సిలర్ ఖాజా ప్రకటించారు.తమ కౌన్సిల్ కాలంలో ఎక్కడ అవినీతికి



పాల్పడిన దాఖలాలు లేవని దీనిపై తరిగొండ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రమాణ స్వీకారానికి తాము సిద్ధమని కౌన్సిలర్ రాజేష్ ప్రకటించగా,మీరు గడిచిన 18 నెలల కాలంలో అవినీతి దూరంగా వున్నామని ప్రమాణం చేస్తారా అని ప్రశ్నించారు.తాము అసభ్యకరమైన పదజాలం వాడామనే చేసిన ఆరోపణలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని పేర్కొన్నారు.ముఖ్య మంత్రి మదనపల్లె జిల్లా చేస్తామని హామీ ఇస్తే,అది అమలు చేయకపోగా అన్నమయ్య జిల్లాను మాత్రమే కొనసాగిస్తూ జిల్లా కేంద్రంగా మాత్రమే మదనపల్లి ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.మదనపల్లి జిల్లాను అధికారికంగా ప్రకటిస్తే టిడిపి నాయకుల కాళ్లు కడిగి,నెత్తిన నీళ్లు చళు కుంటామన్నారు.ప్రస్తుతం మదనపల్లి పట్టణంలో గతంలో ఉన్న దానికి భిన్నమైన సంస్కృతి,సంప్ర దాయాలను తీసు కొస్తున్నారని ఇది వారి పార్టీకి ప్రజలకు మంచిది కాదని హితవు పలికారు.తాము ఎక్కడ కానీ పార్టీ గురించి గానీ నాయకుల గురించి గానీ పొరపాటుగా మాట్లాడలేదని,ఎమ్మెల్యే మరియు ఆ పార్టీ నాయకులు వ్యంగ్యంగా మాట్లాడి ఆరోపణలు చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూర్ ఆజాం,కౌన్సిలర్లు ఖాజా,రాజేష్,షబానా,సుగుణ ఆంజనేయులు,రేణుక,వెంకట శివారెడ్డి,రామిశెట్టి శివయ్య,శ్రీనివాసులు,ప్రసాద్ బాబు,పాల్ చంద్రశేఖర్,ఎస్వి రమణ,మహిళా నాయకురాలు మేరీ,జయశ్రీ రెడ్డి,నాగమణి,వైఎస్ఆర్సిపి నాయకులు రఫీ,చరణ్,శ్యామల,అమ్మజాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక స్పృహ,దేశభక్తిని పెంపొందించుకోవాలి

కురబలకోట,మేజర్ న్యూస్ : అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం యొక్క సాంస్కృతిక వైవిధ్యాన్ని,సమాజ సేవకు కట్టుబడి ఉండాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఆయన దేశభక్తి మరియు జాతీయత కంటే ఎక్కువగా దేశాన్ని దృఢంగా పునరుత్థానించడానికి విద్య,సాంకేతికత మరియు ఆత్మనిర్భరత వంటి అంశాలపై కూడా స్పష్టమైన అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బయట వివిధ కళాశాలలో నిర్వహించిన వివిధ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు సర్టిఫికెట్ మరియు జ్ఞాపికతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో




కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ గౌస్ బాషా,డీన్స్,హెచ్వోడీస్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన బోరును ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ



చిన్నమండెం,మేజర్, న్యూస్ : అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం కలిబండ గ్రామ పంచాయతీ పరిధిలోని కొల్లావండ్లపల్లెలో ప్రజల తాగునీటి అవసరాల కోసం ఏర్పాటు చేసిన నూతన బోరు బావిని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి శ్రీమతి హరితమ్మ సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించాలన్నదే మంత్రి గారి లక్ష్యమని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. వేసవి దృష్ట్యా ఎక్కడా నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని ఆమె పేర్కొన్నారు. తమ గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను గుర్తించి వెంటనే బోరు వేయించినందుకు గ్రామస్థులు మంత్రి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నమండెం మండల ప్రెసిడెంట్ మూగి రెడ్డప్ప, పెద్దిరెడ్డి , అక్రమ్ ఖాన్,రాజు, కలిబండ గ్రామ అధ్యక్షుడు హరి ,రఘునాథ, ప్రభాకర్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తాళ్ళపాకలో ఘనంగా గణతంత్ర వేడుకలు



రాజంపేట రూరల్,మేజర్ న్యూస్; గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాజంపేట మండలం, తాళ్లపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు శివ రామ్ ప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ న్యాయవాది,ఏపీ న్యాయ వృత్తి దారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు బీజేపీ నాయకులు శ్రీ తోట శ్రీనివాస ధీరజ్ మరియు పాలిటెక్నిక్ కాలేజ్ ఎక్స్ ప్రిన్సిపల్, తాళ్లపాక గ్రామ పెద్దలు ఉద్దండం సుబ్రమణ్యం ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొదట త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి, ఉపాధ్యాయులు, ముఖ్య అతిథులు మరియు విద్యార్థిని విద్యార్థులు ప్రసంగాలు చేసిన అనంతరం జానపద మరియు దేశ భక్తి గేయాలకు విద్యార్థినీ విద్యార్థులు నృత్యాలు చేయడం జరిగింది. అనంతరం దాతల సహకారంతో కొంతమంది పేద విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించడం జరిగింది, వివిధ కార్యక్రమాల్లో మొదటిగా నిలిచిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. చివరిగా ప్రత్యేక ఆహ్వానితులైన ఉద్దన్నం సుబ్రహ్మణ్యం కి మరియు తోట ధీరజ్ కి పాఠశాల యాజమాన్యం చిరు సన్మానం చేయడం జరిగింది.

## ఉత్తమ సేవా అవార్డు అందుకున్న సీఐ



ములకలచెరువు , మేజర్ న్యూస్: ములకలచెరువు సర్కిల్ పరిధిలో విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరచడంతో పాటు ఉత్తమ సేవలు అందించిన సీఐ వెంకటేశులు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ నిశాంత్ కుమార్,ఎస్పీ ధీరజ్ కునుబిల్లి చేతుల మీదుగా సీఐ వెంకటేశులు సోమవారం మదనపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకలలో ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో భాగంగా సామాన్యుల సేవకు ప్రాధాన్యం ఉంటుందని ఈ సందర్భంగా సూచించారు.

## చిన్న మండేంనకు 3, ప్రశంసపత్రాలు



చిన్న మండేంమేజర్, న్యూస్ : 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జూనియర్ సహాయకులుగా పనిచేయుచున్న శ్రీ పి.నాగేంద్ర ప్రసాద్ గారికి జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది. మరియు వి.రతన్ కుమార్ వెల్ఫేర్ ఢ ఎడ్యుకేషనల్ సహాయకులు చిన్నమండెం- 1 సచివాలయం వారికి మరియు వి.ఉషారాణి గ్రామ హార్టికల్చర్ సహాయకురాలు బోడిరెడ్డిగారిపల్లి గ్రామ సచివాలయం వారికి శ్రీయుత జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా పొందడం జరిగింది. సందర్భంగా అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జూనియర్ సహాయకులుగా పనిచేయుచున్న శ్రీ పి.నాగేంద్ర ప్రసాద్ గారికి జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది. మరియు వి.రతన్ కుమార్ వెల్ఫేర్ ఢ ఎడ్యుకేషనల్ సహాయకులు చిన్నమండెం- 1 సచివాలయం వారికి మరియు వి.ఉషారాణి గ్రామ హార్టికల్చర్ సహాయకురాలు బోడిరెడ్డిగారిపల్లి గ్రామ సచివాలయం వారికి శ్రీయుత జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా పొందడం జరిగింది. సందర్భంగా అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జూనియర్ సహాయకులుగా పనిచేయుచున్న శ్రీ పి.నాగేంద్ర ప్రసాద్ గారికి జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది. మరియు వి.రతన్ కుమార్ వెల్ఫేర్ ఢ ఎడ్యుకేషనల్ సహాయకులు చిన్నమండెం- 1 సచివాలయం వారికి మరియు వి.ఉషారాణి గ్రామ హార్టికల్చర్ సహాయకురాలు బోడిరెడ్డిగారిపల్లి గ్రామ సచివాలయం వారికి శ్రీయుత జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా పొందడం జరిగింది.

## నూరుల్లా ఇస్లాం రాష్ట్ర అధినేత అబ్దుల్ సుహాన్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్; ఒంటిమిట్ట మండల పరిధిలోని మలకాటుపల్లి క్రాస్ వద్దగల మదరస నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నూరుల్లా ఇస్లాం రాష్ట్ర అధినేత అబ్దుల్ సుబహాన ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేరళ రాష్ట్రానికి చెందిన డాక్టర్ పి అలికుట్టీస్ ఆయుర్వేద మరియు మోడరన్ హాస్పిటల్ కొట్టాకల్ కు చెందిన వైద్యులైన చీఫ్ ఫిజీషియన్ డాక్టర్ పి రహమతుల్లా, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పి శిబతుల్లా, సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ ఎన్ అహషన్ నిహద్, కె అబ్దుల్ రెహమాన్, కె హెచ్ షఫీవు రెహమాన్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు తొలుత త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి పతాకం వందనం గావించారు. వారు మాట్లాడుతూ ఒంటిమిట్ట మండల పరిధిలోని మదరసానందు గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనడం తమకంతో సంతోషంగా ఉందని అన్నారు. క్వారీ అబ్దుల్ సుబహాన్ పేదలకు ఆయుర్వేద వైద్యాన్ని అందించుతూ, దానితోపాటు ఆర్థికంగా సహాయ సహకారాలను కూడా అందించడం తమకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. కేరళలో ఉన్న తమ హాస్పిటల్ కి వచ్చి ఎవరైనా వైద్యమును చేయించుకోవచ్చని వారు పేదలకు సూచించారు. క్వారీ అబ్దుల్ సుబహాన్ మాట్లాడుతూ అల్లా అనుగ్రహతో ప్రతినెల పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉన్నామని అన్నారు. తాము నిర్మించిన ఆయుర్వేదము మరింత ఉన్నది చెందినట్లయితే మరికొంతమందికి సహాయ సహకారాలు అందించే అవకాశం ఉందని అన్నారు. కడపలో నిర్వహించిన ఇస్తిమా సూపర్ సక్సెస్ అయిందని పది నుండి 15 లక్షల వరకు భక్తులు హాజరయ్యారని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇమాములు, మౌజములు, కుల మతాలకు అతీతంగా పేదలు పాల్గొన్నారు.

## వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డికి ప్రశంసా పత్రం



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : విభిన్న ప్రతిభావంతులు,వృద్ధుల సేవలో అహర్నిశలు తరిస్తున్న వెలుగు సంస్థ సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డిని ఉత్తమ సేవా ప్రశంసా పత్రం వరించింది.77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా బీటి కళాశాల మైదానంలో జరిగిన కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెలుగు సంస్థ ద్వారా అందిస్తున్న సేవలను ప్రత్యేకంగా ప్రశంసించారు.భవిష్యత్తులో ఈ సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు.అనంతరం ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సమాజ సేవపై ఉన్న మక్కువే తనను ఈ స్థాయికి తీసుకొచ్చిందన్నారు.ప్రశంసా పత్రం అందుకోవడం ఆనందంగా ఉందని,ఇది తన బాధ్యతను మరింత పెంచిందన్నారు.ఇదే స్ఫూర్తితో పనిచేసి దాతల సహకారంతో వెలుగు సేవలను మరింత విస్తృతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.అనంతరం ప్రత్యేక ప్రతిభావంతులకు అధికారుల చేతుల మీదుగా ఉపకరణాలను అందజేశారు.అదేవిధంగా వెలుగు సంస్థ ఏర్పాటు చేసిన స్టాల్స్ అధికారులు సందర్శించి ప్రత్యేకంగా ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ,ఎస్పీ ధీరజ్ కునుబిల్లి,సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



కలికిరి మేజర్ న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను కలికిరి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కలికిరి మండలంలో సైనిక్ స్కూల్, ఐటిబిపి, బిఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్ మిలిటరీ శిక్షణ కేంద్రంలో, కలికిరి మార్కెట్ యార్డ్ లో చైర్మన్ మాలతి, డైరెక్టర్ శ్రీనివాస్ వర్మ, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, హార్టికల్చర్ కళాశాల ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మి, అగ్రికల్చర్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్, బీసీ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల, కలికిరి తాసిల్దార్ కార్యాలయం తాసిల్దార్ హరికుమార్, ఎంపీడీవో భానుమూర్తి రావు, కలికిరి పోలీస్ స్టేషన్ సిఐ రామచంద్రయ్య, శ్రీనివాస డిగ్రీ కళాశాలలో, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ సదానంద రెడ్డి ఆధ్వర్యంలో, ఆదిస్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ ఆదినారాయణ రెడ్డి, తపస్యస్కూల్ రామాంజులు నాయుడు ఆధ్వర్యంలో, ప్రభుత్వ కళాశాలలో జెండా ఎగురవేసి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ రచించిన రాజ్యాంగమును ప్రతి ఒక్కరు గౌరవించాలని సూచించారు.

## ఉత్తమ విద్యుత్ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు...



తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలో (ఎస్ పి డీసీఎల్) ఇరువురు విద్యుత్ శాఖ ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఇరువురికి ప్రశంసా పత్రాలు దక్కాయి. సోమవారం మదనపల్లె జిల్లా కార్యాలయంలో విద్యుత్ శాఖలో రైతులకు,వినియోగదారులకు అందించిన సేవలు, సకాలంలో బిల్లుల చెల్లింపులు పలు సేవలందించినందుకు గాను కుక్క రాజు పల్లి ఏఎల్ఎం అమీన్, ముద్దలదొడ్డి జేఎల్ఎం శ్రీకాంత్ లకు విద్యుత్ శాఖ డిఈ గంగాధర్ ప్రశంస పత్రాలు అందజేశారు. వారిని ఏఈ సురేంద్ర, లైన్ ఇన్స్పెక్టర్లు భాస్కర్, నాగరాజు, లైన్మెన్ శంకర, నాగేంద్ర, ఆయాజ్, నవాజ్,ఇంతియాజ్, నాగేంద్రబాబు, శేషు, కాలేశా, రమేష్, సురేష్, ప్రవీణ్, రాజశేఖర్ విద్యుత్ సిబ్బంది ,మండల స్థాయి అధికారులు, అధికార పార్టీ నాయకులులు అభినందించారు.

# మాజీ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి జన్మదిన వేడుకలు



నందలూరు మేజర్ న్యూస్; మాజీ ఎమ్మెల్యే , విప్ ,మాజీ టీటీడీ బోర్డు మెంబర్ మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం నకు మండల పరిషత్ అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. . మండల కో ఆప్షన్ సభ్యులు కరిముల్లా ఖాన్ (కలీం )అధ్వర్యంలో జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయం లో మరియు అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి వరదలు వచ్చిన కారణంగా కలిగిన విపత్తును వారి ఎమ్మార్కెఆర్ ట్రస్ట్ సంస్థ ద్వారా ప్రజలను ఆదుకున్నారు. రాజంపేట నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో తోడ్పాటు చేశారని ఇందులో భాగంగానే హాస్పిటల్ల అభివృద్ధి, నందలూరు నుండి మటపంపల్లికి మంచినీటి లైన్ సోమశిల బ్యాక్ వాటర్, ఒంటిమిట్ట టీటీడీలో కలవడం నందలూరు మండలంలో బీసీ హాస్టల్ ప్రతిపాదన మరియు 17 ఎకరాయల స్థల కేటాయింపు , నందలూరు మండలం ఉర్దూ స్కూల్ బై ఫెరికేషన్లో పదో తరగతి వరకు అనుమతులు మంజూరు చేయడం, నాగిరెడ్డిపల్లె జడ్పీ స్కూల్ ప్రాంగణంలో గర్ల్స్ కాలేజ్ కు అనుమతులు తీసుకురావడం సౌమ్యనాథ స్వామి ఆలయం ను టిటిడిలో కలవడం రైతులకు విద్యుత్ అంతరాయం తో ఇబ్బందులు కలగకుండా 24 గంటల ఫ్రీక్వెంట్ లైన్ ప్రతిపాదన మరియు అమల, ఆయన చేసిన తనకు తెలిసిన సేవా మరియు అభివృద్ధి కార్యక్రమాలు కొన్ని చెప్పానని , మల్లికార్జున్ రెడ్డి రాజకీయ మరియు అభివృద్ధి ప్రక్షాళకుడిగా నిర్వర్తించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏజీపి షమీముల్లా ఖాన్, మండల వైఎస్సార్సీపీ మహిళా అధ్యక్షురాలు పల్లె మాధవి లత, బీసీ నాయకులు తుమ్మల శ్రీధర్ గౌడ్ , కాంట్రాక్టర్ సోమిశెట్టి ప్రభాకర్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు శుభాన్, నాని, మైనుద్దీన్ కాకి చంద్ర, షాజహాన్, కరిముల్లా, శ్రీవాణి, లక్ష్మీదేవి, షారు, వహాబ్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీవిద్యారణ్య గురుకులం పాఠశాలలో గణతంత్ర వేడుకలు



కలకడ మేజర్ న్యూస్ : కలకడ శ్రీవిద్యారణ్య గురుకులంలో రిపబ్లిక్ డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి, చైర్మన్ వీరమ నాయుడు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు. తర్వాత పి.ఈ.టీ స్నేహ ఆధ్వర్యంలో పెరెడ్(కవాతు) నిర్వహించి, అబ్బురపరిచే పిరమిడ్ విన్యాసాలు చేయించడం జరిగింది.పిల్లలు అందరూ కూడా దేశభక్తి గేయాలు ఆలపించి, డ్యాన్స్ మాస్టర్ ఆయేషా ఆధ్వర్యంలో నృత్యాలు చేయడం జరిగింది.పిల్లలకు స్వీట్స్ పంచి పెట్టడం జరిగింది, గణతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడలలో పిల్లలకు మెడల్స్,సర్టిఫికెట్లు అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిల్లలు వివిధ రకాల వేషధారణలో అలరించారు,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




తంబళ్లపల్లె, మేజర్ న్యూస్: తంబళ్లపల్లె మండలంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. కోర్టులో మెజిస్ట్రేట్ ఉమర్ ఫరూక్, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శ్రీనివాసులు,పోలీస్ స్టేషన్లో ఎస్సై అనిల్ కుమార్, ఎమ్మార్సీలో ఎంఈఓ త్యాగరాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, సిహెచ్ శ్రీ లో మెడికల్ ఆఫీసర్ తేజస్వి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ హేమంత్ కుమార్,సచివాలయంలో కార్యదర్శి శ్రీనివాసరావు, పలు కార్యాలయాలు, విద్యాసంస్థలలో సంబంధిత అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ శ్యామల కోటిరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, కో ఆప్షన్ మెంబర్ జమాల్ బాషా, ఎంఈఓ త్యాగరాజు, సి సి కత్తి నరసింహులు, ఎఈఓసురేష్, ఎంపీటీసీలు సరోజమ్మ, కరీం, ఎమ్మెస్ ప్రెసిడెంట్ రామ లక్ష్మమ్మ, టిడిపి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంశాపత్రం అందుకున్న కలకడ సర్కిల్ ఇన్స్పెక్టర్,ఎస్సై, కానిస్టేబుల్.



కలకడ మేజర్ న్యూస్; గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను కలకడ సర్కిల్లో పనిచేస్తున్న సిఐ,ఎస్ఐ,కానిస్టేబుల్ లు సోమవారం ప్రశంసాపత్రం అందుకున్నారు.వారి వృత్తి ధర్మంలో భాగంగా అందించిన సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందించారు.గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ సిఐ లక్ష్మన్నకు ఎస్ఐ రామాంజులు కానిస్టేబుల్ హరి లకు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు,ఉద్యోగులు, రాజకీయ నాయకులు వారికీ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పనిచేసి కలకడ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ఉత్తమ సేవలందిస్తామని చెప్పారు.

# అన్నమయ్య జిల్లా కలెక్టర్ సార్... మా భూమిని మాకు ఇప్పించండి



పీలేరు మేజర్ న్యూస్ : పీలేరు మండలానికి చెందిన కళ్ళు కనపడని దివ్యంగురాలు లక్ష్మీదేవి, ఆమె భర్త వేణుగోపాల్ చెయ్యిలేని దివ్యాంగుడు ఆత్మహత్య చేసుకుంటామంటూ జిల్లా ఉన్నతాధికారులకు వేడ్కోలు.....అన్నమయ్య జిల్లా పీలేరు మండలం దొడ్డిపల్లి గ్రామం చిన్నగాండ్లపల్లికి చెందిన బయ్యమ్మ, వెంకటస్వామి కి ముగ్గురు పిల్లలు ఉన్నారు. వీరిలో అబ్బాయి గత కొంత కాలం క్రితం మరణించడం జరిగింది.అదేవిధంగా బయమ్మ వెంకటస్వామి కొంతకాలం క్రితం మరణించడం మరణించారు.ఇక వారి కుటుంబానికి ఇద్దరు ఆడపిల్లలే మిగిలారు. వీరిలో లక్ష్మీదేవి దివ్యాంగురాలు, అదేవిధంగా ఆమె భర్త దివ్యాంగుడు. అది గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 1029/15 నందు ఒక ఎకరా భూమి వీరి కుటుంబానికి కలదు. గత కొంతకాలం క్రితం ఈ దివ్యాంగుల కుటుంబానికి తెలియకుండా లక్ష్మీదేవి చెల్లెలు సావిత్రి దగ్గర మీ అమ్మకు పెన్షన్ తీసిస్తామని సంతకం తీసుకొని, చిన్న గాండ్లపల్లిచెందిన రెడ్డమ్మ ,నాగయ్య అనే వ్యక్తులు వారికి ఎలాంటి ఆధారాలు లేకున్నా కూడా పీలేరు రెవిన్యూ సిబ్బంది రెడ్డమ్మ పేరుతో ఆ ఒక ఎకరా భూమిని ఆన్లైన్ చేయడం జరిగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా చిత్తూరు రాయచోటి మదనపల్లి ఉన్నతాధికారుల దగ్గరకు వెళ్లి తమ తల్లిదండ్రుల భూమిని కావాలంటూ వేడుకున్నప్పటికీ ఫలితం లేకపోయింది. సోమవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆ యొక్క దివ్యాంగులు లక్ష్మీదేవి ఆమె భర్త కలెక్టర్ కార్యాలయానికి వచ్చి తమకు అన్యాయాన్ని మీడియాకు వెల్లడించడం జరిగింది. గతంలో పలుమార్లు జిల్లా కలెక్టర్ కార్యాలయాలు మండల తాసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగినప్పటికీ ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెడ్డమ్మ నాగయ్య కుమారుడు మా పైన దౌర్జన్యం చేసి మీకు భూమికి ఎలాంటి సంబంధం లేదంటూ మా దివ్యాంగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారు కన్నీరు మున్నీరయ్యారు.

# సీనియర్ నాయకులు అతికారి వెంకటయ్య మరణం పార్టీకి తీరని లోటు



సిద్దవటం మేజర్ న్యూస్ : సీనియర్ జనసేన నాయకులు అతికారి వెంకటయ్య మరణం జనసేన పార్టీకి తీరని లోటని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మండలకేంద్రమైన సిద్దవటం దిగువపేట ఆకులవీధిలోని ఆయన స్వగృహంలో సోమవారం జనసేన సీనియర్ నాయకులు అతికారి వెంకటయ్య మృతి పట్ల పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ సంతాపం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలకు పైబడి కృషి, పట్టుదలతో ధైర్యవంతుడిగా రాజకీయ పరంగా తనదైన శైలిలో మంచి నాయకునిగా గుర్తింపు పొందారన్నారు. పేద ప్రజల కష్టాలు తీర్చే నేతగా అతికారి చెరగని ముద్ర వేసుకున్నారు. 63 సంవత్సరాల చిన్న వయస్సులోనే ఆయన మరణించడం చాలా బాధాకరమైన విషయమన్నారు. ఆయన మన ముందు భౌతికంగా లేనప్పటికీ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన సోదరుడు అతికారి కృష్ణ ఆయన కుమారుడు అతికారి దినేష్ లు కృషి చేస్తారన్నారు. రాయలసీమ ప్రాంతంలో ప్రముఖ వ్యాపారవేత్తగా, రాజకీయ నాయకుడిగా అంచలంచలుగా ఎదిగి అందరి ఆధరాభిమానాలు చూరగున్నారని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్ధిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాజంపేట పార్లమెంట్ సమన్వయకర్త అతికారి కృష్ణ, జనసేన రాజంపేట అసెంబ్లీ సమన్వయకర్త అతికారి దినేష్, అతికారి వెంకటయ్య సోదరులు అతికారి వెంకట సుబ్బయ్య, చిన్న వెంకటయ్య, కడప జిల్లా అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఛాంబర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య, చలపాటి చంద్ర, టీడీపీ సీనియర్ నాయకులు పుత్తా రామచంద్రయ్య, సిద్దవటం సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య, జనసేన మండల నాయకులు మహబూబ్ బాషా (బాబి), గౌస్ బాషా, విజయ్, గంగయ్య, జనసేన చేనేత వికాస రాష్ట్ర కార్యదర్శి రాటాల రామయ్య పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..




ములకలచెరువు,మేజర్ న్యూస్: ములకలచెరువు మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రదీప్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో హరి నారాయణ ,పోలీస్ స్టేషన్ ఎస్సై ప్రతాప్ ,ఎస్ఇబి స్టేషన్, ప్రభుత్వ ఆసుపత్రి, వ్యవసాయ శాఖ కార్యాలయం స్రవంతి,ఎంఈఓ కార్యాలయం ఎన్ వెంకటరమణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పి కృష్ణారెడ్డి, ఆదర్శ పాఠశాల కవిత,ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రవేట్ పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఎగరవేసి, జెండా వందన సమర్పణ చేసి.అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలలో సర్పంచులు మరియు సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టుకున్నారు.ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ 1950 జనవరి 26న భారతదేశము గణతంత్ర దినోత్సవం అవతరించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలను స్మరించుకొని నివాళులర్పించుకోవాలన్నారు. మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, స్వాతంత్ర్యములు ఎందరో సమరయోధుల ఆత్మార్పణ ఫలమన్నారు.ఈ స్వేచ్ఛ, స్వాతంత్రాలు ఉపయోగించుకుని ప్రజలందరూ, శాంతి, సౌభ్రాతృత్వాలుతో జీవిస్తూ, దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు.విద్యార్థినీ, విద్యార్థులు, ర్యాలీగా వచ్చి, సంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తిని పెంపొందించాయి. పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ములకలచెరువు భగత్ సింగ్ ఆటో యూనియన్ తరపున జెండా వందనం చేసి ఆటో డ్రైవర్ల తరపున అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు పాలగిరి సిద్ధప్ప మైనార్టీ నాయకుడు అగ్రహారం జహీర్ ఆటో యూనియన్ అధ్యక్షుడు మాభాష,ఉపాధ్యక్షుడు రఫీ,సైదులు సెక్రెటరీ కట్టుబడి మస్తాన్, రియాజ్, మహేష్,చాను రాళ్లపల్లి బావాజీ, మస్తాన్, మమ్మద్, ఫక్రుద్దీన్,శ్రీనాథ్,రఫీ,సీతయ్య, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా
మంగళవారం 27 జనవరి 2026

## విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రామాయణ పోటీ పరీక్షలు




కలికిరి మేజర్ న్యూస్ : విద్యా వికాస్ సేవా సమితి పేరుతో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రామాయణ పోటీ పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ పరీక్షల్లో తపస్య స్కూల్, అదిస్ ఇండియన్ పబ్లిక్ హై స్కూల్,సిద్దార్థ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లోని విద్యార్థులు ఎంత ఉత్సాహంగా పాల్గొని, ఉత్తమ స్థానాల్లో నిలిచారు. 198 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయగా 70 శాతం మంది విద్యార్థులు ూ గ్రేడ్ సాధించారు. పరీక్షల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రాలు అందించారు. అలాగే విశ్వహిందూ పరిషత్ సంస్థ తరపున పాఠశాల యాజమాన్యానికి తెలుగు అధ్యాపకులకు సన్మానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సామాజిక సమరసత కన్వీనర్ చింతపర్తి మహేష్ జిల్లా విశేష సంపర్క ప్రముఖ సత్యనారాయణ రావు, జిల్లా గోరక్ష ప్రముఖ హరినాథ ప్రతాప్ రాజు, నితిన్, సిబ్బాల కిషోర్ పాల్గొన్నారు.

## స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృత్వం సామాజిక పరివర్తనే రాజ్యాంగ లక్ష్యం



పెద్దమండ్యం,మేజర్ న్యూస్ : భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో స్థానిక పెద్దమండ్యం మండలం అంబేద్కర్ సర్కిల్ నందు గల ప్రాథమిక పాఠశాల నందు జెండా ఎగరవేసి అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ముత్యాల మోహన్ మాట్లాడుతూ అన్యాయం,దోపిడీ,సంఘర్షణ పీడన,వేదనలతో ముక్కలు చెక్కలైపోయిన వర్తమాన సమాజానికి కులము,మతము,వర్గము, ప్రాంతము,జాతి,లింగము బేధ భావం లేకుండా పౌరులందరికీ మానవ హక్కులు,అభివృద్ధి అవకాశాలు,శాంతియుత సహజీవనము కల్పించేది.భారత రాజ్యాంగమని,భారత రాజ్యాంగం ప్రపంచ చరిత్రలో అతి పెద్ద సామాజిక విప్లవ లక్ష్యాలను సాధించేందుకు రూపొందించిన గొప్ప సామాజిక వడంబడికి పత్రమని,కుల,మత,వర్గ,లింగ ప్రాంత జాతి పుట్టుక ప్రాంతం వివక్ష లేకుండా పౌరులందరికీ సమానత్వపు హక్కులు (ఆర్టికల్ 14 నుండి 18 వరకు) స్వాతంత్ర్య హక్కులు (ఆర్టికల్ 19 నుండి 22 వరకు) దోపిడీని ఎదిరించే హక్కు (ఆర్టికల్ 23 24) మత స్వేచ్ఛ హక్కు (ఆర్టికల్ 25 నుండి 28 వరకు సాంస్కృతిక విద్యా హక్కు (ఆర్టికల్ 29,30) కల్పిస్తూ ఈ రాజ్యాంగ హక్కులను పరిరక్షించుకునేందుకు గుండెకాయ లాంటి ఆర్టికల్ 32 కూడా రాజ్యాంగం మనకు అందించిందని ఈయన పేర్కొన్నారు.అంతేకాకుండా బౌద్ధం ప్రబోధించిన స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం సామాజిక,ఆర్థిక,రాజకీయ న్యాయ సూత్రాలను రాజ్యాంగ పీఠికలో చేర్చడం భారత రాజ్యాంగ కీర్తి ప్రతిష్టలు ఎంతో తారస్థాయిలో ఉండాయని ఈయన పేర్కొన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1950 జనవరి 26వ తేదీన భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులు ఎంతో కృషితో ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని భారతదేశ ప్రజలకు అందించారని ఈ రాజ్యాంగం అనుకూలంగా దేశ రాష్ట్ర పాలకులు పరిపాలిస్తే ప్రపంచంలోనే భారతదేశ ఎంతో అభివృద్ధి చెందిన దేశంగా ఎదుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సివి రమణ,బాబు,విద్యార్థులు,భారతీయ అంబేద్కర్ సేన మండల నాయకులు ఆంజనేయులు, ధర్మ,ప్రకాష్, వేమయ్య, చిన్నప్ప, నాగేంద్ర,సూరి,గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## నరవకాటిపల్లి గ్రామ సచివాలయంలో రెపరెపలాడిన జాతీయ జెండా



ఒంటిమిట్ట, మేజర్ న్యూస్; ఒంటిమిట్ట మండలం, నరవకాటిపల్లి గ్రామ సచివాలయం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో నరవకాటిపల్లి గ్రామ సర్పంచ్ లక్ష్మి నరసమ్మ, వెంకటరెడ్డి, సెక్రటరీ దినేష్ కలిసి జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో ఒంటిమిట్టమండల టీడీపీ మైనార్టీ అధ్యక్షుడు ఎస్. గఫార్ రహిమాన్, మండల ఎస్సి సెల్ అధ్యక్షుడు వి. నరసింహులు, యం. రవిశంకర్, బి. నాగరాజు, వి. వెంకట సుబ్బయ్య ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఓబులపతి,వార్డ్ సభ్యురాలు రాజేశ్వరి సచివాలయం సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం రోజున కోర్ట్ సిబ్బంది రక్తదానం



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణం లోని జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ సిబ్బంది 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం కోర్ట్ సూపరింటెండెంట్ రాఘవేంద్ర ఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి రక్తనిధి లో రక్తదానం చేశారు.స్వాతంత్ర్య సమరయోధులు మరియు దేశభక్తి స్ఫూర్తితో కోర్ట్ సిబ్బంది రక్తదానం చేయడం అభినందనీయం అని స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు వారిని అభినందించారు.

## రూరల్ సిఐ కు ఒకే రోజు రెండు పురస్కారాలు



ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: గత ఏడాది ఉగాది సందర్భంగా పోలీస్ డిపార్ట్మెంట్ లో నిర్వర్తించిన విశిష్ట సేవలను గుర్తించి ప్రొద్దుటూర్ రూరల్ సిఐ యం,నాగభూషణ్ కు రాష్ట్ర ప్రభుత్వం "సేవా పథకం" ప్రకటించగా, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా గౌరవ పురస్కారం ను సోమవారం సిఐ అందుకున్నారు. అదేవిధంగా వివిధ రకాల సేవలకు గుర్తింపుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మరియు జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని కూడా సిఐ అందుకొని అందరి చేత శభాష్ అనిపించుకున్నారు.

## పరిశ్రమల శాఖలో శంకర్ సేవలకు లభించిన గుర్తింపు



మదనపల్లె,మేజర్ న్యూస్ : పరిశ్రమలశాఖలో 13 ఏళ్లుగా ఉద్యోగం చేస్తూ పరిశ్రమలు స్థాపించడానికి కృషి చేసిన ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ శంకర్ బెస్ట్ ఎంప్లాయి అవార్డుకు ఎంపికయ్యారు.పారిశ్రామిక వేత్తలకు అందుబాటులో ఉంటూ సకాలంలో వారి యొక్క పనులను పూర్తిచేసి పరిశ్రమలు రావడానికి ఎంతో కృషిచేసిన దేవర శంకర సోమవారం జిల్లా కేంద్రం మదనపల్లెలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవా పురస్కారాన్ని కలెక్టర్ నిషాంత్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు.అవార్డు అందుకున్న శంకర్ దేవరను తోటి ఉద్యోగులు,పారిశ్రామిక వేత్తలు,ప్రముఖులు,స్నేహితులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని,భవిష్యత్తులో మరింత పట్టుదలతో పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు.

## టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులతో ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే



మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరు టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షులను, పట్టణ టిడిపి అధ్యక్షుడును ప్రకటించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్.. లిమైదుకూరు పట్టణ అధ్యక్షుడుగా దాసరి బాబు నియామకం. మైదుకూరు మండల అధ్యక్షుడిగా ఎం. భీమయ్య నియామకం.. దువ్వూరు మండల అధ్యక్షుడుగా బోరెడ్డి రమణారెడ్డి నియామకం. బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్షుడుగా చెన్నుపల్లి సుబ్బారెడ్డి నియామకం. ఖాజీపేట మండల అధ్యక్షుడుగా తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి నియామకం. లిచాపాడు మండల అధ్యక్షుడుగా యాపరాల వెంకట సుబ్బారెడ్డి నియామకం. అధ్యక్షులతో ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్.చాపాడు మండల టిడిపి నాయకుడు అన్నవరం సుధాకర్ రెడ్డి కి మంచి పదవి కల్పించాలన్న ఉద్దేశంతోనే మరొకరికి అవకాశం కల్పించామన్న ఎమ్మెల్యే. తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ప్రజా సమస్యలను పరిష్కారం చేయడంలో అధ్యక్షులు కృషి చేయాలని తెలిపిన ఎమ్మెల్యే.

## సుండుపల్లెలో గణతంత్ర దినోత్సవం



సుండుపల్లి మేజర్ న్యూస్ : 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సుండుపల్లి మండల ఎంపీడీవో ఆఫీస్ నందు ఎంపీపీ రాజమ్మ మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు , రాష్ట్ర కార్యదర్శి చప్పిడి రమేష్ నాయుడు, ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, కూటమి నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత పౌరులందరికీ సమాన హక్కులు కల్పిస్తూ ప్రతీ ఒక్కరి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ రూపొందించుకున్న రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజే ఈ గణతంత్ర దినోత్సవం అని, భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా... ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు, పంచాయితీల సెక్రటరీలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థుల నవ్వుల్లో మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ వెలుగు



చాపాడు మేజర్ న్యూస్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కడప జిల్లా చాపాడు మండలం పెద్ద చియపాడు గ్రామంలోని జెడ్?పి హెచ్ హైస్కూల్? లో "మే ఐ హెల్ప్ యూ" ఫౌండేషన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పది తరగతి విద్యార్థులకు శానిటరీ ప్యాడ్స్, పెన్లు, పెన్సిల్స్, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణరావు మాట్లాడుతూ "విద్యార్థులే దేశ భవిష్యత్తు. వారికి సహాయం చేయడం అంటే దేశానికి సేవ చేయడమే" అన్నారు. అలాగే యువత సేవాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఫౌండేషన్ సభ్యులు టౌన్ ప్రెసిడెంట్ సుభాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, ఈశ్వర్ వర్ధన్ రెడ్డి, సత్య, పవిత్ర, పాపిశెట్టి వెంకట లక్షుమ్మ, సుమన్ బాబు, సురేష్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.
పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఫౌండేషన్ సేవాస్ఫూర్తిని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. సేవను పండుగలా మార్చిన "మే ఐ హెల్ప్ యూ" ఫౌండేషన్ ఈ కార్యక్రమం ప్రజల హృదయాలను తాకింది.

## జాతీయ నాయకుల ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

### - కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణా రెడ్డి



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : జాతీయ నాయకుల ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగం రామకృష్ణా రెడ్డి పేర్కొన్నారు.సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆయన త్రివర్ణ పతాకానికి వందనం చేశారు.ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర సంగ్రామంలో అన్నిర్గాల వారు తమదైన పాత్ర పోషించారన్నారు.స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన సమరయోధులను స్మరించుకోవాలన్నారు.భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర అమోఘమని కొనియాడారు.ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అప్పట్లో దేశ ప్రజలలో ఉత్తేజాన్ని నింపారన్నారు.స్వాతంత్ర్య అనంతరం రాజ్యాంగ నిర్మాణంలో క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు.దేశం అన్నరంగాల్లో అద్వితీయమైన ప్రగతి సాధించాలంటే తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు.

## నేడు పాస్టరమ్మల ఆత్మీయ సహవాసం





కడప టౌన్, మేజర్ న్యూస్: నగరంలోని తెలుగు గంగ దగ్గర ఉన్న సి.పి.ఆర్ కాలనీ లోని జీసస్ గాస్పల్ చర్చిలో మంగ్లవా రం ఉదయం 9:30 గంటలకు పాస్టరమ్మల ఆత్మీయ సహవాసం అనే ఆధ్యాత్మిక సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు పాస్టర్ ఫిలిప్,పాస్టరమ్మ ఎం.ఎస్తేర్ రాణి లు తెలిపారు.ఇందులో వాక్యోపదే కులుగా సిస్టర్ సుధా బాలరాజు, కర్నూలు కు చెందిన సిస్టర్ ఎ. ప్రశాంతి లు పాల్గొంటారని చెప్పారు.పాస్టరమ్మల ఆధ్యాత్మిక అభివృద్ధి,దైవ సేవకునికి సహకరించే సూత్రాలు టూబైటూ ఫెలోషిప్ ద్వారా అద్భుత విజయాలు పొందుట , అద్భుతమైన సాక్షాలు, ఉజ్జీవ స్తుతి ఆరాధన ఉంటుందన్నారు. కావున పాస్టర్ అమలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై ప్రభు యేసుక్రీస్తు మెండైన దీవెనలు పొందాలని వారు కోరారు. మరిన్ని వివరాలకు 6305598934 అనే సెల్ నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు

## అన్ని వ్యవస్థల కన్నా సుప్రీం భారత రాజ్యాంగం



కడప టౌన్, మేజర్ న్యూస్:- నగరంలోని ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి భారత రత్న డాక్టర్ భీమ్ రావు అంబెడ్కర్ చిత్ర పటానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎన్.రాజా, రాష్ట్ర నాయకులు ఎదురూరు బాబు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారన్నారు. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారని చెప్పారు.ప్రపంచ దేశాలు గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అందించిన బి.అర్. అంబెడ్కర్ ను అందరం స్మరించుకోవాలని కోరారు. ఈరోజు పౌరులందరు సమాన హక్కులు కలిగి ఉన్నారంటే అంబెడ్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే సాధ్యమని తెలిపారు. పౌరులందరు దేశ సేవ చేయాలని దేశ సార్వభౌమాధికారం కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొట్టం సుబ్బారావు జిల్లా అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షులు కె,వెంకటసుబ్బయ్య, పైయింటి సునీల్ కుమార్ నగర అధ్యక్షులు, రిల్లోల గంగాధర్,కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుక

### రెవెన్యూ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ - తహసీల్దార్ శ్రీవాణి



వల్లూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రెవిన్యూ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీవాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ భారతదేశం గణతంత్ర దేశంగా అవతరించిన ఈ రోజు ప్రతి భారతీయుడికి అత్యంత గర్వకారణమైన రోజు అని తెలిపారు, దేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజు ప్రజాస్వామ్య విలువలను గుర్తు చేసుకునే రోజుగా నిలిచిందని అన్నారు, భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించడంతో పాటు స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం వంటి విలువలను ప్రజల్లో నాటిందని పేర్కొన్నారు, రాజ్యాంగాన్ని గౌరవిస్తూ విధులు నిర్వర్తించినప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేయాలని సూచించారు, ప్రజల హక్కులను కాపాడటంతో పాటు చట్టాల పట్ల గౌరవం కలిగి ఉండాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మండల సర్వే అధికారి సుబ్బన్న, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సందీప్, ఏఎస్ఐ ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## ఉత్తమ ఉపాధ్యాయరాలుకు కలెక్టర్ చే సన్మానం



ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: ఉపాధ్యాయ శాఖలో సేవలు అందించినందుకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు ప్రొద్దుటూరు పట్టణంలోని లింగారెడ్డి నగర్ స్కూలు ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎస్ జవహర్ మున్నీర్ కు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం కడప కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి చేతుల మీదుగా సన్మానించడం జరిగింది. ఈ ఏడాది రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలు గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ బాబు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల చేతుల మీదుగా అవార్డు తీసుకుని ప్రతిభ చాటిన జవహర్ మున్నీర్ తన సేవలు గుర్తించి తనను సంబంధిత అధికారులు సన్మానం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టరు చెరికూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ నిధీ మీనా, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ లకు గౌరవప్రదమైన అభినందనలు తెలిపారు.

## ప్రజలందరికీ 77వ గణతంత్ర శుభాకాంక్షలు తెలిపిన. ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రజలందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. రాజ్యాంగం స్వేచ్ఛతో పాటు ప్రతి పౌరుడికి న్యాయం, సమానత్వం, గౌరవం కల్పించిందని గుర్తుచేస్తూ, ప్రజాస్వామిక, గణతంత్ర, లౌకిక, సామ్యవాద, సార్వభౌమ దేశంగా భారతదేశం ప్రగతి పథంలో దూసుకెళ్లాలని ఆకాంక్షించారు. అందుకు ఆధారమైన రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26 న దేశ ప్రజలందరికీ గొప్ప పండుగ అని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడం, సమ్మిళిత అభివృద్ధిని వేగవంతం చేయడం, జాతీయోద్యమ నాయకులు, రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ, ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రాజ్యాంగ నిర్మాతల దార్శనికతకు, గణతంత్రాన్ని తీర్చిదిద్దిన త్యాగమూర్తులకు ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి నివాళు లర్పిస్తూ, యోధుల ఆకాంక్షలకు అనుగుణంగా దేశ సేవకు పునరంకితమవుదామని పిలుపునిచ్చారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కమలాపురం మేజర్ న్యూస్ : భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో న్యాయమూర్తి మధుసూదన్ రావు జాతీయ జెండా ఎగురవేసే వందనం సమర్పించారు అదేవిధంగా తాసిల్దార్ కార్యాలయావరణంలో తాసిల్దార్ శివరాం రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయావరణంలో ఎంపీడీవో కేజియా ఆధ్వర్యంలో నగర పంచాయతీ కార్యాలయంలో చైర్పర్సన్, మార్పురి మేరి, నగర కమిషనర్ ప్రహ్లాద ఆధ్వర్యంలో మరియు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగరవేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం 1947 ఆగస్టు 15న బ్రిటీష్ పాలన నుండి స్వాతంత్ర్యం పొందినప్పటికీ, మనకంటూ ఒక సొంత చట్టం, ఒక రాజ్యాంగం ఏర్పడింది 1950 జనవరి 26న. ఆ రోజునే మన దేశం పూర్తిస్థాయి 'గణతంత్ర రాజ్యంగా' అవతరించింది. అందుకే ప్రతి ఏటా ఈ రోజును మనం ఎంతో గర్వంగా జరుపుకుంటాం. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలో రూపొందించబడిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం. ఇది కేవలం ఒక పుస్తకం కాదు.. కోట్లాది భారతీయుల స్వేచ్ఛ, సమానత్వం మరియు న్యాయానికి సజీవ సాక్ష్యం. కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రతి పౌరుడికి సమాన హక్కులను కల్పించిన గొప్ప పత్రం మన రాజ్యాంగం. గణతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాదు.. బాధ్యతలు కూడా! దేశాభివృద్ధిలో మన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయి. నేటి యువత శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణిస్తూ, అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలి. దేశ సరిహద్దుల్లో కాపలా కాసే సైనికులకు, దేశానికి వెన్నెముకైన రైతులకు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న శాస్త్రవేత్తలకు ఈ సందర్భంగా మనం సెల్యూట్ చేద్దాం. మన దేశాన్ని ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా నిలబెడతామని, రాజ్యాంగ విలువలను కాపాడుతామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.

## కే ఎల్ ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 77వ గణతంత్ర వేడుకలు



చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : స్థానిక కే ఎల్ ఎం మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో జాతీయ జెండాను కందుల రాజేశ్వరి ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, స్వాతంత్ర పోరాటంలో ప్రాణాలు అర్పించిన ఎందరో త్యాగధనులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులు ప్రతి పౌరునికీ సమానంగా అందాలని ఆకాంక్షించారు. దేశ పురోగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. రత్నమ్మ తన ప్రసంగంలో, భారత్‌ను అభివృద్ధి చెందుతున్న దేశం నుంచి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. అంతకుముందు జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థినుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం డిప్లొమా విద్యార్థినులు నిర్వహించిన పిరమిడ్ విన్యాసాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమం ముగింపులో అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో కళాశాల అన్ని శాఖల విభాగాధిపతులు, బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## అంబేద్కర్ విగ్రహ వద్ద ఘనంగా గణతంత్ర దినోత్సవ జెండా వందనం



కలసపాడు మేజర్ న్యూస్ కలసపాడు నందు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద 77 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జండా వందనం అర్పించిన దళిత సంఘాలు కమ్యూనిస్టులు పోలీసులు పాల్గొని జండా వందనం ఘనంగా జరుపుకున్నారు ఈ దినోత్సవ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద పండ్లు బిస్కెట్లు పంపిణీ చేసి ప్రజలకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో దళిత నాయకుడు దాసరి జాన్ బాబు యేసురత్నము అంబేద్కర్ వైఎస్ఆర్సిపి నాయకుడు పగిడి తామస్ సిపిఎం సునీల్ కుమార్ గురయ్యా సిపిఐ నాగర్ వల్లి జెండా ఆవిష్కరించిన పోలీస్ హెడ్ కానిస్టేబుల్ నాగార్జున తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణుల ఐక్యతే లక్ష్యం



లింగాల మేజర్ న్యూస్: పులివెందుల నియోజకవర్గ పరిధిలోని లింగాల మండలంలో విశ్వకర్మ విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణుల ఐక్యత సంక్షేమం సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంఘం ఉపాధ్యక్షుడు మద్దిలేటి ఆచారి ప్రధాన కార్యదర్శి మహేష్ ఆచారి లు అన్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణుల సమస్యలను అగమధ్యంతోనే పరిష్కరించుకుందాం అన్నారు సంఘం తరఫున చేసే సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని ఉద్దేశంతో సంఘం సభ్యత్వం నమోదు చేపట్టిందన్నారు. విశ్వబ్రాహ్మణ కుటుంబాలను ప్రత్యక్షంగా కలుసుకొని సంఘం లక్ష్యాలు భవిష్యత్తు కార్యక్రమం గురించి సభ్యత నమోదు కార్యక్రమంలో వివరించడం జరుగుతుందన్నారు. విశ్వబ్రాహ్మణులందరూ ఐక్యంగా ఉంటేనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు మన సంప్రదాయాలు వృత్తులు సంస్కృతిని కాపాడుకుంటూ యువత విద్యా ఉపాధి రంగాల్లో ముందుకు వెళ్లాలన్నారు కార్యక్రమంలో సంఘం పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా 77 వ గణతంత్ర వేడుకలు



ఎర్రగుంట్ల మేజర్ న్యూస్ :గణతంత్ర దినోత్సవ వేడుకలను పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఘనంగా నిర్వహించారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శోభన్ బాబు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటరమణయ్య, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ శేష ఫణి, పోలీస్ స్టేషన్ లో సిఐ విశ్వనాథరెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారిని సుజనకుమరి, ప్రభుత్వాసుపత్రిలో సూపర్వైజర్ ఓబులేసు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందుగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ నాయకత్వంలో ఎందరో చేసిన త్యాగాలు మనందరికీ స్ఫూర్తిదాయం కావాలన్నారు. దేశం నలమూలా ఎంతో సంబరంగా జరుపుకుంటున్న 77వ గణతంత్ర దినోత్సవ సంబరాలలో ప్రతి పౌరుని మదిలో దేశభక్తి నింపుతుందన్నారు. ఈ స్వాతంత్రం ఉద్యమంలో మహనీయులతో పాటు అనేక లక్షల మంది ప్రజల త్యాగం ఉన్నదన్నారు ఈ సందర్భంగా వారంతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు.

## కేంద్ర ప్రభుత్వం తెచ్చిన వి.బి.జి.రాంజీ స్కీమ్ ను వెంటనే రద్దు చేయాలి

### కలసపాడు లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల నిరసన



కలసపాడు; మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీపేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో నరేంద్ర మోడీ ఎన్డీఏ ప్రభుత్వం రద్దుచేసి అదే స్థానంలో కోట్ల మందికి హామీ లేకుండా గ్యారెంటీ అనే అంశాన్ని కాలరాసి,జాతిపిత మహాత్మా గాంధీ పేరు స్థానంలో జి రాంజీ పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగు తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సగిలి గురవయ్య ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఉదయం కలసపాడు లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భోగి మంటలలో వి.బి.జి రాంజీ స్కీమ్ ను వ్యతిరేకిస్తూ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సగిలి గురువయ్య మాట్లాడుతూ 2005 ఉపాధి హామీ చట్టం అమలు జరిగిన చోట గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనతో పాటు, సామాజిక న్యాయం, ఆర్థిక స్వాతంత్రం తోపాటు భూస్వామ్య వర్గాలతో బేరమాడే శక్తి పేదలకు కల్పించింది. లక్షలాది ఎకరాల పేదల భూమీ అభివృద్ధి. జరిగింది కరోనాసమయములో దేశమంతా చిన్న భిన్నమైన గ్రామీణ ఉపాధి హామీ చట్టం కోట్లాది మందికి ఉపాధి చూపించి అన్నం పెట్టింది. ఆంధ్రప్రదేశ్ లో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించింది.ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి ఆ చట్టంలోని కీలకమైనటువంటి అంశాలు గ్యారెంటీ మరియు 90:10 ని రద్దుచేసి రాష్ట్రాలకు భారం పడేలా 40% నిధులు ఖర్చు పెట్టాలని మరియు 73, 74 పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలు లేకుండా పని హక్కును కాలరాస్తూ జి రాంజీ చట్టం చేయడం కోట్లాదిమంది పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది కాబట్టి 2005 మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న చట్టాన్ని యధా విధంగా అమలు చేసి ఆ చట్టాన్ని మరింత బలం చేస్తూ కుటుంబానికి రెండు వందల రోజులు పని కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని నూతనంగా తెచ్చిన జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామనివారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు గుడిమే సుదర్శన్, హుస్సేన్ వలి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ విలువలను కాపాడుతూ ఉత్తమ పౌరులుగా ఎదగాలి - కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: ప్రతి విద్యార్థి రాజ్యాంగ విలువలను కాపాడుతూ క్రమశిక్షణ కలిగి బాధ్యతాయుతమైన ప్రవర్తనతో ఉత్తమ పౌరులుగా ఎదగాలని స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బంద్రెడ్డి చక్రపాణిరెడ్డి వెల్లడించారు. సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే పాఠశాల ప్రాంగణంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశానికి ఒక దిశానిర్దేశక దీపం లాంటిదని, రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ సేవలను గుర్తు చేశారు. దేశ సమగ్రాభివృద్ధిలో విద్య కీలక పాత్ర పోషిస్తోందని, నేటి విధ్యార్థులే రేపటి దేశ నాయకులని అన్నారు. అంతేకాకుండా పాఠశాల డైరెక్టర్ బంద్రెడ్డి చైతన్య రెడ్డి మాట్లాడుతూ గణతంత్రం అంటే కేవలం హక్కులు మాత్రమే కాదని, బాధ్యతతో దేశాభివృద్ధికి మన వంతు పాత్ర పోషించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయని వివరించారు. దేశభక్తి ప్రసంగాలు, దేశ ఐక్యతను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు విశేషమైన ప్రశంసలు అందుకున్నాయి. వివిధ అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విధ్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



వేంపల్లె మేజర్ న్యూస్: ఆర్జియూకేటీ పరిధిలోని ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విజయ కుమార్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్ కార్యక్రమానికి ఎంపికైన పదిమంది విధ్యార్థులను సన్మానించారు. బంగారు పతకం సాధించిన విధ్యార్థిని ని ప్రత్యేకంగా అభినందించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్యాపకులు రమణారెడ్డి, ఓబయ్య, షంషాద్ బేగం ఆధ్వర్యంలో విద్యార్థులు పలు విన్యాసాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ డా.రవికుమార్, అకాడమిక్ డీన్ రమేష్ కైలాస్, ఐక్యూఏసి కోఆర్డినేటర్లు కొండారెడ్డి, కోటేశ్వరి, స్టూడెంట్ వెల్ఫేర్ వెంకటేష్, ఆర్థిక అధికారి జీ.రమేష్ తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



పులివెందుల మేజర్ న్యూస్: 77వ గణతంత్ర వేడుకలను పులివెందుల పట్టణంలో ఘనంగా నిర్వహించారు వైయస్సార్సీపి క్యాంప్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్. వైస్ చైర్మన్ హాఫీజ్ వైఎస్ఆర్సిపి పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్ రాష్ట్ర నూర్ భాషా సంఘం మాజీ అధ్యక్షుడు ఓతురు రసూల్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అలాగే గణతంత్ర దినోత్సవ సందర్భంగా కోర్టు సూపర్ ఇంటెండెంట్ రాఘవేంద్రఆధ్వర్యంలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి ఆస్పత్రిలోని రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేశారు స్వాతంత్ర సమరయోధుల దేశభక్తి స్ఫూర్తితో కోర్టు సిబ్బంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. అలాగే ముద్దనూరు రోడ్ లోని ఏపీ కార్ల జినోమిక్స్ ఏఆర్ఎల్ న్యాటెక్ బయోసెన్స్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఏపీ కార్ల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. జేఎన్టీయూ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్ విష్ణు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు పులివెందుల డిఎస్పి కార్యాలయంలో డిఎస్పి మురళి నాయక్ జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు అలాగే అర్బన్ పోలీస్ స్టేషన్లో సిఐ సీతారామరెడ్డి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో సిఐ హాజీవలి. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కృష్ణమూర్తి ఆర్ అండ్ బి గృహంలో ఆర్ అండ్ బి ఈ మాధవి పులివెందుల బ్రాంచ్ కెనాల్ ఆర్డబ్ల్యూఎస్ ఐసిడిఎస్ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే పులివెందుల మండల పరిధిలోని నల్లపురెడ్డి పల్లె బ్రాహ్మణపల్లి రోడ్డు లోని నాగుల కట్ట వద్ద దినోత్సవ సందర్భంగా జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సిపి సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి కో ఆప్షన్ మెంబర్ చంద్రమౌళి కార్తీక్ రవి సోపాల వీర కనక తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ మార్కెట్ యార్డులో ఘనముగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




కమలాపురం మేజర్ న్యూస్ : నగర పంచాయతీ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ నందు 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా వందన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం కమిటీ అధ్యక్షులు యస్. రాఘవరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. మరియు స్థానిక టిడిపి కార్యాలయం నందు వాసుదేవ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినది ఈ సందర్భంగా అధ్యక్షులు రాఘవరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన హక్కులు, బాధ్యతలు, దేశ ఐక్యత మరియు సమగ్ర అభివృద్ధి దిశగా ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి యస్. వరప్రసాద రెడ్డి, కార్యాలయ సిబ్బంది, కమిటీ సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.

## వాడవాడల గణతంత్ర వేడుకలు



పులివెందుల మేజర్ న్యూస్: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు లోని శ్రావణ్ సూపర్ మార్కెట్ వద్ద నిర్వాహకులు శ్రీనివాసరెడ్డి రేణుక బ్యాటరీ ప్రసాద్ కనక శ్రీనివాసులు డేనియల్ బాబు మహిళలు ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి గణతంత్ర దినోత్సవ ఘనంగా జరుపుకున్నారు అనంతరం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే నూర్ భాషా సంఘం వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షుడు ఓతూరు రసూల్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.

## దుద్దె వెంకటసుబ్బయ్య నేత్రదానం ఇద్దరు అంధులకు చూపు



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల పట్టణం పార్నపల్లి రోడ్ లోని దుద్దె వెంకటసుబ్బయ్య (90 సంవత్సరాలు) మరణించడం తో ఆయన కుమారుడు పుల్లయ్య,కుమార్తె అంజనాదేవి,కోడలు కుమారి, అల్లుడు మధుసూదన్,మనవళ్లు మణికంఠ,భరత్, మనవరాళ్లు నాగ మంజుల, శ్రీవల్లి లు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో అనంతపురం చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ డి వై కుళ్లాయప్ప నేత్ర సేకరణ కేంద్రం టెక్నీషియన్ రాఘవేంద్ర తో కలిసి మృతురాలి ఇంటి వద్ద పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపినట్లు రాజు తెలిపారు.ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు నేత్రదానం పై ప్రతి కుటుంబం అవగాహన కలిగి 9966509364 కి సంప్రదించాలని ఆయన కోరారు.నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షణ అందరి బాధ్యత



వేంపల్లె మేజర్ న్యూస్: భారత రాజ్యాంగం పవిత్రమైన గ్రంథమని, భారతీయులందరికీ శ్రీరామ రక్ష అని, దీనిని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. 77వ భారత గణతంత్ర దినోత్సవాన్ని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. తులసిరెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అన్నారు. అలాగే రాజ్యాంగ బాధ్యతలు, హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డా.సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్నాథరెడ్డి, రవీంద్రారెడ్డి, వెంకటేషు, శ్రీనివాసులు, నామా వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఆశా కార్యకర్తగా ప్రశంస పత్రం



కలసపాడు, మేజర్ న్యూస్ : రిపబ్లిక్డే సందర్భంగా కడప డిఎంహెచ్ ఓ కార్యాలయంలో కలసపాడు మండలం కలసపాడు గ్రామ ఆశా కార్యకర్త జి రాజేశ్వరి జిల్లా వైద్యాధికారి నాగరాజు చేతుల మీదుగా ఉత్తమ ఆశా కార్యకర్తగా ప్రశంసా పత్రం అందుకున్నారు. దీంతో పద్మావతిని మండల మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ శైలజ, డాక్టర్ కంభం పాటి సాయి తేజ అభినందించారు. ప్రతి ఆశ కార్యకర్త ఆమెలా కష్టపడి పనిచేస్తే ఇలాంటి ప్రశంసలు అందుకుంటారని కోరుకుంటున్నామని డాక్టర్ శైలజ డాక్టర్ సాయి తేజ తెలిపారు.

## వల్లూరు పోలీస్ స్టేషన్లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుక

### జాతీయ జెండా ఆవిష్కరించిన - ఎస్సై శివ నాగిరెడ్డి






వల్లూరు మేజర్ న్యూస్ : వల్లూరు పోలీస్ స్టేషన్లో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా వల్లూరు ఎస్సై శివ నాగిరెడ్డి పోలీస్ సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి జెండాకు వందనం సమర్పించారు, ఈ సందర్భంగా ఎస్సై శివ నాగిరెడ్డి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం అనేది భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన చారిత్రాత్మక రోజుని గుర్తు చేశారు, 1950 జనవరి 26న దేశానికి స్వయం పాలనతో కూడిన రాజ్యాంగం అమలులోకి వచ్చిందని, అదే రోజున భారత్ సంపూర్ణ గణతంత్ర దేశంగా అవతరించిందని వివరించారు, రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులు కల్పించడమే కాకుండా, విధులు కూడా నిర్దేశించిందని పేర్కొన్నారు, దేశ సమగ్రత, ఐక్యత, శాంతి భద్రతలను కాపాడడంలో పోలీసుల పాత్ర కీలకమని, అదే సమయంలో ప్రజలు కూడా చట్టాన్ని గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు, రాజ్యాంగ విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించినప్పుడే దేశం మరింత ముందుకు సాగుతుందన్నారు, అనంతరం అక్కడికి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులను సన్నిహితంగా పలకరించి, వారికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, చిన్నారులకు చాక్లెట్లు పంచి వారితో మమేకమై సంతోషం వ్యక్తం చేశారు, విద్యార్థులే దేశ భవిష్యత్తని, చిన్న వయస్సు నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, రాజ్యాంగంపై అవగాహన కలగాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లు ప్రసాద్, విజయలక్ష్మి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి పాలన



వేంపల్లె మేజర్ న్యూస్: సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రంలోని టిడిపి కూటమి పాలన కొనసాగుతుందని టిడిపి వేంపల్లె మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. సోమవారం పులివెందుల రోడ్డులోని చర్చిలైన్ సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నట్లు తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో రోడ్లు అధ్వానంగా తయారైన పట్టించుకునే పాపాన పోలేదన్నారు. వీటిని సరిచేస్తూ తమ ప్రభుత్వం కొత్త రోడ్లు మంజూరు చేసి పనులు మొదలు పెట్టినట్లు వెల్లడించారు. పనులు కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా శరవేగంగా చేపట్టినట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అభివృద్ధే తమ పాలన ధ్యేయమని వివరించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రామమునిరెడ్డి, ఉపాధ్యక్షుడు వీరభద్ర, వేంపల్లె పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, నాయకులు రామగంగిరెడ్డి, మహమ్మద్, డక్కారమేష్, మడక శ్రీను, తిప్పారెడ్డి, శివమోహన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, యాసిన్, గంగాధర్ రెడ్డి, పిపి చెంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భారత దేశ భక్తుల త్యాగం వల్ల రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు



కలసపాడు మేజర్ న్యూస్: భారత రాజ్యాంగం పార్లమెంట్ లో ఆమోదించిన ఈ రోజును రిపబ్లిక్ దినోత్సవం గా గణ తంత్ర దినోత్సవం జరుపు కుంటున్నామని కలసపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా!!. శైలజ డా!!. సాయి తేజ తెలిపారు. ముందుగా జాతీయ జెండా ఆవిష్కరించి అనంతరం గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. గత నాలుగు రోజులుగా పీ. హెచ్.సీ లో పలు రకాల గేమ్స్ వైద్య సిబ్బందితో పోటీలు నిర్వ హించారు.ఈ పోటీలల్లో వైద్యులు పాల్గొని బహు మతులు అందుకోవడం విశేషం.ఈ పోటీల,పరుగు పందెం,లెమన్ స్పూన్, స్కిప్పింగ్ , మ్యూజికల్ చైర్స్, అంత్యాక్షరి, టగ్ ఆఫ్ వార్, ముగ్గుల పోటీలలో పాల్గొని గెలు పొందిన వారికి మొదటి, రెండవ, మూడవ బహుమతులు వైద్యుల చేతుల మీదుగా సి.హెచ్.ఓ. సీనియర్ అసిస్టెంట్ బాలాజీ అందజేశారు. ఈ కార్య క్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి వెంకట సుబ్బమ్మ, సీనియర్ అసిస్టెంట్ బాలాజీ , హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, వైద్య సిబ్బంది ఏం.హెచ్.పీ లు, ఏ ఎన్ ఎం,లు ఆశవర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్రగుంట్ల అధికారులకు ఉత్తమ సేవా అవార్డులు




ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ : దేశ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కడపలో జరిగిన వేడుకలో ఎర్రగుంట్ల కు చెందిన పలువురు అధికారులు ఉత్తమ సేవ పురస్కారాలను జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఎర్రగుంట్ల అర్బన్ సీఐ విశ్వనాథరెడ్డి, ఎస్సై నాగ మురళి లతోపాటు మున్సిపల్ కమిషనర్ శేష ఫణి కూడా ప్రత్యేక ప్రశంసా అవార్డులను స్వీకరించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా తాము అందుకున్న పురస్కారాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఇలాంటి అవార్డులు తమకు ప్రోత్సాహకరంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. కాగా ఎర్రగుంట అధికారులకు అవార్డులు లభించడం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందిస్తున్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం కడప జిల్లా పెద్ద చియపాడు గ్రామంలోని జెడ్?పి హెచ్ హైస్కూల్?లో "మే ఐ హెల్ప్ యూ" ఫౌండేషన్ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పది తరగతి విద్యార్థులకు శానిటరీ ప్యాడ్స్, పెన్లు, పెన్సిల్స్, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణరావు మాట్లాడుతూ "విద్యార్థులే దేశ భవిష్యత్తు. వారికి సహాయం చేయడం అంటే దేశానికి సేవ చేయడమే" అన్నారు. అలాగే యువత సేవాస్ఫూర్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఫౌండేషన్ సేవాస్ఫూర్తిని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. సేవను పండుగలా మార్చిన "మే ఐ హెల్ప్ యూ" ఫౌండేషన్ ఈ కార్యక్రమం ప్రజల హృదయాలను తాకింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు టౌన్ ప్రెసిడెంట్ సుభాన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, ఈశ్వర్ వర్ధన్ రెడ్డి, సత్య, పవిత్ర, పాపిశెట్టి వెంకట లక్షుమ్మ, సుమన్ బాబు, సురేష్, ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూర్ రూరల్ సిఐ కు ఒకే రోజు రెండు పురస్కారాలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: గత ఏడాది ఉగాది సందర్భంగా పోలీస్ డిపార్ట్మెంట్ లో నిర్వర్తించిన విశిష్ఠ సేవల ను గుర్తించి ప్రొద్దుటూర్ రూరల్ సిఐ యం,నాగభూషణ్ కు రాష్ట్ర ప్రభుత్వం సేవా పథకం ప్రకటించగా, గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా గౌరవ పురస్కారం సిఐ అందుకున్నారు. అదేవిధంగా వివిధ రకాల సేవ లకు గుర్తింపుగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని కూడా సిఐ అందుకొని అందరి చేత శభాష్ అనిపించుకున్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశ సేవ చేయాలి --- ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో విద్యార్థులు దేశ సేవ చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి సూచించారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని దొరసాని పల్లె గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దొరసానిపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ అరవ ఈశ్వరమ్మ, విద్యా కమిటీ చైర్మన్ రబ్బా సుబ్బలక్షుమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సాంబశివారెడ్డి, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చుల పుల్లయ్య, నంద్యాల ఆనంద్ భార్గవ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై.యస్ జబీబుల్లా, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, కమాల్ బాషా, మాజీ సర్పంచ్ పాతకోట భాస్కర్ రెడ్డి, బొర్రా రామాంజనేయులు, మాడెం సుధాకర్ రెడ్డి, కడప రామిశెట్టి, అరవ మునివర, శీపాల శివయ్య, నరాల విజయభాస్కర్ రెడ్డి, శీపాల శివ, చంద్రాయుడు, అరవ రాజా, వరద సుధాకర్, వరద శివ, బోనం గురివి రెడ్డి, సింగరయ్య, అరవ రమేష్, అగస్త వెంకటేష్, రబ్బా బ్రహ్మయ్య, శ్రీరాములు, సారెడ్డి రఘునాథ్ రెడ్డి, సాంబశివారెడ్డి, నాగయ్య, పాణ్యం సురేంద్ర, గుర్రం వెంకటసుబ్బయ్య, పాణ్యం పెద్ద వెంకట సుబ్బయ్య, వద్ది ఓబులేసు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి కార్యాలయంలో : 77వ గణతంత్ర దినోత్సవం సంధర్భంగా స్థానిక నెహ్రూరోడ్డు ఎమ్మెల్యే కార్యాలయం నందు సోమవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎంతో మంది త్యాగమూర్తుల ఫలితం మనకు ఈ స్వాతంత్ర్యం వచ్చిందని సమరయోధులను స్మరించుకున్నారు. అనంతరం గాంధీరోడ్డు లోని గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి స్మరించు కున్నారు. ఈ



కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య, మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి, మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, రాజుపాలెం మాజీ జెడ్పిటిసి తోట మహేశ్వరరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, నాయకులు వద్ది బాలుడు, ఇవి సుధాకర్ రెడ్డి, బొగ్గుల సుబ్బారెడ్డి, ఘంటశాల వెంకటేశ్వర్లు, బేపారి జాకీర్ అహ్వామ్మద్ మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మండల, గ్రామ స్థాయి నాయకులు ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

పురపాలక కార్యాలయంలో : ప్రొద్దుటూరు పురపాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జెండా ఆవిష్కరించారు. అనంతరం గణతంత్ర దినోత్సవం సందర్భంగా మున్సిపల్ అధికారులకు ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి , అసిస్టెంట్ కమీషనర్ మంజునాథ్ గౌడ్, కౌన్సిలర్లు గాజుల శివజ్యోతి, కమాల్ భాష, జిలాన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ క్లబ్ వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలు



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: స్థానిక శ్రీరాములపేట లోని ప్రెస్ క్లబ్ వద్ద సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా మాజీ నాయబ్ సుబేదార్ తాడిగొట్ల వీర సుబ్బారెడ్డి, మాజీ సిపాయి కె. ఓబులేసు జెండా అవిష్కరించారు. అనంతరం వారితో పాటు ప్రొద్దుటూరు పాత్రికేయులు జెండా వందనం చేశారు. ఈ సందర్భంగా మాజీ సైనికులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీన అమలులోకి వచ్చి, భారత దేశం గణతంత్ర దేశంగా అవతరించిన రోజని, దేశానికి ఒక రాజనీతి పాలనా వ్యవస్థను రూపొందించి ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య విలువలతో కూడిన దేశంగా దశ దిశను మార్చి గణతంత్ర దేశంగా ఆవిష్కృతమైందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పాత్రికేయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే సంపూర్ణ స్వాతంత్రం

కడప టౌన్,జనవరి26 : కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు సోమవారం నిర్వహించారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి విజయ జ్యోతి పాల్గొని జండా వందనం చేసి జాతీయ గీతం ఆలపించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసుకొని సంపూర్ణ స్వాతంత్రం వచ్చి ఇప్పటికి 77 సంవత్సరాలు పూర్తయిందన్నారు. ఇప్పుడున్న బిజెపి ప్రభుత్వం చట్టాన్ని చేతిలోకి తీసుకొని భారత రాజ్యాంగ విలువలు లేకుండా బ్రిటిష్ పాలన తలపించేలా చేస్తుందన్నారు. తిరిగి కాంగ్రెస్ పార్టీ పాలన ను తెచ్చుకొని సంపూర్ణ స్వాతంత్రం సాధించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు సయ్యద్ గౌస్ పీర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుశీల్ , జిల్లా ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్ , రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రెటరీ రఫీక్ ఖాన్,



కాంగ్రెస్ నాయకులు వెంకటరమణారెడ్డ, హరి ప్రసాద్ ,జాబిర్ అలీ, సర్దారి భాష , శామీర్ హుస్సేన్, సిద్ధిక్, మహబూబ్ బాషా, సాధిక్ పాల్గొన్నారు

## కె.ఎస్.ఆర్.ఎమ్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ : కె.ఎస్.ఆర్.ఎమ్ ఇంజనీరింగ్ కళాశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ఫిజికల్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కళాశాల క్రీడా మైదానంలో ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా కళాశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు మార్చ్ పాస్ట్ నిర్వహించి జాతీయ జెండాకు గౌరవ వందనం చేశారు. అనంతరం గౌరవ అతిథి కె. బాల గంగాధర్ (డైరెక్టర్, తులసి ఎడ్?టెక్ ప్రైవేట్ లిమిటెడ్) జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కందుల మేనేజ్మెంట్ స్టడీస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగమణి మాట్లాడుతూ, అనేకమంది త్యాగధనుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వరాజ్యమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ.ఎన్. ప్రసాద్ మాట్లాడుతూ, భారతదేశం సాంప్రదాయాలకు మరియు ఆధునిక ప్రగతికి మధ్య అనుసంధానంగా నిలుస్తోందని పేర్కొన్నారు. గౌరవ ముఖ్య అతిథి కె. బాల గంగాధర్ మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవం ప్రజాస్వామ్య విలువలు, హక్కులు, బాధ్యతలను గుర్తుచేసుకునే దినమని అన్నారు.



దేశాభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని, నైతిక విలువలు, క్రమశిక్షణ, కృషితో యువత ముందుకు సాగితే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన డాక్టర్ చే. పాటి కుమార్, కళ్యాణ్ కుమార్ రూపొందించిన డైనమో టెక్నాలజీ ఆధారిత ఎలక్ట్రికల్ సైకిల్?ను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో గౌరవ అతిథి కె. బాల గంగాధర్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ.ఎన్. ప్రసాద్, మేనేజ్మెంట్ స్టడీస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నాగమణి, పీ.డీ. వంశీ, బోధనా మరియు బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వల్లూరులో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేసిన - ఎంపీడీవో రఘురాం
ప్రతి శాఖ కార్యాలయంలో దేశభక్తి ఉత్సాహం - అధికారులు, సిబ్బంది విస్తృత పాల్గొనింపు



**వల్లూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు, మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీడీవో రఘురాం జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీధర్ రామమూర్తితో పాటు మండల పరిషత్ సిబ్బంది పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు, అలాగే మండల విద్యాశాఖ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించగా, ఎంఈఓ-1 కరిముల్లా, ఎంఈఓ-2 విజయరెడ్డిలు జెండా ఆవిష్కరణ చేశారు, ఈ కార్యక్రమంలో విద్యాశాఖకు సంబంధించిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు, అగ్రికల్చర్ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో ఏఈఓ సుబ్బ నరసయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు, అనంతరం వెలుగు కార్యాలయం వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ఏపీఎం యామిని పూర్ణిమ జెండా ఆవిష్కరించి వేడుకలకు శోభను చేకూర్చారు, ఈ కార్యక్రమాలలో ఏపీఓ సుధారాణి, గోటూరు ఎంపీటీసీ రామకృష్ణారెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, మండల విద్యాశాఖ సిబ్బంది, అగ్రికల్చర్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, సీసీలు, ఉపాధి హామీ పథకం కార్యాలయ సిబ్బంది పాల్గొని జాతీయ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.

## సువిధ పాఠశాలలో వైభవంగా గణతంత్ర వేడుకలు



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** ముద్దనూరు పట్టణంలోని శ్రీ సువిధ విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ పాఠశాల కరస్పాండెంట్ మల్లీశ్వరి ఆధ్వర్యంలో జరిగిన ఈ గణతంత్ర వేడుకల్లో గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత రిటైర్డ్ లెక్చరర్ పుల్లారెడ్డి తోపాటు పలువురు ప్రముఖులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జండా ఆవిష్కరణ, అనంతరం జెండా వందన కార్యక్రమం జరిగింది. పలు రకాల కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. మండలంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.

## కూటమి ప్రభుత్వంతోనే రాజ్యాంగ ఫలాలు

టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి
చెత్త నుండి సంపద తయారు కేంద్రం వద్ద జెండా ఆవిష్కరణ



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** టిడిపి కూటమి ప్రభుత్వంతోనే ప్రజలకు రాజ్యాంగానికి అణుగుణంగా సంక్షేమ ఫలాలు సిఎం చంద్రబాబు అందజేస్తున్నారని వేంపల్లె టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక చెత్త నుండి సంపద తయారు కేంద్రం వద్ద ఎంపిడిఓ కుళాయమ్మ తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారత రాజ్యాంగ హక్కులు తదితర అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనారిటీ కన్వీనర్ తెలంగాణ వలి, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మై భారత్ కేంద్రలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి పౌరుడు నడుచుకోవాలని మై భారత్ జిల్లా యువజన అధికారి ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలాజీ నగర్ లోని మై భారత్ కేంద్ర కార్యాలయం నందు గణతంత్ర వేడుకలలో జెండాను ఎగరవే శారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఎంతో మంది మహానుభావుల ఫలితంగా మన దేశానికి స్వాతంత్రం రావడం జరిగిందన్నారు.భారతదేశంలో పూర్తి స్థాయి పరిపాలన రావడానికి 1950 జనవరి 26వ తేదీన రాజ్యాంగాన్ని ఆమోదించడం జరిగిందనన్నారు.రాజ్యాంగం మన దేశ పౌరులు అందరికీ ఒక దిశ దశ చూపించింది అని తెలిపారు. కార్యక్రమంలో మై భారత్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలి



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల పట్టణంలోని అంబకబల్లె రోడ్డు హెచ్డిఎఫ్సి బ్యాంక్ జ్యోతి హాస్పిటల్ సర్కిల్ వద్ద స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని వాహనాదారులు పాదచారులు కోరుతున్నారు. స్పీడ్ బ్రేకర్ లేకపోవడంతో వాహనాలు వేగంగా వస్తూ నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి అనేక మార్లు సంబంధిత అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతే గాని అధికారులు స్పందించరా అంటూ వాహనాదారులు పాదాచారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సర్కిల్లో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేస్తే కొంతవరకైనా ప్రమాదాలను తగ్గించుకోవచ్చని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## బి మఠం మండల టిడిపి అధ్యక్షునిగా రెండవసారి చెన్నుపల్లి సుబ్బారెడ్డి



**బ్రహ్మంగారి మఠం మేజర్ న్యూస్ :** మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ గారులి తనపై నమ్మకాన్ని ఉంచి రెండవసారి తనను బ్రహ్మంగారి మఠం మండల టిడిపి అధ్యక్షునిగా నియమించినందుకు మైదుకూరు శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్‌కు మరియు బి మఠం మండల టిడిపి నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు... బి మఠం మండల టిడిపి నాయకులకు కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండి పార్టీని మరింత బలోపితం చేసేందుకు తన వంతు సాయ శక్తుల కృషి చేస్తానని చెన్నుపల్లి సుబ్బారెడ్డి గారు తెలియజేశారు, ఈ కార్యక్రమం లో బి. మఠం మండల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## సీఐ నాగేష్ బాబుకు ఉత్తమ సేవా పురస్కారం



**ముద్దనూరు మేజర్‌న్యూస్:** ముద్దనూరు సిఐ నాగేష్ బాబుకు ఉత్తమ సేవ పురస్కారం లభించింది. విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించిన సిఐ నాగేష్ బాబుకు, 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా ఈ ఉత్తమ పురస్కారాన్ని స్వీకరించారు.

# టీటీడీ లడ్డులో ఎలాంటి కల్తీ లేదు

### దేవుడి పవిత్ర ప్రసాదాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం అనాగరికమైన చర్య.
### ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** టీటీడీ లడ్డులో ఎలాంటి కల్తీ లేదని సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం సీబీఐ సిట్ దర్యాప్తులో స్పష్టంగా తేలిన తరువాత, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డీసీ గోవింద రెడ్డి బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల టౌన్?లోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం 101 టెంకాయలు కొట్టడం ద్వారా తన అచంచలమైన భక్తిని, హిందూ ధర్మం పట్ల గాఢమైన గౌరవాన్ని వ్యక్తం చేశారు, దీనివల్ల ఆయన కేవలం భక్తిపూర్వక కార్యాచరణలోనే కాకుండా, గతంలో రాజకీయ ప్రయోజనాల కోసం తిరుమల లడ్డూకి కల్తీ నెయ్యి, జంతు కొవ్వు, ఫిష్ ఆయిల్ వాడినట్లు చేసిన దుష్ప్రచారాలన్నీ పూర్తిగా అసత్యమని, దేవుడి పవిత్ర ప్రసాదాన్ని కూడా రాజకీయ లబ్ధి కోసం వాడవద్దని, భక్తుల విశ్వాసం ఎప్పటికీ అజేయమని, సత్యం ఎల్లప్పుడూ ధ్రువంగా నిలుస్తుందని ప్రజలకు స్పష్టమైన సందేశం ఇవ్వగలిగారు.ఈ కార్యక్రమం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చాపాటి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హిందూ ధర్మం రాజకీయ ఆటబొమ్మ కాదని, పవిత్ర ప్రసాదంపై అసత్య ప్రచారం చేసినవారిపై ప్రజల తీర్పు తప్పనిసరిగా ఉంటుందని మరోసారి బలంగా తెలియజేశారు.ఈ పూజ కార్యక్రమం ద్వారా భక్తులు, పార్టీ నాయకులు, సామాజిక నాయకులు మరియు ప్రాంతీయ ప్రజలందరూ మిళితంగా పాల్గొని హిందూ ధర్మం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకునే అంశం కాదు, పవిత్ర ప్రసాదంపై అసత్య ప్రచారం చేయడం భక్తుల విశ్వాసంతో ఆడుకోవడం మాత్రమేనని,



ప్రజల అభిప్రాయంలో ఈ ఘటన సత్యానికి, ధర్మానికి, భక్తి గౌరవానికి ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ సీఎం భాష, రాజశేఖర్, కాశినాయన మండలం పార్టీ మండల అధ్యక్షుడు హనుమంత రెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్, ఉప సర్పంచ్ రుద్రవరం ప్రసాద్ ,రాష్ట్ర , జిల్లా, నియోజకవర్గ , మండలం అనుబంధం విభాగాల నాయకులు మరియు ఎంపీటీసీలు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, ఈశ్వరమ్మ, తులసి సురేష్, చిత్తగిరి ప్రణీత్ రెడ్డి, బైరెడ్డి జగదీశ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మహబూబ్ పీర, చెన్నా రాయుడు, గురప్ప, పెసల గణేష్, సాయి నారాయణ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడిగా సుబ్బారెడ్డి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ బ్రహ్మంగారిమఠం మండల అధ్యక్షునిగా చెన్నుపల్లి సుబ్బారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మైదుకూరులో ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాలుగు మండలాలకు అధ్యక్షులు ఎన్నుకున్నారు. గతంలో రెండుసార్లు మండల పార్టీ అధ్యక్షుడిగా కొనసాగి మంచి పేరు సంపాదించుకున్నాడు దీంతో కార్యకర్తల అభీష్టం మేరకు మరోసారి అధ్యక్షునిగా అవకాశం కల్పించారు. అక్కడే ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. అధ్యక్షుడిగా ఎన్నికైన సుబ్బారెడ్డిని పలువురు మండల నాయకులు అభినందించారు శాలువాలు పూలమాలతో సన్మానించారు మండలంలో పార్టీలోగ్రూపులు లేకుండా అందరినీ కలుపుకొని పార్టీ ప్రతిష్టతకు కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జునరెడ్డి సొసైటీ అధ్యక్షుడు సాంబశివరెడ్డి శివ సుధాకర్ ఇతర నాయకులు ఉన్నారు

# గణతంత్ర వేడుకలలో బద్వేల్‌లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు ప్రశంసా పత్రాలు





బద్వేల్ మేజర్‌న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వహించే ప్రభుత్వ అధికారులకు ప్రజలకు వారి పరిధిలో పరిష్కారమయ్యే పలు రకాల సమస్యలను ప్రజల నుండి వచ్చే వినతి పత్రాలను స్వీకరించి సత్వరమే వారి సమస్యలను పరిష్కరించడం పాటు రానున్న రోజులలో వారికి మరల ఇబ్బందులు గురికాకుండా ప్రత్యేక ప్రణాళికతో ప్రజలకు ప్రభుత్వపరంగా సేవలందించిన అందించినందుకు గాను గణతంత్ర వేడుకల సందర్భంగా జిల్లా పెరేడ్ గ్రౌండ్లో సోమవారం కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కడప జిల్లా ఎస్పీ వారి చేతుల మీదుగా బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి చంద్రమోహన్, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ,బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప బద్వేల్ మండల అభివృద్ధి అధికారి మల్లేశ్వరి, ఆర్టీసీ డిఎం నిరంజన్ ప్రభుత్వ అధికారులు అయిన వీరి సేవలను గుర్తించి ప్రశంసా పత్రలను వీరికి అందజేశారు అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు తమ వద్దకు వారి సమస్యల పరిష్కారం కొరకు కార్యాలయాలకు సందర్శించినప్పుడు ఆ సమస్యలపై దృష్టి సారించి వెను వెంటనే ప్రభుత్వ పరంగా పరిష్కరించే విధంగా అందించినందుకు ఉన్నత అధికారులు ప్రశంసా పత్రాలు అందజేయడం మరింత బాధ్యత పెంచిందని వారు ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం ప్రశంసా పత్రాలు పొందిన అధికారులు ఒకరు ఒకరు శుభాకాంక్షలు తెలుపు కున్నారు .





# భారత రాజ్యాంగం అమలు

## గణతంత్ర దినోత్సవ సంబరాలు



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవం గా జరుపుకుంటున్నామని తాహశీల్దార్ మనోహర్ రెడ్డి ఎంపీడీవో రామనాథరెడ్డి అన్నారు సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం తాహశీల్దార్,ఎంపీడీవో మండల కాంప్లెక్స్ వెళ్లే దారిలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికివిద్యాశాఖ కార్యాలయం ఆవరణంలోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూల మాలలువేశారు గణతంత్ర దినోత్సవ ఆవశ్యకతను వివరించారు ప్రతి ఒక్కరూ దేశ సేవచేయాలనిపిలుపునిచ్చారు విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ ప్రసాదు వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ఏవో శివరామకృష్ణారెడ్డి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ ప్రణయ్ కుమార్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చిన్నారుల ఆటపాటలు దేశభక్తి గీతాలతో గణతంత్ర దినోత్సవ సంబరాలను నిర్వహించారు ఈ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంఈఓ 2 రామస్వామి రెడ్డిడిప్యూటీ ఎంపీడీవోలు షాకీర్ అలీ ఖాన్ ప్రతాప్ మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ హుస్సేన్ రెడ్డి ఉపాధి హామీ ఎపిఓ వసంత్ కుమార్ వీఆర్వోలు అశోక్ కుమార్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ సేవా ప్రశంసాపత్రం అందుకున్న అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయబాబు



కమలాపురం, మేజర్‌న్యూస్: 77వ గణతంత్రదినోత్సవ సందర్భంగా కడప పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ , కడప జిల్లా ఎస్పీ నచీకేత్ విశ్వనాథ్ , జాయింట్ కలెక్టర్ నిధి మీనా చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంషాపత్రం అందుకున్న కమలాపురం చెందిన అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయబాబు.అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయబాబు మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుంచి వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నటువంటి నాకు ఉత్తమ సేవా ప్రశంసాపత్రం రావడం చాలా సంతోషదాయకం. అలాగే అభి చారిటబుల్ ట్రస్ట్ సేవలను గుర్తించినటువంటి ప్రజలకు, అధికారులకు, నాయకులకు, విలేకరులకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# సహకార సంఘంలో గణతంత్ర వేడుకలు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన చైర్ పర్సన్



**రాజుపాళెం,మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన రాజుపాళెం లోని పి.టంగుటూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణంలో సోమవారంఆ సంఘం చైర్ పర్సన్ ఖాదర్ బాషా జాతీయ జెండాను ఎగరవేసి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు మండల టిడిపి నాయకులు కొట్టాల జగన్ మోహన్ రెడ్డి సొసైటీ సీఈవో గురవయ్య జయరామిరెడ్డిడైరెక్టర్ వెంకటేశ్వర్లు ఈ వేడుకల్లో పాల్గొన్నారు స్వాతంత్రం కోసం పోరాడిన త్యాగమూర్తులు జాతిపిత మహాత్మా గాంధీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్మరించుకున్నారు

# వైద్య ఆరోగ్య శాఖ శకటానికి 4వ బహుమతి




**కడప టౌన్, మేజర్‌న్యూస్:** 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అలంకృత శకటము 4 వ నాల్గవ బహుమతి సాధించింది.జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు బహుమతి ని అందుకున్నారు.వైద్య ఆరోగ్య శకటాన్ని డెమో సెక్షన్ సిబ్బంది సిబ్బంది అయిన డెమో భారతి, రమణమ్మ ,హెచ్.ఈ.ఈ.ఓ. ప్రసన్న లత, డిప్యూటీ డెమో కుమారి, డిప్యూటీ హెచ్.ఈ.ఓ.మల్లయ్య,పాలేశ్వర్ లకు డిఎంహెచ్ఓ అభినందనలు తెలిపారు.

# ఉత్తమ పిడిఓగా పద్మజ, జయలక్ష్మి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం

**దువ్వూరు, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా దువ్వూరు మండలం జిల్లెల్ల గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ అధికారి పద్మజ, మరియు పెద్ద జొన్నవరం గ్రామపంచాయతీ డెవలప్మెంట్ అధికారి జయలక్ష్మి లకు ఉత్తమ పంచాయతీ అభివృద్ధి అధికారిగా ఎంపికపోవడం పట్ల వారికి కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతులమీదుగా ఉత్తమ ప్రశంస పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా జిల్లాలో లో ముగ్గురికి పంచాయతీ అభివృద్ధి అధికారులకు ఉత్తమ అవార్డులు రావడం అందులో దువ్వూరు మండలానికి చెందిన ఇద్దరు పీడీఓ లు పద్మజ, జయలక్ష్మి లకు అవార్డు రావడంజరిగింది.దువ్వూరు మండలం లో ఇరువురుకి ప్రశంసా పత్రం అందుకోవడం చాలా సంతోషం అని ఎంపీడీవో సుబ్బారెడ్డి, మండల అధికారులు, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ,రాజకీయ నాయకులు మేధావులు అభినందనలు తెలిపారు.



## గణతంత్ర వేడుకలు సందర్భంగా బద్వేల్ పట్టణంలో రెపరెపలాడిన ముువ్వన్నెల జెండా

ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలో నందు ముువ్వన్నెల జెండా రెపరెపలు..



**బద్వేల్, మేజర్‌న్యూస్:** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల నందు ప్రైవేట్ కార్యాలయాలను పాఠశాలలు మరియు ప్రతి పౌరుడు తమతమ దేశభక్తిని చాటుకునేందుకు గణతంత్ర వేడుకల సందర్భంగా బడ్జెట్ పట్టణంలోని ముువ్వన్నెల రెపరెపలా ఏడాది బద్వేల్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం మున్సిపాలిటీ కార్యాలయం అర్బన్ రూరల్ పోలీస్ స్టేషన్లో బద్వేల్ మండలం అభివృద్ధి కార్యాలయం నందు మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయాలు తమ తమ పరిధిలోని ప్రభుత్వ అధికారులు సిబ్బంది ఉదయాన్నే త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించే ప్రదేశాలలో రంగురంగుల రంగవల్లికలు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించి అనంతరం తమ తమ పరిధిలోని అధికారులు ముువ్వన్నెల జెండాలు ఎగురవేసి అభివాదం తెలిపారు అనంతరం సాంస్కృతి కార్యక్రమాలలో పాల్గొన్న చిన్నారులకు సీనియర్ సిటిజన్లకు సత్కారాల అందజేశారు. బద్వేల్ పట్టణమంతా త్రివర్ణ జాతీయ జెండాలతో కలకలలాడాయి. ఈ కార్యక్రమంలో కార్యాలయ విధులు నిర్వహించే అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో డాక్టర్ రమేష్‌కు అవార్డు



**కడప క్రైం, మేజర్‌న్యూస్ :** కడప నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు లో నగరంలో మెరుగైన పారిశుద్ధ్యం పనులు జరిగి మంచి ఆరోగ్యకరమైన వాతావరణ ఏర్పడటం వల్ల నగరపాలక సంస్థ వైద్యాధికారి డాక్టర్ రమేష్ కృషిని గుర్తించి మేయర్ పాక సురేష్, కమిషనర్ మనోజ్ రెడ్డి చేతుల మీదుగా ఆయనకు అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ మనమందరం గర్వంగా జరుపుకుంటున్న పర్వదినం జనవరి 26 భారత గణతంత్ర దినోత్సవం. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి, భారతదేశం ఒక సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా అవతరించిందన్నారు. మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం. ఇది ప్రతి పౌరునికి సమాన హక్కులు, స్వేచ్ఛ, న్యాయం, గౌరవం కల్పిస్తుందన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగం రూపుదిద్దుకుని, బలహీన వర్గాలకు కూడా సమాన అవకాశాలు కల్పించిందన్నారు. ఈ రోజు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే, అది ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితం. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి మహానుభావుల త్యాగాలను ఈ సందర్భంలో స్మరించుకోవడం మన కర్తవ్యమన్నరూ.గణతంత్ర దినోత్సవం కేవలం సెలవు దినం కాదు. ఇది మన బాధ్యతలను గుర్తుచేసే రోజు. రాజ్యాంగాన్ని గౌరవించడం, చట్టాలను పాటించడం, దేశ ఐక్యతను కాపాడటం ప్రతి భారతీయుడి బాధ్యతన్నారు.మన దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంది. చదువుతో, క్రమశిక్షణతో, దేశభక్తితో ముందుకు సాగితే భారతదేశం మరింత గొప్ప దేశంగా ఎదుగుతుందని తెలిపారు.

## టిడిపి దువ్వూరు మండల అధ్యక్షుడుగా బోరెడ్డి వెంకటరమణారెడ్డి

- రెండవసారి నియమించినందుకు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ కు కృతజ్ఞతలు
- మండలంలో పార్టీని బలోపేతం చేస్తాను - బోరెడ్డి రమణారెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా బోరెడ్డి వెంకటరమణారెడ్డి వరుసగా రెండోసారి నియమితులయ్యారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ వెంకటరమణారెడ్డి పనితీరుపై నమ్మకంతో సోమవారం మైదుకూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ బాధ్యతలను మరోసారి ఆయనకే అప్పగించారు. ఈ సందర్భంగా బోరెడ్డి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రెండోసారి అధ్యక్షునిగా ఎంపిక చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనకు సహకరించిన మండల టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు.మండలంలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలకు, నాయకులకు నిత్యం అందుబాటులో ఉంటూ, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ, పార్టీ కేడర్‌ను సమన్వయం చేయడంలోనూ ముందుంటానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కారపురెడ్డి సంజీవరెడ్డి,చింతకుంట మాజీ సర్పంచ్ హుస్సేన్ షా, పి. ప్రతాప్ నాయుడు, ఇడమడక వెంకటేశ్వర్లు, కృష్ణంపల్లె రమణయ్య యాదవ్, నల్లదిమ్మురెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి, సారుకోళ్ల లక్ష్మయ్య యాదవ్, బందె ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

**బద్వేలు మేజర్ న్యూస్ :** బద్వేల్ స్థానిక తెలుగు గంగ కాలనీలో ఉండే నారాయణ ఒలంపియాడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల యందు 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణమంతా ముువ్వన్నెల జాతీయ పతాకాలతో రెపరెపలాడింది. విద్యార్థిని విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల వేషధారణలతో ఎంతో అందంగా ముస్తాబయ్యారు. విద్యార్థులు దేశభక్తి గేయాలకు ఎంతో అందంగా నృత్యాలు చేయడం, పాటలు పాడడం అందరిని అలరించింది. పాఠశాల ప్రిన్సిపాల్ రెడ్డి ప్రవీణ్ శర్మ గారు గౌరవ వందనాన్ని స్వీకరించి భారత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజున గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారని, ఆరోజు నుండి భారతదేశం సర్వసత్తాక ప్రజాస్వామ్య లౌకిక గణతంత్ర రాజ్యాంగ ఏర్పడిందని తెలియజేశారు. ఎందరో మహానుభావుల త్యాగఫలమే ఈ రాజ్యాంగమని తెలియజేసి అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు విద్యార్థులు నిర్వహించిన పిరమిడ్ విన్యాసాలు ఎంతో అద్భుతం గా ఉన్నాయని తెలియ చేశారు.గణతంత్ర దినోత్సవాన్ని గురించి ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్స్ పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం శ్రీనివాసులు, ప్రిన్సిపల్ రెడ్డి ప్రవీణ్ శర్మ, అకడమిక్ డీన్ నరసింహ, వైస్ ప్రిన్సిపల్స్ రఘురామి రెడ్డి, పావని,రాజేశ్వరి, భారతి,ఏవో శ్రీనివాసులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చెన్నంపల్లి లో.....**



చెన్నంపల్లి ఆదర్శప్రాథమిక పాఠశాల నందు గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగానిర్వహిం చారు.ప్రధాన ఉపాధ్యా యుడు షామీర్ హుస్సేన్ గారు జెండా వందనం గావించారు.

## ఘనంగా నేతాజీ హై స్కూల్ 40 ఏళ్ల వేడుక



**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** స్థానిక మున్సిపల్ పరిధిలోని నేతాజీ హై స్కూల్ 40 ఏళ్ల వేడుకను సోమవారం ప్రొద్దుటూరు బైపాస్ రోడ్డు లోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ పాట జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. పాఠశాల వ్యవస్థాపకులు ఎస్ఎం.భాష విద్యార్థులతో మమేకం అయ్యారు. మండల కూటమి బాధ్యులు తప్పెట్ల మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్ ఎం భాష 40 ఏళ్ల క్రితం స్వతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ పేరిట నేతాజీ పాఠశాలను నెలకొల్పి ఈ ప్రాంతంలోని వేలాదిమందికి విద్యా బుద్ధులు నేర్పిన ఘనతను సొంతం చేసుకున్నారని మధుసూదన్ రెడ్డి తన ప్రసంగంలో కొనియాడారు. సిఐ విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించడం ద్వారా ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ యనమల సుధాకర్ పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ స్వతంత్ర, సర్వసమాన, సుభిక్ష భారత నిర్మాణానికి మన వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. దేశ ఐక్యత సమగ్రత కోసం మనమందరం ఒక్కటిగా ముందుకు సాగాలన్నారు. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులు బాధ్యతలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కనుమర్లపూటి రామ సుబ్బారావు లేక్ మిషన్ షరీఫ్ ఎస్ ఎం భాష ఎంపీటీసీ కల్వకురి రమణ మస్తాన్ కరిముల్లా అన్వర్ అతికారి రాజా మేడిశెట్టి వెంకటేశ్వర్లు వార్డు మెంబర్లు సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

## బిజెపి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



కడప టౌన్, మేజర్ న్యూస్: భాజపా జిల్లా కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకట సుబ్బారెడ్డి ఆధ్వర్యం లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యకర్తలు, జిల్లా నాయకుల సమక్షంలో జాతీయ జెండా ఎగురవేసి, జెండా వందనం చేసి, కార్యకర్తలకు మిఠాయిలు పంచారు.జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి,జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీనాథ్ రెడ్డి లు జనవరి 26 వ తేదీ ప్రత్యేకత ను ,రాజ్యాంగ ప్రాముఖ్యత ను కార్యకర్తలకు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని వారు తెలిపారు

## ఘనంగా 77వ గణతంత్ర వేడుకలు



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్. 77 గణతంత్ర వేడుకలు బ్రహ్మంగారిమఠంలో వాళ్ల వాడల ఘనంగా నిర్వహించారు ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల పరిషత్ అధ్యక్షుడు వీరనారాయణరెడ్డి సహకార బ్యాంకు వద్ద చైర్మన్ సాంబశివరెడ్డి తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ వెలుగు కార్యాలయం వద్ద ఉపాధి కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి కార్యాలయము పాఠశాలలు సచివాలయాల వద్ద ఆయా గ్రామపంచాయతీ సర్పంచులు జాతీయ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు.

## శివాలయంలో శివోహం ఆధ్వర్యంలో అన్న ప్రసాద సేవ



ప్రొద్దుటూరు టౌన్ మేజర్ న్యూస్: గణతంత్ర దినోత్సవ వేడుకలు శుభ సందర్భంగా శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఆగస్తీశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో చిన్న గురువలూరు గ్రామ వాస్తవ్యులు సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి శ్రీమతి ఇందిరమ్మ కుటుంబ సభ్యులు మరియు రెడ్డి సేవా సంఘం రెడ్ల కళ్యాణ మండపం వారిచే 600 మంది పైగా భక్తులు మరియు నిరుపేదలకు అన్నప్రసాద వితరణ చేశారు ఈ సందర్భంగా శివోహం అన్న ప్రసాద సేవా సంఘం ప్రతి నిధులు మాట్లాడుతూ ప్రతి సోమవారము ఆగస్తీశ్వరుని కృపతో పుణ్యమూర్తులైన దాతల సహకారంతో అన్నప్రసాద సేవ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని ఈ కార్యక్రమానికి సహకరించి చేయూతనందించే వధాన్యులకు ఆ జగన్మాత ఆ సర్వేశ్వరుని కరుణాకటాక్ష వీక్షణములు సదా కలగాలని వారి కుటుంబ సభ్యులందరూ ఆయురారోగ్య ఐశ్వర్యాలతో సమాజంలో అనేక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు గా పలువురికి మార్గదర్శకులుగా నిలవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శివోహం ప్రతినిధులు ఎం సూర్యనారాయణ రెడ్డి ఎంవి నారాయణ లింగారెడ్డి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి ఈశ్వర్ రెడ్డి దేవానందం సన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి శ్రీమతి ఇందిరమ్మ కుటుంబ సభ్యులు కోడూరు వెంకటేశ్వర రెడ్డి శేఖర్ రెడ్డి రెడ్ల కళ్యాణమండపం మేనేజర్ వెంకటేశ్వర్లు ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ భారతి సిస్టర్స్ అన్నప్రసాద సేవకులు శివ మాలధారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పశుసంవర్ధక శాఖ మరియు రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరం




దువ్వూరు, మేజర్ న్యూస్ : దువ్వూరు మండలంలోని కానగూడూరు గ్రామము లొ పశు వైద్యాధికారి డాక్టర్ రవీంద్ర రెడ్డి అద్వర్యం లో సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరం లో4 పశువులకు గర్భకోశవ్యాధులకు చికిత్స, 25దూడలకు న ట్టల నివారణమందులు, 26సాదారణ చికిత్స, 432గొర్రెలుడమేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. అలాగే పశు భీమా, లింగ నిర్ధారణ వీర్యం గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో వి యల్ ఓ భగీరది,విఏ లక్ష్మి కాంత్, వి హెచ్ ఏ లు అరిఫ్, మహిత , సుప్రజ , హరి జీవ మిత్ర మరియు రిలయన్స్ ఫౌండేషన్ ప్రోగ్రాం సపోర్టర్ అమీర్,పాడి రైతులు, జీవాల సంరక్షకులు పాల్గొన్నారు

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కడప మేజర్ న్యూస్ : సోషల్ డెమోక్రాటిక్ పార్టీ ఆఫ్ ఇండియా (ఎస్?డీపీఐ) కడప నగరం అల్మాస్పేట్ బ్రాంచ్ ప్రెసిడెంట్ సయ్యద్ షబ్బీర్ ఆధ్వర్యంలో అల్మాస్?పేట సర్కిల్?లో 77వ గణతంత్ర దినోత్సవాన్ని దేశభక్తి భావాలతో ఘనంగా నిర్వహించామని ఎస్ డి పి ఐ అల్మాస్పేట బ్రాంచ్ ప్రెసిడెంట్ సయ్యద్ షబ్బీర్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్?డీపీఐ కడప జిల్లా అధ్యక్షులు పి. జబీర్ అలీ ఖాన్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ నాయకుల హాజరయారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సామాజిక ప్రజాస్వామ్య సంస్థల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమానికి హాజరై తమ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కడప అసెంబ్లీ అధ్యక్షులు షేక్ అక్బర్ అలీ ఉపాధ్యక్షులు ఆరిఫ్ ఖాన్ ఇతర పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సహజవనరుల దోపిడి ఆపకపోతే ప్రజలతో కలిసి ఉద్యమిస్తా.. మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి



కమలాపురం మేజర్ న్యూస్ : నియోజకవర్గంలో జరుగుతున్న సహజవనరుల దోపిడి ఆపకపోతే ప్రజలతో కలిసి ఉద్యమిస్తానని మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి అన్నారు. సోమవారం తన కార్యాలయంలో మాజీ డిసిసి చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటం ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఆయన కుటుంబ సభ్యులు సహజ వనరుల దోపిడీ తమ ధ్యేయంగా దోచుకుంటున్నారని విమర్శించారు సహజ వనరులైన ఇసుక, మట్టి, గ్రావెల్ వగైరా అక్రమంగా రవాణా చేస్తుంటే అరికట్టాల్సిన అధికారులు దగ్గరుండి పచ్చజెండా ఊపి పంపిస్తున్నారన్నారని విమర్శించారు నియోజకవర్గంలో ఏపని చేయాలన్నా 10 పర్సెంట్ కమీషన్ ఇవ్వాలని, రోజుకు 30లక్షలు ఇంటికి చేరకుంటే పుత్తా కుటుంబానికి నిద్ర పట్టడం లేదన్నారు. సహజవనరుల దోపిడీపై త్వరలో జిల్లా కలెక్టర్, ఎస్పీని కలిసి వినతిపత్రం అందిస్తామని చర్యలు తీసుకోకుంటే ఉద్యమం తప్పదన్నారు ఆయన తెలిపారు నియోజకవర్గం మొత్తం దోపిడీకి అడ్డాగా మారిందని ప్రస్తుత నాయకులు ప్రజలకు చెప్పేది ఒకటి, చేసేది ఇంకొకటని విమర్శించారు అభివృద్ధి పేరుతో ఒక్క పని కూడా చేయకుండా డబ్బులు సంపాదించడమే లక్ష్యంగా వారు ఉన్నారన్నారు నియోజకవర్గంలో మూడు ఇసుక క్యారీలను అడ్డం పెట్టుకుని అక్రమ ఇసుక తరలింపుజరుపుతున్నారని, ప్రతిరోజూ సుమారు 30 లక్షల రూపాయలు పుత్తా కుటుంబం ఇంటికి చేరాల్సిందే, ఆ డబ్బు రాకపోతే వారికి నిద్ర కూడా పట్టదన్న స్థితికి వెళ్లారు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు అలాగే ఎన్నికలకు ముందు వెంకటేశ్వర స్వామి సాక్షిగా అక్రమాలకు పాల్పడనని ప్రమాణం చేసిన ఎమ్మెల్యే, ఇప్పుడు అదే ఇసుక దోపిడీ చేస్తున్నారని విమర్శిస్తూ ఆ ప్రమాణం నిజం కాదా అన్నారు.. డబ్బుసంపాదనలో పడిన అయన కుటుంబ సభ్యులను కూడా కూరలో కరివేక పాకు మాదిరిగా తీసి పడేస్తారని విమర్శించారు ఫిబ్రవరి నెల నుంచి ప్రజల మధ్యే నాకార్యాచరణ మొదలుపెడతానాని ప్రజలతోనే ఉంటాను, ప్రజలకే అండగా నిలబడతాననారు త్వరలో బీజేపీలో చేరబోతున్నాను. ప్రజలు మళ్లీ నన్నే ఎమ్మెల్యేగా చూడాలనుకుంటున్నారు అని అన్నారు.. నియోజకవర్గ కేంద్రం అభివృద్ధికి నోచుకోకుండా అక్రమాలకే కేంద్రంగా మారిందనారు గణతంత్ర దినోత్సవం లాంటి పవిత్రమైన రోజున లిక్కర్ షాపులు మూసివేయాల్సి ఉండగా, బెల్ట్ షాపులు, విచ్చలవిడిగా నడుపుతూ డబ్బులు పోగేసుకుంటున్నారని ఆరోపించారు.. ఫిబ్రవరిలో బిజెపిలో చేరుతున్నానని వెయ్యి వాహనాలతో విజయవాడకు ర్యాలీగా వెళ్ళడమా లేక కమలాపురంలో భారీగా బహిరంగ సభ ఏర్పాటు చేసి పార్టీ తీర్థం పుచ్చుకోనున్నట్లు వీరశివారెడ్డి పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న జీవంపేట టిడిపి నాయకుడు దస్తగిరి రెడ్డి కమలాపురం పడమటి వీధిలోని గంగాధర్ రెడ్డి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి ఆర్వీఎన్ఆర్ సుదర్శన్ రెడ్డి జై సుబ్బారెడ్డి చిన్న చెప్పాలి రాజారెడ్డి అయ్యవారి యాదవ్ వీయన్ పల్లి మాజీ ఎంపీపీ పద్మలత సురేష్ కుమార్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఏవి రమణ గోపులాపురం రామసుబ్బారెడ్డి శ్రీనివాసులు రెడ్డి రాజోలు నిఖిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## పిల్లలు బాగా చదివి భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తోడ్పడాలి



కడప, మేజర్న్యూస్ : నగర శివారులోని స్కైల్యాండ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సోమవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ నరసింహులు జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ప్రోత్సహించారు. భారత రాజ్యాంగ విలువలు,సంప్రదాయాల పరిరక్షణ,సాంస్కృతిక వైవిధ్య ప్రాధాన్యతను వివరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ శివకుమార్ మాట్లాడుతూ.. దేశభక్తిని, దేశ సమగ్రతను, భారత రాజ్యాంగం విలువలో దేశభక్తి క్రమశిక్షణను విద్యార్థులు తమ జీవితాల్లో పాటించాలని సూచించారు. ఇన్చార్జి రాజా మాట్లాడుతూ.. రాజ్యాంగం మనకు ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వర్తించి దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. స్వాతంత్ర సమరయోధుల ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు రావడం హర్షనీయం

**జిల్లా మీడియా విభాగం వర్కింగ్ ప్రసిడెంట్ కాతా వెంకట నరసింహారెడ్డి**



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** అన్నీ వర్గాల వారిని, అన్నీ కులాల వారిని సమానంగా చూస్తూ నిరంతరం వివిధ రంగాల్లో సేవలు అందించిన ముగ్గురు రెడ్ల కు రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డులు అందుకోవడం సంతోశించ విషయమని అఖిల భారత రెడ్డి సంఘము వై ఎస్ ఆర్ కడప జిల్లా మీడియా విభాగం వర్కింగ్ ప్రసిడెంట్ కాతా వెంకట నరసింహారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మీడియా తో మాట్లాడుతూ కళల విభాగం లో ఒకరికి వైద్య రంగంలో ఇద్దరికి పద్మశ్రీ అవార్డులు రావడం వారి సేవలకు గుర్తింపు నీయడమే నని ఆయన పేర్కొన్నారు.తెలంగాణ నుంచి ప్రముఖ కూచిపూడి నృత్య కారిణి దిపికా రెడ్డి కి, వైద్య రంగంలో విశేష సేవలు అందించిన పాల్కొండ విజయనంద రెడ్డి కి, పశుశాంవర్ధక శాఖలో విశేష సేవలందించిన మామిడి రామారెడ్డి కు పద్మశ్రీ పురస్కారాలు లభించాయని తెలిపారు.అయితే రామారెడ్డికి మరణాంతరం పురస్కారం లభించిందని తెలిపారు. భవిష్యత్తులో కూచిపూడి నృత్య కారిణి దీపికా రెడ్డి, వైద్య రంగనిపుణులు విజయానంద రెడ్డిలు మరిన్ని ఉన్నతమైన పురస్కారాలు అందుకోవాలని ఆయన పేర్కొన్నారు..

## ఉత్తమ జీఎస్టీ అధికారిగా జ్ఞానానంద రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** స్టేట్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ జ్ఞానానంద రెడ్డి సోమవారం కడపలో కలెక్టర్ శ్రీధర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. పన్నుల ఆడిట్, వసూళ్లలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు ఆయనను అభినందిస్తూ ప్రశంసా పత్రం ఇచ్చారు. పులివెందుల కార్యాలయానికి ఇన్చార్జ్ గా కూడా ఉన్నారు. ప్రశంసా పత్రం అందుకున్న జ్ఞానానంద రెడ్డిని ప్రొద్దుటూరు, పులివెందుల కార్యాలయాల అధికారులు అభినందించారు.

## త్యాగధనుల స్పూర్తితో దేశాభివృద్ధికి కృషి చేయాలి

రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** త్యాగధనుల స్పూర్తితో దేశాభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మల్లెల లింగారెడ్డి తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం స్థానిక ఆయన నివాసంలో జాతీయ పతాకం ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారి కబంధ హస్తాలలో దాదాపు 200 సంవత్సరాలు వున్న భారతదేశాన్ని స్వాతంత్ర్య సమరయోధులు వారి మాన, ప్రాణాలను పణంగా పెట్టి స్వాతంత్ర్యాన్ని తెస్తే పాలన కోసం అనుసరించాల్సిన విధానాల కోసం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం 1950 జనవరి 26 నుండి అమలులోకి వచ్చి గణతంత్ర రాజ్యంగా భారతదేశం ఆవిర్భవించిన నాటి నుండి గణతంత్ర దినోత్సవం నిర్వహిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కామిశెట్టి బాబు, ఆవుల రాజేశ్వర రెడ్డి, కూనపూరి రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధాను మర్యాదపూర్వకంగా కలిసిన

## వేములూరు వైసిపి గ్రామ అధ్యక్షుడు పల్లెం యల్లారెడ్డి

**అట్లూరు, మేజర్‌న్యూస్ :** అట్లూరు మండలం వేములూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పల్లెం యల్లారెడ్డి తన వర్గంతో సోమవారం అట్లూరు మండల వైసీపీ అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్ రెడ్డి తో కలిసి బద్వేల్ నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ సుధా ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల బొకే, స్వీట్ బాక్స్ అందజేశారు అనంతరం తాజా రాజకీయాలపై చర్చించారు ఎమ్మెల్యే డాక్టర్ సుధా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి కక్షపూరితంగా వ్యవహరిస్తోందని అధికారం ఎప్పటికీ శాశ్వతంగా ఉండదని కూటమి ప్రభుత్వానికి, కూటమి నాయకులకు హెచ్చరించారు గత వైసిపి ప్రభుత్వం ప్రజలకు చేసిన సంక్షేమాన్ని, అభివృద్ధిని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని ఎప్పటికీ మర్చిపోరన్నారు రాష్ట్రాన్ని ఐదేళ్లు పాలించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి దేశానికి ఆదర్శంగా నిలిచాడని దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయనటువంటి విధంగా లక్ష 34 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను అందించిన చరిత్ర కేవలం ఒక్క వైయస్ జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కిందన్నారు ప్రభుత్వాలు మారుతుంటాయని ఈరోజు కూటమి నాయకులు, కార్యకర్తలు ఏదైతే చేస్తారో దానికి రెట్టింపు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు గ్రామాల్లోని వైసిపి నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు ధైర్యంగా ఉండాలని కోరారు మన ప్రభుత్వం అధికారంలో లేదు కాబట్టి ఇబ్బందులకు గురి చేయాలని చూస్తారు మీరందరూ ధైర్యంగా పోరాడాలని ప్రభుత్వం అధికారం లో లేనప్పుడు సమస్యలను ఎదుర్కొన్నప్పుడే నాయకునికి, నాయకత్వానికి పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు వైసిపి నాయకులందరూ ధైర్యంగా పోరాడండి మీరు



ముందుండి కార్యకర్తలకు భరోసా ఇస్తూ ముందుకెళ్లాలని అంతేకానీ కూటమి నాయకుల ప్రలోభాలకు ఎవరూ లొంగవద్దని కోరారు వేములూరు గ్రామ వైసిపి అధ్యక్షుడు పల్లెం యల్లారెడ్డి ని పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేస్తూ పార్టీ బలోపేతం అయ్యే దిశగా కష్టపడి పనిచేయాలని పార్టీ అండగా ఉంటుందని కోరారు ఈ కార్యక్రమంలో వేములూరు వైసిపి యువజన విభాగం అధ్యక్షుడు చింతకుంట కృష్ణారెడ్డి, రాచపల్లి గంగిరెడ్డి గ్రామ బిసి విభాగం అధ్యక్షుడు కల్లూరు మునెయ్య, గ్రామ సోషల్ మీడియా అధ్యక్షుడు సంపతి చంద్ర, సంపతి మునెయ్య, నాగరాజు, చిర్లు బలరామయ్య, సాంబ, రాజా, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## కడప కలెక్టర్ చేతుల మీదుగా గంగాధర్ యాదవ్‌కు ఉత్తమ వీఆర్వో ఆర్ఐ అవార్డు



**లింగాల,మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని రెవిన్యూ ఇన్స్పెక్టర్ గంగాధర్ యాదవ్ పులివెందుల డివిజన్ మరియు లింగాల మండలంలో అత్యుత్తమంగా విధులు నిర్వహించినందుకు ఉత్తమ విఆర్ఓ మరియు ఉత్తమ రెవిన్యూ ఆర్?ఐగా ఎంపికయ్యారు. ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించిన కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, మరియు కడప జిల్లా ఎస్పీ షెల్కేనకేతన్ చేతుల మీదుగా గంగాధర్ యాదవ్?కు విశిష్ట సేవా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందిస్తూ, ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేసిన గంగాధర్ యాదవ్ సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. లింగాల మండలానికి ఆయన అందించిన సేవలు ఆదర్శంగా నిలిచాయని పలువురు తెలిపారు.

## రికార్డులు లేని వాహనదారులకు జరిమాన ఎస్సై సుభాన్



**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు లోని ఎస్.కె కాలేజ్ దగ్గర కలసపాడు ఎస్సై సుభాన్ మరియు సిబ్బంది తో వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా నెంబర్ ప్లేట్ లేని వాహనాలు, మైనర్ పిల్లల డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, రికార్డులు లేని వాహనాలను పై చలానాలు విధించడం అయినది. ఇందులో . కలసపాడు ఎస్ఐ సుభాన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సుదర్శన్ అజారుద్దీన్ పాల్గొన్నారు

# వేముల మండలంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**రాజ్యాంగం ఇచ్చిన ఫలాలను నేడు అనుభవిస్తున్నాం.వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ**

**జాతిని, మన పూర్వీకులను ఎల్లప్పుడూ గౌరవించాలి**






**వేముల, మేజర్ న్యూస్:** వేముల మండల లోని స్థానిక వేముల లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,ఎంపిడిఓ గంగాదేవి అధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ముందుగా 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి, వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,వైస్ ఎంపీపీ మల్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు మండి మా పీరా లతో కలిసి ఎంపిడిఓ జెండా ను వేముల లోని ఎంపిడిఓ కార్యాలయంలో ఎగురవేశారు. వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ, జెండా ను ఎగురవేసి జెండా వందనాన్ని స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతు స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగాన్ని మన పూర్వీకులు పెద్దలు ఎంతో అనుభవ పూర్వకంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా తయారు చేయడంతోనే మనము ఇప్పుడు అన్ని ఫలాలను స్వేచ్ఛగా అనుభవించగలుగుతున్నామని, అన్నారు. ఎందరో మహానుభావులు తాగ్య ఫలితమే ఈ గణతంత్ర దినోత్సవం అని అన్నారు. ఎందరో మహానుభావులు పోరాడి సాధించారు,అని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధికారులు రంగయ్య,కృష్ణయ్య,నాయకులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# కలసపాడులో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కలసపాడు మేజర్‌న్యూస్. మండలంలోని స్థానిక పెయింట్ ఆంటోని ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిత్తా ప్రభావతి, పాఠశాల చైర్మన్ చిత్త బాల్రెడ్డి చేత పతాకావిష్కరణ చేయించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి మాట్లాడుతూ మన దేశాన్ని స్వతంత్రం వచ్చిన తర్వాత మన దేశ ప్రజలను ఎలా పరిపాలించాలని రూపు కల్పనలో భాగంగా ఆనాటి అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని తయారు చేసేందుకు, రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు పట్టిందని ఆయన అన్నారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలతో భారతదేశ సాంప్రదాయకలను కళ్ళ కట్టినట్లు వందేమాతరం పాటలతో అందరినీ ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిత్త ప్రభావతి, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# విబిజిరామ్ జీ చట్టం వద్దు ఎంజిఎన్ఆర్ఇజిఎ చటంనే అమలుపరచాలి

### కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి



కాశి నాయన మేజర్ న్యూస్ : బద్వేల్ నియోజవర్గం కాశినాయన మండలంలోని మూలపల్లె గ్రామంలో కాశినాయన మండల పార్టీ అధ్యక్షుడు పుల్లూరు ఖాజావల్లి ఆధ్వర్యంలో విబి జీ రామ్ జి చట్టం వద్దు ఎంజిఎన్ఆర్ఇజిఎ చట్టం అమలు పరచాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90% నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటివరకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వాళ్లకు వచ్చేవి అన్నారు అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారన్నారు అనంతరం ఉపాధి హామీ కూలీలతో సంతకాలు సేకరించి తీర్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూలపల్లె భాష, రఫీ, నాయబ్ రసూల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ ఈ.సి.గా ఖజానవాజ్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్:** 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోరుమామిళ్ల మండల ఉపాధి హామీ కార్యాలయంలో పనిచేస్తున్న ఖాజా నవాజ్ కడప కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చే ఉత్తమ ఈసీ గా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది.

# బెస్ట్ ఏఈవోగా సుబ్బ నరసయ్య

### గణతంత్ర దినోత్సవం రోజున - సుబ్బ నరసయ్యకు ప్రశంసా పత్రం అభినందించిన - కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి



వల్లూరు, మేజర్‌న్యూస్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వల్లూరు మండలంలో విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) సుబ్బ నరసయ్యను బెస్ట్ వ్యవసాయ విస్తరణ అధికారిగా ఎంపిక చేశారు, కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి చేతుల మీదగా ఆయనకు ప్రశంసా పత్రం అందజేశారు, రైతుల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ వ్యవసాయ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంలో సుబ్బ నరసయ్య విశేష కృషిని గుర్తించి, భవిష్యత్తులో కూడా ఇదే సేవాభావంతో పనిచేసి మరింత మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షిస్తూ ప్రశంసా పత్రం, ఈ సందర్భంగా సుబ్బ నరసయ్య మాట్లాడుతూ ఈ గౌరవం నాకు మరింత బాధ్యతను పెంచింది. రైతుల అభివృద్ధే నా లక్ష్యం. ఉన్నతాధికారుల సహకారం, రైతుల నమ్మకంతో ఇంకా మెరుగైన సేవలు అందిస్తాను అని అన్నారు..

# లింగాల తాసిల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



లింగాల మేజర్ న్యూస్:దలింగాల మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నరేంద్ర మాట్లాడుతూ జాతీయ జెండాను ఆవిష్కరించి, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజలకు నిష్టతో సేవలందించాలని సిబ్బందిని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శేషయ్య మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహానీయులను స్మరించుకుంటూ, దేశ భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన తెలిపారు. పోలీస్ శాఖ ప్రజల రక్షణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ శాఖ సిబ్బంది, రేషన్ డీలర్లు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# 77 గణతంత్ర దినోత్సవ వేడుకలు



కడప, మేజర్‌న్యూస్ : 77వ గణతంత్ర దినోత్సవ దిన సందర్భముగా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియ ను రాష్ట్ర పధాన కార్యదర్శి పణీంద్ర కుమార్ ఆదేశాలమేరకు కడప జిల్లా, కడప నగర జిల్లా కలెక్టరు కార్యాలయము నందు ప్రపంచ మేధావి, నవ భారత రాజ్యంగా నిర్మాత, భారత రత్న డా బి. ఆర్. అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ఎట్టి. కిరణ్ కుమార్, వర్కింగ్ ప్రసిడెంట్ మందపల్లి రాజేంద్ర ప్రసాదు,జిల్లా ప్రధాన కార్యదర్శి డ్రా దేవరపల్లి కుమార్, ట్రేడ్ యునియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగన పల్లి నరశింహలు, ఆర్పిఐ (ఏ) పార్టీకి చెందిన సీనియర్ న్యాయవాది రమేష్ బాబు, న్యాయవాది ఎం. రత్నాకర్, బీసీ నాయకులు మల్లేష్, రవి,షెడ్యుల్డ్ క్యాట్స్ ప్రొటెక్షన్ సొసైటికి చెందిన పాల్గోన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా పులివెందుల డీఎస్పీ మురళి నాయక్‌కు ఉత్తమ అవార్డు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ శాంతి భద్రతలను సమర్థవంతంగా కాపాడుతూ ప్రజలకు సేవలందిస్తున్నందుకు ఆయన చేసిన విశిష్ట సేవలను గుర్తించిన కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మరియు కడప జిల్లా ఎస్పీ షెల్కేనకేతన్ చేతుల మీదుగా విశిష్ట సేవా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పులివెందుల ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణలో మురళి నాయక్ చూపుతున్న కట్టుదిట్టమైన చర్యలు, ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించే విధానం ప్రశంసనీయం అని తెలిపారు. ఆయన సేవలు ఇతర అధికారులకు ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

# నాగిరెడ్డి పల్లె సొసైటీ బ్యాంక్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు




చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్: చింతకొమ్మదిన్నె మండలంలోని నాగిరెడ్డి పల్లె సొసైటీ బ్యాంక్?లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతం ఆలపించి దేశభక్తి గీతాలతో కార్యక్రమాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ గంధం మోహన్ బాబు మాట్లాడుతూ, అనేక మంది మహానుభావుల నిస్వార్థ త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. వారి స్ఫూర్తితోనే భారత రాజ్యాంగం రూపుదిద్దుకుని, 1950 జనవరి 26న భారత్ గణతంత్ర దేశంగా అవతరించిందని పేర్కొన్నారు. దేశంలో విభిన్న జాతులు, వర్గాలు, మతాలు ఉన్నప్పటికీ అందరినీ ఏకం చేసే పండగ గణతంత్ర దినోత్సవమని తెలిపారు. రైతులకు విస్తరణ సేవలను సకాలంలో అందిస్తూ దేశాభివృద్ధికి తోడ్పడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని ఆయన అన్నారు. ఆనాటి మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ, మన కర్తవ్యాలను నిజాయితీగా నిర్వర్తించడమే దేశానికి మనం అందించే గొప్ప బహుమతి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గంధం మోహన్ బాబు తో పాటు బ్యాంక్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కడప మేజర్‌న్యూస్:** ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ ఆధ్వర్యంలో కడప అల్మాస్పేట్ టిప్పు సుల్తాన్ సర్కిల్లో 77వ గణతంత్ర దినోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆల్ ఇండియా మిల్లీ కౌన్సిల్ కడప జిల్లాఅధ్యక్షులు సయ్యద్ హిదాయతుల్లా తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు లు హాజరైన జనాబ్ మౌలానా సయ్యద్ దావూద్ బాషా బఖావీ, - రాష్ట్ర వక్ఫ్ బోర్డు సభ్యులు ఆంధ్రప్రదేశ్, డా. షేక్ గౌస్ పీర్, చిన్న పిల్లల వైద్య నిపుణులు, సయ్యద్ ఖుద్రతుల్లా, వైస్ కాన్సుల్ జనరల్ ఆఫ్ ఇండియా (రిటైర్డ్), జెద్దా నువ్వ కలిసి జెండాను ఆవిష్కరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ ప్రాముఖ్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, అలాగే జాతీయ సమైక్యత మరియు ప్రజాస్వామ్య విలువలను బలపరిచే విషయంలో పౌరుల బాధ్యతల గురించి వివరించటం జరిగింది. ఈకార్యక్రమం మిఠాయిల పంపిణీ మరియు జాతీయ గీతాలాపనతో ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. కార్యక్రమ కన్వీనర్ సయ్యద్ బహావుద్దీన్. అన్సార్ అలీ ఖాన్ ఉర్దూ కవి మక్బూల్ అహ్మద్ హిదయతుల్లాల్, సయ్యద్ అర్షద్ అలీ, సయ్యద్ నౌషాద్, సయ్యద్ యూనుస్, డాక్టర్ సమీ ఉల్లా ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి, మగ్బూల్ భాష, సయ్యద్ అబ్దుల్ సత్తార్. షబ్బీర్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..